ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారము, మార్చి 9, 2002

**11శా. స. VII స. వాల్యూం -- III నంబరు -- 1**

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 18

## SATURDAY, THE 9th MARCH, 2002

**11 L.A. VII S. VOL-- III No. - 1**

***18- PHALGUN , 1923 - S.E.***

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము : పదమూడవరోజు )**

**శనివారము, మార్చి 9, 2002**

**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు ముసినేపల్లి కృష్ణయ్యగారి మృతిపట్ల

7. సభా సమక్షంలో ఉంచిన పత్రము

8. ప్రభుత్వ తీర్మానము

వరి పండించే రైతులకు కనీస మద్దతుధర లభించేందుకు కొన్ని చర్యలు తీసుకోవలసిందిగా కేంద్రానికి విజ్ఞప్తిచేస్తూ

9. 2002-2003వ సం .నకు వార్షిక ఆదాయ వ్యయపట్టి క (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం . XVI | - | ఇంటర్మీడియట్ విద్య |
| అభ్యర్థన నెం . XVII | - | కళాశాల విద్య |
| అభ్యర్థన నెం . XVIII | - | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం . XIX | - | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం . XX | - | క్రీడలు, కళ మరియు సంస్కృతి |

( ప్రతిపాదించబడినవి)

10. సభా కార్యక్రమము

11. ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయము

హైదరాబాద్ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికలో జరిగినట్లుగా ఆరోపించబడిన అనైతిక చర్యల గురించి.

------

## సభా కార్యక్రమము

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ 4415 ...........

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి (బాల్కొండ) : అధ్యక్షా, We have given an Adjournment Motion. దురదృష్టం ఏమిటంటే, ఈ శాసనసభలో వాగ్దానాలు ఇచ్చిన తరువాత, అక్కడ ఏమి చర్యలు తీసుకోవడం లేదు. మూడు జిల్లాల్లో వడగళ్ల వాన వచ్చి పంటలు దెబ్బ తిన్నాయి.....

శ్రీ. ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్):- అధ్యక్షా, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో మొన్న వడగళ్ల వాన పడి అపార పంట నష్టం జరిగింది. రెవెన్యూ మినిస్టర్‌కు ఫ్యాక్స్ పంపించాం, ఇ-మెయిల్ పంపించాం అయినా కూడ ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎటువంటి చర్య లేదు.

SRI K.R.SURESH REDDY: It has been a repetition. ప్రతి సంవత్సరం ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి.

MADAM SPEAKER: I have received two Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding heavy damage to standing crops, houses, cattle etc., due to recent hailstorm in Adilabad and Nizamabad Districts and failure of the Government in providing minimum relief to the people of the area and

2. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding negligent attitude of the Government in not taking action against the Principal, Regional Engineering College, Warangal who has completed his term, inspite of the irregularities pointed out by the Central Human Resources Development Department have been disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): పేపర్లో ఇంత పెద్ద అక్షరాలతో వ్రాయబడింది. మంత్రిగారికి కనపడటం లేదా? అద్దాలు మార్చుకోమనండి.

MADAM SPEAKER: Please come in another form. I will allow.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి : అధ్యక్షా, ఇంత వరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. స్టేట్‌మెంట్ ఇవ్వమనండి . Let the Government make a statement.

MADAM SPEAKER: Please come in another form. I will allow.

SRI K.R.SURESH REDDY: Let the Government make a statement on this.

(అంతరాయం )

శ్రీ ఎన్. దివాకర్‌రావు (లక్సెట్టిపేట) :- వేరే ప్రాంతానికి అయితే వెంటనే ఒక ప్యాకేజ్ ప్రకటిస్తారు. ఇక్కడకు వచ్చేసరికి నష్టపరిహారం కూడ చెల్లించరా? తెలంగాణ ప్రాంతం మీద మీకు అంత నిర్లక్ష్యమా? తెలంగాణ అంటే ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదా?

MADAM SPEAKER: No, I will not allow.

శ్రీ డి . నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- రెవెన్యూ మినిస్టర్‌గారూ, అయ్యా, వినపడుతున్నదా లేదా? ఫ్యాక్స్, ఇ-మేయిల్ మీకు అందిందా లేదా? కనీసం అదయినా చెప్పండి.

SRI K.R.SURESH REDDY: Madam Speaker, you direct the Government to make a statement on this.

MADAM SPEAKER: Minister for Revenue, do you want to say anything?

SRI P.ASHOKGAJAPATHI RAJU: Whatever you direct Madam Speaker. If you want me to make a statement, I can make a statement.

MADAM SPEAKER: O.K.

SRI P.ASHOKGAJAPATHI RAJU: Otherwise, if you want them to give a notice and admit it, we will answer. Whichever, you like.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## జిల్లా ప్రధాన కేంద్రాలలో కుష్ఠ ఆసుపత్రుల

ప్రశ్న నెం . **117 (4415 -క్యూ)**

Smt.N.Rajya Lakshmi (Venkatagiri), Smt.G.Kuthuhalamma(Vepanjari), and Smt.V.Sunitha Lakshma Reddy(Narsapur) Will the Minister for Medical and Health be pleased to state

a) whether it is a fact that the Government had taken a decision to maintain Leprosy Hospitals only in the District Headquarters of Andhra Pradesh and close the hospitals in other places within the jurisdiction of the respective Districts;

b) whether it is a fact that such decision will lead to many problems to Leprosy patients; and

c) If so, the action taken by the Government to redress their problems and to withdraw the present decision.

**MINISTER FOR HEALTH AND MEDICAL (DR.N.JANARDHANA REDDY):**

a) There are 29 temporary Hospitalization Wards for Leprosy patients in the District Headquarters and other hospitals. All these will be continued.

b) Does not arise.

c) Does not arise.

డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ :– మేడమ్, లెప్రసీ వ్యాధి ఈ రోజు మనం చెప్పుకొంటున్న ఏయిడ్స్ కన్నా భయంకరమైన వ్యాధి కాకపోయినప్పటికీ, ఈ వ్యాధి మనిషిని తాత్కాలికంగా హ్యాండీక్యాప్ చేసే పరిస్థితి వస్తుంది. మానసికంగా వారిని క్రుంగదీసి, వ్యాధిగ్రస్తుల మరణానికి దారి తీసే పరిస్థితులు కలిగే ప్రమాదం ఉంది. మంత్రిగారు కూడ స్వయంగా డాక్టరు. రాష్ట్రంలోని జిల్లా ప్రధాన కార్యస్థానాలు, ఇతర ఆసుపత్రుల్లో లెప్రసీ రోగుల కోసం 20 తాత్కాలిక హాస్పటలైజేషన్ వార్డులున్నాయన్నారు. అవే కాకుండా, మండల స్థాయిలో కూడ కేంద్రాల్ని ఏర్పాటు చేసి ఆ కేంద్రాల నుండి డీసెంట్రలైజేషన్ ఆఫ్ మెడికల్ ఏయిడ్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తారా? ఇంకొకటి, కుష్టు రోగ వ్యాధిగ్రస్తులకు కొత్తగా మందులు వచ్చాయని చెబుతున్నారు. ఆ మందులు సరిగ్గా సప్లయ్ కావడం లేదనే మాట వినిపిస్తున్నది. కాబట్టి, సరిపోయేంతటి మందులు సరఫరా చేస్తారా, లేదా? ఇంతకు ముందు కుష్టు రోగుల పునరావాసం కల్పించే దానికి జిల్లా ప్రధాన కార్యస్థానాల్లోనే కాకుండా, జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో కూడ రిహాబిలిటేషన్ కేంద్రాలు ఏవయితే గతంలో నడిచేవో, వాటిని మీరు తిరిగి పునరుద్ధరిస్తారా?

డా.ఎన్. జనార్దన్‌రెడ్డి :- అధ్యక్షా, లెప్రసీ ఇప్పుడు దాదాపు కంట్రోల్‌లోనే ఉంది. 2004-05 సంవత్సరం నాటికి దానిని పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పనిచేస్తున్నది. ఇప్పుడు ప్రతి పది వేల మందికి 3.73 మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. దానిని 2004-05 నాటికి ప్రతి పది వేల మందికి ఒక శాతం కన్నా తక్కువ తీసుకొని వచ్చేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. తరువాత, ఈనాడు హాస్పిటల్స్‌లో లెప్రా రీయాక్షన్ కేసులు గాని, ప్లాంటాల్స్ అల్సర్స్ ఉన్న పేషెంట్స్, లేదా ఇతర జనరల్ ప్రాబ్లమ్స్ ఉన్న పేషెంట్లకు ట్రీట్‌మెంట్ ఇవ్వడం కోసం టెంపరరీ హాస్పటలైజేషన్ వార్డులను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే వీటిని డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లోనే ఏర్పాటు చేయడానికి కారణం, అక్కడయితే అన్ని ఫెసిలిటీస్ ఉంటాయనే ఉద్దేశ్యంతో పెట్టడం జరిగింది. అయితే ఇప్పుడు ఈ వ్యాధి పూర్తిగా ఎలిమినేట్ అవుతున్న దశలో మండల స్థాయిలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసే అవసరం లేదు. మందుల గురించి చెప్పారు. ఒకవేళ ఎవరికి అయినా సింగల్ లేజన్ అయితే, సింగల్ డోస్ ,థెరపీ ఈనాడు వచ్చింది. ఎక్కడ కూడ డ్రగ్స్‌కు షార్టేజ్ లేదు. Triphamycin, Ophloxocin, minocyclin, అన్నీ అవేలబుల్‌గా ఉన్నాయి. Phosibacillery కేసులకు ఆరు నెలలపాటు ట్రీట్‌మెంట్ ఇస్తున్నాం . ఈనాడు చాలవరకు పునరావాస కేంద్రాలు పనిచేస్తున్నాయి. చాల వరకు వ్యాధిని తగ్గించగలిగాం Thanks to the latest drug therapy. ఏదైనా పెద్ద కేసులుంటే, వారిని పునరావాస కేంద్రాల్లో చేర్పించి, ఇతరత్రా సహాయం చేసేందుకు ఫిజికలీ హ్యాండికేప్డ్ డిపార్టుమెంట్ వారితో మాట్లాడి అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

డా.(శ్రీమతి) జి. కుతూహలమ్మ :- పునరావాస కేంద్రాలు లేనందువల్ల వారికి ఇతర చోట్ల పని ఇచ్చేందుకు హెజిటేట్ చేస్తున్నారు. నేను ఇంతకు ముందే చెప్పాను మానసికంగా క్రుంగిపోతున్న కుష్టురోగులకు రిహాబిలిటేషన్ సెంటర్స్ ఉంటేనే ఉపయోగకరంగా ఉంటుంది. అంతకు ముందు ఉన్నాయి. కాబట్టి వాటిని తిరిగి ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. లేకపోతే మండల స్థాయిలో అక్కడక్కడ ఫిజికలీ హ్యాండీక్యాప్డ్ డిపార్టుమెంట్ ద్వారా అయినా ఈ వ్యాధిన పడిన వ్యక్తులకు శిక్షణ ఇప్పించి, వారు చేతి వృత్తులను కాని, లేదా చిన్న, చిన్న వ్యాపారాలను కాని చేసుకొనేందుకు అవకాశం కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి :- అధ్యక్షా, లెప్రసీ రోగులు మానసికంగా చాల క్రుంగిపోతున్నారు. వారు బయటకు వచ్చి పని చేసుకొనే పరిస్థితి లేదు. వారికి కావలసిన మందులను గతంలో గ్రామ గ్రామాలకు డాక్టర్లు వచ్చి ఇచ్చేవారు. ఇప్పుడు ఇవ్వడం లేదు. కాబట్టి గ్రామాల్లో మందులను రెగ్యులర్‌గా సప్లయ్ చేసే అవకాశం ఏదైనా ఉందా? అదే విధంగా కుష్టు వ్యాధిగ్రస్తులు బయట పని చేసుకొనే పరిస్థితి లేదు కాబట్టి, వారికి నెలవారీ పెన్షన్లు ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఏదైనా ఉందా?

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, లెప్రసీకి సంబంధించి, నివారణ కేంద్రాలను తొలగించిన మాట వాస్తవం . ఆ విధంగా వ్యాధిగ్రస్తులను కేంద్రాల నుండి పంపించి వేయడం వల్ల బయట వాళ్లకు పనులు దొరకడం లేదు. కుష్టు రోగులకు సంబంధించి జిల్లాల వారీగా 1994-95 లెక్కలకు ఇప్పటి లెక్కలకు తేడా ఏమైనా వచ్చిందా? మీరు తగ్గినట్లుగా చెపుతున్నారు. గ్రామాల్లో తగ్గినట్లుగా లేదు. మీరు ఏ ప్రాతిపదిక మీద వ్యాధి తగ్గినట్లుగా భావించి, కేంద్రాలను మూసివేశారు? వాటిని తిరిగి తెరిపించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు):- మేడమ్, గతంలో ప్రొద్దుటూరు పట్టణంలో కుష్టు రోగులను చూసేందుకు డాక్టర్లుండేవారు. ఈమధ్య తీసేశారు. కనీసం మందులను కూడ సరిగ్గా ఇవ్వడం లేదు. కనీసం ఏరియా హాస్పిటల్స్‌లో అయినా కుష్టు రోగులను చూసే డాక్టర్లను నియమిస్తే బాగుంటుంది. మా జిల్లాలో కడప తరువాత ప్రొద్దుటూరు పెద్ద పట్టణం . కాబట్టి ప్రొద్దుటూరు ఏరియా హాస్పిటల్‌లో వెంటనే డాక్టర్లును నియమించి, రోగులకు సక్రమంగా మందులు సరఫరా చేసేటట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్దన్‌రెడ్డి :- అధ్యక్షా, రిహాబిలిటేషన్ సంబంధించి ఫిజికలీ హ్యాండీ కేప్డ్ డిపార్టుమెంట్ చూసుకొంటున్నది. కాబట్టి నేను ఆ శాఖ మంత్రిగారికి తెలియచేస్తాను. అవసరమయితే వారితో ఒక జాయింట్ మీటింగ్ కూడ అరెంజ్ చేసి, పేషెంట్స్‌కు ఏదైనా పునరావాసం కోసం ప్రయత్నం చేస్తాను. సునీతారెడ్డిగారు మాట్లాడుతూ, రోగులు మానసికంగా క్రుంగిపోతున్నారని చెప్పారు. డిఫమ్యాటరీ వచ్చినపుడు స్టిగ్మా అనేది ఉంటుంది. అదే విధంగా అన్ని గ్రామాలకు మందులను పంపించడం జరుగుతున్నది. పెన్షన్స్ గురించి అడిగారు. ఫిజికలీ హ్యాండీక్యాప్డ్ వంటి వారు ఆయా జిల్లా కలెక్టర్లకు గాని, ఆర్.డి.ఓ.లకు గాని అప్లయ్ చేసుకొంటే, వారికి పెన్షన్స్ ఇవ్వడం జరుగుతుంది. ఎలిజిబిలిటీ ఉన్న వారికి ఇవ్వడం జరుగుతుంది. నరసింహయ్యగారు మాట్లాడుతూ, వారిని తొలగించారని చెప్పారు. ఈనాడు చాలవరకు లెప్రసీ కంట్రోల్‌లో ఉంది. 1995వ సం .లో ప్రతి పది వేల మందిలో ఆరుగురు ఈ వ్యాధి బారిన పడ్డారు. అది ఇప్పుడు 3.73కు తగ్గింది. ఇంకా దానిని 2004-05 నాటికి ఒక శాతానికి తగ్గించాలని ప్రభుత్వం యొక్క లక్ష్యం .

శ్రీ నోముల నర్సింహయ్య :- ఇంతకు ముందు ఉన్న ఏజెన్సీలు పనిచేయడం లేదు.

డా.ఎన్.జనార్దన్‌రెడ్డి :- నరసింహయ్యగారూ, ప్రతి దానికి ఇలా అడ్డం తగలడం మంచిది కాదు. ఎక్కడ పనిచేయడం లేదో చెప్పండి, ఆ అధికారుల మీద చర్య తీసుకొంటాను. అదే విధంగా వరదరాజులరెడ్డిగారు మాట్లాడుతూ, ఏరియా హాస్పిటల్లో, పి.హెచ్.సి. సెంటర్లో మందులు లేవు, ట్రీట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. కొత్తగా డిటెక్ట్ అయిన కేసులు అయినపుడు, సింగిల్ డోస్ థెరపికి మందులు అవేలబుల్‌గా ఉన్నాయి, ఎక్కడా షార్టేజ్ లేదు. ప్రొద్దుటూరు ఏరియా హాస్పిటల్‌కు సంబంధించి ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాం .

ఉ.8.40

## ఏకీకృత పోలీసు చట్టాన్ని ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం. 118(3811-డి)

సర్వశ్రీ కాగిత వెంకట్రావు(మల్లే శ్వరం), జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం), డి. శివరామ్(కందుకూరు), కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం), కె. కోటేశ్వరరావు(మధిర), గద్దె బాబూరావు(చీపురుపల్లి), సయ్యద్ యూసఫ్ అలీ(కామారెడ్డి), శ్రీమతి ఎస్. హైమావతి దేవి(ఎస్. కోట), సీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం) - గౌ. హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాష్ట్రంలోని అని పెద్ద, చిన్న చట్టాలను సవరించడానికి ఏకీకృత పోలీసు చట్టాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ. అయితే, అందుకు గల కారణాలేమిటి?
ఇ. ఇది ఎప్పటికి పూర్తవుతుంది?

**హోంశాఖ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్ ):-**

అ.అవునండి
ఆ.రాష్ట్రమంతటా ఒకే విధమైన చట్టాన్ని రూపొందించడాకి, ప్రస్తుత పరిస్థితులో ఆధునిక ప్రజాస్వామ్య అవసరాలకు అనుగుణంగా పోలీసు దళాలను రూపొందించడాకి నిబంధనలను ఆధునీకరించడం.

ఇ. ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ కాగిత వెంకట్రావ్ :- అధ్యక్షా, ఇంటిగ్రేటెడ్ చట్టాన్ని తేవడానికి గల కారణం ఏమిటి? ఈ చట్టాన్ని రూపొందించడం ఎంతవరకు వచ్చింది? ఈ చట్టం వల్ల ఎటువంటి ఉపయోగాలుంటాయో మంత్రిగారు వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :- అధ్యక్షా, ఇటీవల మన హోమ్ మినిస్టర్‌గారు ఒక స్టేట్‌మెంట్‌లో , చాల కాలంగా ప్రతిపాదనలకే పరిమితమైన ఈ అంశాన్ని వీలైనంత త్వరగా అమల్లోకి తెస్తామన్నారు. అదే సందర్భంలో ముఖ్యమంత్రి గారు కూడ .Reforms are well needed. అని , కానిస్టేబుల్ స్థాయి నుండి రిఫామ్స్ తీసుకొని వచ్చి, the confidence of the people will be enhanced అని చెప్పడం జరిగింది. అదే సందర్భంలో రాష్ట్ర డి.జి.పి.గారు కూడ చెప్పారు. ప్రస్తుతం మారుతున్న పరిస్థితుల్లో సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు ఎక్కువవుతున్నాయి. ఫైనాన్షియల్ క్రైమ్స్‌కు సంబంధించి, మనం ఎన్ని చట్టాలు తీసుకొనివచ్చినప్పటికీ, మరోవైపు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క గైడ్‌లైన్స్‌ను కూడ మనం స్ట్రెంథన్ చేయవలసిన అవసరం ఉంది. అలా చేయకపోయినట్లయితే, అనవసరంగా మనం ఆ రెస్పాన్సిబిలిటీ మోయవలసి వస్తున్నదని నా యొక్క అభిప్రాయం . కాబట్టి ఆర్. బి.ఐ. గైడ్‌లైన్స్‌ను స్ట్రెంథన్ చేసేందుకు ప్రభుత్వం తీసుకొనే చర్యలేమిటి? సైబర్ క్రైమ్స్ మీద ఎట్లా యాక్ట్ చేస్తారు? అనేక చట్టాలను రూపొందించి, అమలు చేసినప్పటికీ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం కాబట్టి, వారి యొక్క కాన్ఫిడెన్స్‌ను పెంచవలసిన అవసరం ఉంది. ఎంత టైమ్‌లో మీరు ఈ ఏకీకృత చటాన్ని తీసుకొని వచ్చి అమలు చేస్తారు?

శ్రీ గద్దె బాబూరావు :- అద్యక్షా, సమగ్రమైన ఏకీకృత పోలీసు చట్టాన్ని తీసుకొని రావడం జరుగుతుందని హోం మంత్రిగారు చెప్పారు. నేను మనవి చేస్తున్నాను, ఈ రోజున రౌడీయిజం, గుండాయిజం, వైట్ కాలర్ అఫెన్సెస్ పెరిగిపోతున్నాయి. బోగస్ ఫైనాన్స్ సంస్థలను ఏర్పాటు చేసి ప్రజల నుండి కోట్లాది రూపాయాలను వసూలు చేసి బోర్డులు తిప్పేస్తున్నారు. అదే విధంగా హైదరాబాద్ నగరంలో ఫ్యాక్షనిస్టులు, విచ్చినకర శక్తులు హైదరాబాద్‌ను షెల్టర్‌గా తీసుకొని భూకబ్జాలకు పాల్పడుతున్నారు. అటువంటి నేరాలను కూడ దృష్టిలో పెట్టుకొని ఒక మంచి ఏకీకృత చట్టాన్ని అమల్లోకి తీసుకొని వస్తారా? రెండవది, ఈనాడు బోగస్ ఫైనాన్స్ సంస్థలు రెండు రకాలుగా ఉన్నాయి. ఒకటి మోసం చేసి డబ్బు కలెక్టు చేయడం, రెండవది, లాభాల్లో ఉన్నప్పటికీ కూడ అందరూ ఎగవేస్తున్నారు కదా మనం కూడ ఎగవేద్దామనే ఆలోచనతో మరి కొన్ని ఫైనాన్స్ సంస్థలు బోర్డులను తిప్పేస్తున్నాయి. ఈవేళ నాగార్జున ఫైనాన్స్ అండ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ సంస్థ కూడ విజయనగరం , శ్రీకాకుళం జిల్లాల్లో కొన్ని కోట్లాది రూపాయాలను పేద ప్రజల నుండి వసూలు చేసి, తిరిగి వాళ్లకు ఇవ్వాల్టి వరకు చెల్లించ లేదు. వాటి మీద కూడ చర్యలు తీసుకొంటారా? మూడవది, ఈనాడు వైట్ కాలర్ అఫెన్సెస్‌కు పాల్పడే వ్యక్తులు ఆధునిక పద్ధతుల్లో నేరాలకు పాల్పడుతున్నారు. కాబట్టి దానికనుగుణంగానే ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ఆధునిక పరికరాలను సమకూర్చుకొంటారా? ఈ ఆధునిక పరికరాలను ఉపయోగించడంలో దిగువ స్థాయి అధికరులకు మీరు ట్రైనింగ్ క్యాంపులు నిర్వహిస్తారా?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, హోం మినిస్టర్‌గారు చెప్పారు. చట్టాలను ఎన్ని తెచ్చినా, ప్రభుత్వానికి ముందు వాటిని అమలు చేసేందుకు చిత్తశుద్ధి ఉండాలి . చిత్తశుద్ధి లేని శివ పూజలు పనిచేయవు. అ దే విధంగా మనం పోలీసు చట్టాలను ఎన్ని చేసినప్పటికీ ప్రతి సంవత్సరం 20 శాతం మేరకు ఆర్థిక నేరాల సంఖ్య పెరుగుతూనే ఉంది. దొంగ నోట్ల చెలామణి తగ్గినట్లే తగ్గి, మళ్లీ పెరిగాయి. కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులు, చిట్‌ఫండ్ కంపెనీల మోసాలు కూడ రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయి. .....

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ వేయండి.

ఉ. 8-50

శ్రీ ఆనం వివేకానందరెడ్డి:- రూ.200 కోట్ల విలువగల ఫైనాన్స్ కంపెనీలు , నెల్లూరు జిల్లాలోని సెల్‌బిన్ కంపెనీ, అదే విధంగా పబ్లిక్ ఇష్యూల పేరుతో కోటి రూపాయల వరకు వసూలు చేసి, 11 సంస్థలు ఎత్తి వేశారు. సైబర్ క్రైమ్స్‌ను, ఆర్థిక నేరాల చట్టం క్రింద ఎంత వరకు ఇంప్లిమెంట్ చేశారు? ఈ నేరాల క్రింద ఇంప్లిమెంటేషన్ చచ్చుపడి పోయింది. మద్రాసులో ఆర్థిక నేరాల చట్టాన్ని వాళ్లు చిత్తశుద్ధితో ఎంతో స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేస్తున్నారు. కానీ మన దగ్గర ఆ చిత్తశుద్ధి లేదు. అదే విధంగా జాతీయ స్థాయిలో వున్న నాయకులను కూడా మద్రాసులో ఊచలు లెక్క పెట్టించారు. ఇక్కడ చార్మినార్ బ్యాంక్ మూసి వేస్తే ఒక చట్టం, ప్రత్యూష హత్యకు సంబంధించి మరొక చట్టం. ఈ చిన్న, పెద్ద చట్టాలన్నిటిని కలిపి ఇప్పుడు కబంధ చట్టం తెస్తున్నారు. ఆర్థిక నేరాల చట్టం క్రింద ఇప్పటి వరకు ఎంత మంది మీద కేసులు పెట్టడం జరిగింది? ఎంత మంది ఆస్తులను సీజ్ చేయడం జరిగింది. పద్మనాభన్, విజయరామారావుగారు ఇచ్చిన పోలీసు మ్యాన్యువల్ ఎంతవరకు ఇంప్లిమెంట్ చేయడం జరిగింది?

శ్రీ కె. అచ్చన్నాయుడు:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో ఆధునిక ప్రజాస్వామ్య అవసరాలకు అనుగుణంగా పోలీసు దళాలను రూపొందించడానికి నిబంధనలను ఆధునీకీకరిస్తామని చెప్పారు. అయితే ఈ రోజు క్రొత్తగా సెలక్టయిన కానిస్టేబుల్స్ కానీ, ఎస్.ఐ.లు కానీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు కానీ, డి.ఎస్.పి.లు కానీ కొన్ని ఉద్రేకాలకులోనై కొన్ని చోట్ల తప్పులు చేస్తున్నారు. అయితే ఒక విషయం మంత్రిగారిని అడుగుతున్నాను . ఆ పరిస్థితులన్నింటినీ అధిగమించడానికి మన రాష్ట్రంలో వున్న మంచి నిపుణుల ద్వారా ఈ కొత్తగా సెలెక్ట్ అయిన అధికారులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తే వారి ప్రవర్తనలో మార్పులు వచ్చి కొంతవరకైనా తప్పులు జరుగకుండా ఉండడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఆ ఆలోచన ఏదైనా మంత్రిగారి వద్ద వుంటే స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః మేడమ్ స్పీకర్ గారూ, గౌరవ సభ్యులు వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ యాక్టులు చేస్తుంటారు గాని వాటి అమలులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయం చెప్పారు. ఇక్కడ ఇండియన్ పోలీసు యాక్ట్, తదితర చట్టాలన్నీ కూడా మనకు స్వాతంత్ర్యం రాకముందున్నవి, ఆరోజు బ్రిటిష్ వారు చేసిన చట్టాలను మనం అమలు చేస్తున్నాం . నిజాం పరిపాలనలో అమలు చేసిన చట్టాలు కూడా అమలులో వున్నాయి. ఆనాడున్న పరిస్థితులు, అప్పటి పోలీసుల పాత్ర వేరు. ఈనాడున్న మోడ్రన్ సొసైటీలో పోలీసుల పాత్రవేరు. దానికి అనుగుణంగా వారు దీనిలో కనీస ప్రయత్నం కూడా చేయలేదు. మన రాష్ట్రంలోని ఆంధ్ర ఏరియా పోలీసు యాక్ట్ 1859 సంవత్సరంలో వున్న యాక్ట్ అదే విధంగా ఆంధ్రప్రదేశ్-తెలంగాణా పోలీసు యాక్ట్ 1919 సంవత్సరంలో వున్నది, సిటీ పోలీసు యాక్ట్ 1938లో వున్నది. ఇవే గాకుండా మైనర్ యాక్టు లు, 1888 వ సంవత్సరంలో చేసిన మద్రాసు పోలీసు యాక్టు ఇప్పుడు అమలులో వున్నది. ఎ.పి. టౌన్ న్యూసెన్స్ యాక్ట్ 1909 లో చేసినది ఇప్పుడు అమలులో వున్నది. వంద సంవత్సరాల క్రితం చేసిన చట్టాలు గనుక వీటికి కాంప్రెహెన్సివ్‌గా, ఈనాడు వున్న సొసైటీ యొక్క రిక్వైర్‌మెంట్సుకు అనుగుణంగా వున్నది. కాంప్రెహెన్సివ్ యాక్ట్‌ను తీసుకురావాలనే ప్రయత్నంతో మొదలుపెట్టాము, ఆల్‌రెడీ దీనికి ఒక స్వరూపం కూడా తీసుకొచ్చాం . కేబినెట్‌లో కొంత చర్చ చేశాం . ఎందుకంటే చాలా మార్పులు వుంటాయి. ముఖ్యమైన యాక్టు గనుక ఒక సారి ప్రతిపక్ష నాయకులతో చర్చించి, వారి అభిప్రాయాలను తీసుకున్న తర్వాతనే యాక్టు తీసుకరావాలనే అభిప్రాయంతో వున్నాం. ఇది ఆ స్టేజ్‌లో వుందని తెలియజేస్తున్నాను. ఇందులో అన్ని మైనర్, మేజర్ యాక్టులు మెర్జ్ చేసి కాంప్రెహెన్సివ్‌గా ఒక సింగిల్ యాక్ట్‌ను తీసుకరావాలనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. One relating to rural areas and another relating to urban areas. ఆ విధంగా చేయాలి. అదేవిధంగా అనవసరమైన అధికారాలు కొన్ని వున్నాయి. వాటిని ఏవిధంగా తీసేయాలి? అదేవిధంగా అవసరం వున్న అధికారాలు కొన్ని పెట్టాము. ఈనాడున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ

సొసైటీకి ఇంకా ఏమైన అధికారాలు ఇవ్వడమా, అనవసరమైన అధికారాలను తొలగించడమా అనే దిశలో ఆలోచన చేస్తున్నాం . అదే విధంగా నేషనల్ పోలీస్ కమిషన్ ఇచ్చిన రెకమెండేషన్స్‌ను దృష్టిలో పెట్టుకుని వాటిని కూడా పరిగణన లోకి తీసుకుంటున్నాము. ముఖ్యంగా పోలీసు ఎకౌంటబిలిటీని పెంచాలని అనుకుంటున్నాం . దానికి కావలసిన పబ్లిక్ గ్రీవెన్స్ అథారిటి సెల్‌ను పెట్టాలని అనుకుంటున్నాం . ఎందుకంటే పోలీసుల పైన కంప్లైయింట్లు వచ్చినపుడు వాటిని పోలీసులే విచారణ చేయడం అన్నది అనేక విమర్శలకు దారితీస్తున్నది. కాని రిటైర్డ్ జడ్జి అధ్యక్షత న కొద్ది మెంబర్స్ ముఖ్యంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అదేవిధంగా అడిషనల్ డి.జి. పి. ర్యాంకు అధికార్లతో ఒక కమిటీని ఏర్పాటు చేసి పోలీసులు ఎక్సెస్‌గా ప్రవర్తించినా, వారిపై ఫిర్యాదులు వచ్చినా అవన్నీ కూడా అథారిటీకి వెళ్లి సాల్వ్ చేసుకునేవిధంగా, అథారిటీ ద్వారా రికమెండేషన్స్‌ను గవర్నమెంటుకు పంపేలా ఇన్‌కార్పోరేట్ చేస్తున్నాం . అదేవిధంగా ఇప్పుడు సైబర్ క్రైమ్స్ వస్తున్నాయి. ఆనాడు వీటిని ఊహించలేదు. ఈ విధమైన నేరాలు వస్తున్నాయని వీటినంతా కూడా ఇందులో పొందుపరచడం జరుగుతోంది.

వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ, కోఆపరేటివ్ యాక్టులో ఏమి చేశారని అంటున్నారు. ఈరోజు మనం పోలీసుల నుంచి చాలా ఎక్స్‌పెక్టు చేస్తున్నాం గాని వారికి వున్న సమస్యలు, పరిమితులు మనం అర్థం చేసుకోం. ఏదైనా సమస్య వచ్చినపుడు దాన్ని ఏదోవిధంగా **పరిష్కారం** చేయమని ఒత్తిడి తీసుకరావడం జరుగుతోంది, ఫలితంగా చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. విమర్శలకు గురవుతున్నారు. కాని వారికున్న పరిమిత అవసరాలు తీర్చకుండా, పరిమిత అధికారాలు కూడా ఇవ్వడం లేదు. ఏదైనా పవర్స్ ఇస్తే తప్పుని సరిగా వారికి ఎకౌంటబిలిటీ వుంటుంది. ఉదాహరణకు ఒకటి చెబుతున్నాను. ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ యాక్ట్ ఎక్కడా లేదు. ఫైనాన్స్ కంపెనీలు మోసాలు చేస్తుంటే అర్థం కాని పరిస్థితి వున్నది. ఆవిధంగా ప్రతిరోజూ ఎన్నో వస్తుంటాయి. వాళ్ల ప్రాపర్టీస్ సీజ్ చేయడం కాని ఏమి చేయాలో అనే దాని మీద సరిగా పట్టించుకోక ఇష్టానుసారంగా ఫైనాన్స్ కంపెనీలు పుట్టగొడుగుల్లాగా రాష్ట్రంలో వచ్చిన సంగతి అందరికీ తెలుసు . అప్పుడు నేను రెవెన్యూ మంత్రిగా వున్నాను. ఏ డిపార్టుమెంటు చేయాలనేది కూడా నాకు తెలియదు, అయినా నేను ఇనీషియేషన్ తీసుకుని మేము చేస్తామని ఈ యాక్టుని తీసుకొచ్చాం . Today, what is the situation? ఈరోజు 70 నుంచి 80 శాతం బోగస్ ఫైనాన్స్ కంపెనీల మీద చెక్ వచ్చింది. దాని మూలంగా చాలా బోగస్ కంపెనీలు తగ్గిపోయాయి. అదేవిధంగా ఏవైనా ఫైనాన్స్ కంపెనీలు, లేదా కోఆపరేటివ్ బ్యాంకుల్లో జరుగుతున్న ఫ్రాడ్స్ కూడా under this Act, we are able to seize the properties. దాని ప్రకారం కాస్త భయం ఏర్పడింది. వున్న ప్రాపర్టీ లను తీసుకోవడానికి అధికారం వచ్చింది. ఈవిధంగా చట్టం చేయకపోతే ఏ అధికారంతో, ఏ ప్రొవిజను క్రింద మనం చర్యలు తీసుకోవాలో తెలియదు. సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా మనం చట్టంలో మార్పులు తీసుకరాకపోతే అనార్కీ వస్తుంది. ఎవరికి తోచినట్లు వారు చేసుకుంటూ పోతారు. అందుకే ఈ ప్రయత్నం చేస్తున్నాం . ఇది చాలా ముఖ్యమైన యాక్టు గనుక అందరితో ఒకసారి చర్చించి, ఫైనల్‌గా ఈ హౌస్ ముందుకు వస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాం .

డా.ఎం. వి. మైసూరారెడ్డి(కమలాపురం): తెలంగాణా డిస్ట్రిక్ట్ పోలీసు యాక్ట్, ఆంధ్ర డిస్ట్రిక్ట్ పోలీసు యాక్టు మొదలైనవి అన్నీ కలిసి చట్టం వున్నది, నేషనల్ పోలీసు అకాడమీ, వన్ మేన్ కమిషన్‌ను దృష్టిలో పెట్టుకుని చట్టాలు తీసుకొస్తామని,ప్రభుత్వ కన్సిడరేషన్‌లో వుందని చెప్పారు. ఇందులో dereliction of police duties కూడా వుంది. దాదాపు నేను హోం మంత్రిగా వున్నపుడే ఈ చట్టానికి ఒక రూపం తీసుకవచ్చి గవర్నమెంటు కన్సిడరేషన్‌లో వుంది. ఆవిధంగా వున్నదానికి ఏడు సంవత్సరాల తర్వాత కూడా మంత్రిగారు ఇప్పటికీ ఎందుకు బిల్లు తేలేకపోయారు? అప్పటికే దానికి ఒక సమగ్రరూపం తీసుకరావడం జరిగింది. ఎందుకంటే డిఫరెంట్ యాక్టులు ఆంధ్రపోలీసు డిస్ట్రిక్ట్ యాక్ట్‌ని, తెలంగాణా డిస్ట్రిక్ట్ యాక్ట్‌ని, సిటీ పోలీసు కమిషన్ యాక్ట్‌ని, వీటికి సంబంధించి నే షనల్ పోలీసు అకాడమీ, రామచంద్రారెడ్డి వన్ మేన్ కమిషన్ వాళ్లు ఇచ్చిన రికమెండేషన్స్‌ను దృ ష్టిలో పెట్టుకుని ఒక సమగ్ర రూపం తీసుకువచ్చి గవర్నమెంటు కన్సిడరేషన్‌లో వున్నది. ఫైనల్ స్టేజిలో వున్న అటువంటి దాన్ని ఒక చట్టంగా తీసుకరావడానికి మరి ప్రభుత్వానికి ఏడు సంవత్సరాల కాలం ఎందుకు పట్టిందో మంత్రిగారు చెప్పాలి.

ఉ. 9-00

SRI ASADUDDIN OWAISI (Charminar): Madam Speaker, through you, I request the Hon'ble Minister for Home to explain about the salient features of the Integrated Police Act. Secondly, the present Hon'ble Minister for Commercial Taxes on his own has given Vijayarama Rao Report based for having a Uniform Police Act for the entire State. Thirdly, will this Act would improve the behaviour of the police because the main complaint we receive now a days is that rowdy sheeters are not afraid of going to the police stations whereas the common man is afraid of going to the police station. I request the Hon'ble Minister for Home to explain with regard to the steps to be initiated to improve the image of the police department because the behaviour of the police is very rude. The most important question is that what are the checks and balances on the earnings of the police officials because right now, Madam Speaker, it is a known fact that the IPS officials are knowingly getting involved in illegal activities.They have released so many Strategic Papers. I therefore, request the Hon'ble Minsiter for Home to give us a draft copy of this Act.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఏకీకృత పోలీసు చట్టాని కంటే ముందు మన హోం మంత్రిగారు కొన్ని విషయాలు అర్థం చేసుకోవాలి. ఆర్థిక నేరగాళ్లకు శిక్ష పడకుండా చట్టంలో దీనికి సంబంధించిన విషయాలు ఏమైనా వున్నాయా? ఈ ఫైనాన్షియల్ అఫెండర్స్ విషయంలో ఇన్వెస్టిగేషన్ చేసిన ఆఫీసర్‌పైన కోర్టు కొన్ని స్ట్రిక్చర్స్ పాస్ చేసిన మాట నిజమే అయితే వారి ఎడల ప్రభుత్వం డిసిప్లినరీ యాక్షన్ తీసుకున్నదా? ప్రభుత్వం ఏ రకమైన పద్ధతిలో ఈ చట్టానికి సంబంధించిన ప్రత్యేకమైన మార్పులు చేయడానికి చేసే ప్రయత్నం ఏమైనా వున్నదా?

శ్రీ కాగిత వెంకటరావు:- అధ్యక్షా, హోమ్ మంత్రిగారు ఏకీకృత పోలీసు చట్టానికి మంచి ఆలోచనతో నిర్ణయం తీసుకుని ఇప్పటికైనా బ్రిటీష్ నాటి, అదే విధంగా నిజాం నాటి చట్టాలను సవరణ చేయడాన్ని నేను అభినందిస్తున్నాను. ఈ రూపకల్పన చేసేటప్పుడు అన్ని పార్టీల వారితో ఆలోచన చేసి తీసుకున్న నిర్ణయం, ఇప్పటికీ అన్ని శాఖలలో మనం ఒక జవాబుదారీ తనంగా ఒక ట్రాన్స్‌పరెంట్‌గా తీసుకువస్తున్న విషయాలు దానిలో కూడా మంచి మార్పులు తీసుకువచ్చి ప్రజలకు, పోలీసుల జవాబుదారీతనంగా వుండే దానికి అనుగుణంగా దానికి మరింత చేరువగా పని చేసే దానికి ప్రజల ముందుకు పోవడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఈ చట్టాన్ని ఈ శాసన సభలో ప్రవేశ పెట్టడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మేడమ్ స్పీకర్‌గారు, మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ 7 సంవత్సరాల క్రితం వారు హోమ్ మినిష్టర్‌గా వున్నప్పుడు ఈ ప్రయత్నం చేశానని చెప్పారు. దానికి నేను అభినందిస్తున్నాను. అయితే పూర్తిగా యాక్ట్ తీసుకురాలేకపోయారు. కాకపోతే దీనిలో ఇప్పటికే చాలా మార్పులు వచ్చాయి. ఈనాడు వున్న యాక్ట్‌లో ఇంకా చాలా ఇన్‌కార్పొరేట్ చేయవలసిన అవసరాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఆ సైబర్ క్రైమ్స్ కానీ, అదే విధంగా ఫైనాన్స్ కంపెనీలకు సంబంధించిన వ్యవహారాలు కానీ, అదే విధంగా ఫిర్యాదులు వస్తూ వుంటే ఏ విధంగా వాటిని హాండిల్ చేయాలి, అదే విధంగా సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌కు అనుగుణంగా ఏ విధంగా మార్పులు తీసుకురావాలి అనేది ఆలోచించి టోటల్‌గా చాలా మార్పులు ప్రవేశ పెట్టి ఒక డ్రాఫ్ట్ ప్రిపేర్ చేశాము. దీని విషయంగా త్వరలో అందరితో చర్చ చేస్తామని చెప్పడం జరిగింది. ఓవైసీగారు మాట్లాడుతూ what are the salient features of the Act అని అడిగారు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా అపోజిషన్ లీడర్స్‌తో చర్చ చేసిన తరువాతనే దీనిలో ప్రవేశ పెడతాము. ఆ టైమ్‌లో తప్పనిసరిగా అందరికి డ్రాఫ్ట్ బిల్లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. విజయరామారావుగారి యాక్ట్ అని అన్నారు. అది యాక్ట్ కాదు. పోలీసు మాన్యువల్ తయారు చేయడానికి వారి ఆధ్వర్యంలో వారు ఇచ్చిన దానిని కూడా అప్‌గ్రేడ్ చేశాము. అప్‌డేషన్ ఆఫ్ మాన్యువల్ అందరికి రిలీజ్ చేయడం జరిగింది. పోలీసు అకౌంటబులిటీని పెంచడానికి పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ ఒకటి ఏర్పాటు చేస్తున్నాము. ఆ విధంగా యాక్ట్‌లో ఒక ప్రొవిజన్ పెట్టడం జరిగింది. ఏదైనా కంప్లైయింట్స్ వచ్చినా ఆ సెల్ ద్వారా న్యాయం పొందడానికి పబ్లిక్‌కు ఒక డిఫరెంట్ ఛానల్ కూడా వుంటుంది. అది డి.జి.కి గాకుండా ఇండిపెండెంట్ అథారిటీ వుంటుంది. అక్కడ న్యాయం

జరగడానికి మనకు ఆటోమాటిక్‌గా ఏది వచ్చినా అక్కడకు వెళ్లడానికి ప్రజలకు అవకాశం వుంటుంది. అదే విధంగా నర్సింహయ్యగారు ఆర్థిక నేరాల గురించి చెప్పారు. ఆర్థిక నేరాలు ఇందులో పొందుపరచడం జరుగుతూ వున్నది. కాకపోతే వాళ్ల సమాచారం కావాలని అనుకుంటే సపరేట్ క్వశ్చన్ వేస్తే చెబుతాను.

శ్రీ కాగిత వెంకట్రావు:- శాసన సభలో చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెడతారని అడిగాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ఇప్పుడే ఈ హౌస్ లోపల అంటే సాధ్యం కాదు. చాలా ముఖ్యమైనది కాబట్టి అందరితో చర్చ చేసిన తరువాతనే పెట్టాలని అనుకున్నాము. 20, 30 రోజులలో సాధ్యమవుతుందని అనుకోవడం లేదు. నెక్స్ట్ సెషన్‌లో తేవడానికి ప్రయత్నం చేస్తాము.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- 7 సంవత్సరాలు అవుతున్నది. ఇది ఒక స్టేజ్‌కి వచ్చిన తరువాత what are the changes they are proposing? Why they have taken so much of time? ఇన్‌కార్పొరేట్ చేయడానికి 7 సంవత్సరాల కాలం ప్రభుత్వం తీసుకున్నది. రెకమెండేషన్స్ అన్నీ తీసుకోవడం జరిగింది. ఒక సమగ్ర రూపం ఇచ్చి ఫైనల్ స్టేజ్‌కి వచ్చాము. సరే గవర్నమెంట్ ఛేంజ్ అయింది. 7 సంవత్సరాల తరువాత కూడా ఇప్పటికీ ఆ బిల్లు ఎందుకు తేసుకురాలేకపోతున్నారు? ఆ బిల్లులో1, 2 changes ఇన్‌కార్పొరేట్ చేయడానికి 7 సంవత్సరాల కాలం అవుతుందా?

SRI T.DEVENDER GOUD: I am not aware as to which Bill he is talking about. What I am aware is టోటలగా మాకున్న డిపార్ట్‌మెంటల్ ఎక్సర్‌సైజ్ కొంత చేసిన తరువాత కమిటీ కన్సిడర్ చేసింది. అప్పుడు మైసూరారెడ్డిగారు వున్నప్పుడు కూడా వారితో చర్చ చేశారు. ఫైనల్లీ చాలా మీటింగ్స్ ఏర్పాటు చేశాము. ఈ డిఫరెంట్ కమీషన్స్ రిపోర్టు పర్సనల్‌గా నేను కూడా చదివాను. చాలా మార్పులు దీనిలో తీసుకువచ్చాము. ఫైనల్‌గా అది క్యాబినెట్ స్టేజ్‌కి వచ్చేసింది. అందరితో చర్చ చేసిన తరువాత నే ఇక్కడ ప్రవేశ ఎట్టాలని అనుకుంటున్నాము. చాలా ఛేంజెస్ ఇందులో మనకు కనబడుతున్నాయి. ఈప్రజెంట్‌డే రిక్వయర్‌మెంట్‌కు అనుగుణంగా డెమొక్రటిక్ స్పిరిట్‌ను దృష్టిలో పెట్టుకుని దీనిని డ్రాఫ్ట్ చేయడం జరుగుతూ వున్నది. అందరితో చర్చ చేసిన తరువాత ప్రవేశ పెడతాము

ఉ.9.10

## రాష్ట్రానికి కేటాయింపుకాని విద్యుచ్ఛక్తి సరఫరా

ప్రశ్న నెం. 119 (4109)

సర్వశ్రీ కె. లక్ష్మణ్ (ముషీరాబాద్) , ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట), ఎం.ఎస్. పార్థసారథి (కదిరి), టి.వెంకటరమణారెడ్డి(మెట్‌పల్లి) – గౌరవనీయులైన ఇంధన శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. కేటాయింపు చేయని విద్యుత్తు కోటా కింద రాష్ట్రానికి 150 మెగావాట్స్ విద్యుత్తును కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ. రాష్ట్రానికి కేటాయించని విద్యుత్తు సరఫరాను నిలిపి వేయడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించిన విషయం కూడా వాస్తవమేనా?
ఇ. అయితే, అందుకు గల కారణాలేమిటి?

**ఇంధనం, బొగ్గు, బాయిలర్లు శాఖ మంత్రి (శ్రీ కె. సుబ్బారాయుడు) :-**

అ. దక్షిణ ప్రాంతంలోని కేంద్ర ఉత్పాదక కేంద్రాల నుండి కేటాయింపు చేయని విద్యుత్తులో ఆంధ్రప్రదేశ్ వాటా 224.3 ఎండబ్ల్యు.
ఆ. లేదండీ.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. కె. లక్ష్మణ్ :- మేడమ్ స్పీకర్, 1998లో రాష్ట్రంలో వచ్చిన భారీ వర్షాల వల్ల శ్రీశైలం పవర్ హౌస్ పూర్తిగా మునిగిపోవడం, కేంద్రం 350 మెగావాట్ల అన్ఎలోకేటెడ్ పవర్‌ను 3 నెలలకు ఇవ్వడం, తర్వాత 150 మెగావాట్లు మనం కంటిన్యూస్‌గా వాడుకోవడం జరుగుతోంది. ఇటీవల రెండు పవర్ ప్రాజెక్ట్సుకు మనం లాంఛనంగా ప్రారంభోత్సవం చేసుకున్నాం. సింహాద్రి 550 మెగావాట్లు, బిఎస్ఇఎస్ ప్రాజెక్టు. ఇవి ఉత్పత్తి ప్రారంభిస్తే మన రాష్ట్రం సర్‌ప్లస్ పవర్ రాష్ట్ర పరిధిలోకి వస్తుందా? వస్తే ఆ మేరకు అదనపు విద్యుత్తును కేంద్రం నుంచి వచ్చే అన్ఎలోకేటెడ్ షేర్ నుంచి కొనుగోలు చేయడం మానివేసే ప్రయత్నం చేస్తుందా? లేకుంటే ప్రైవేటు పవర్ ప్రాజెక్ట్సు నుంచి అదనపు కొనుగోలు మానివేసి కేంద్రం నుంచి వచ్చే ఈ అన్ఎలోకేటెడ్ షేర్‌ను కంటిన్యూ చేస్తుందా? సర్‌ప్లస్ పవర్ ప్రైవేటు పవర్ ప్రాజెక్టు నుంచి, ఇంకా ఈ అన్ఎలోకేటెడ్ పవరు రెండింటినీ వినియోగించుకుని అదనంగా వచ్చే విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు అమ్మివేసే ప్రయత్నం ఉందా? ఆ ఆలోచన ఉంటే ఏ మేరకు ఇతర రాష్ట్రాలకు అమ్మదలచుకున్నారో చెప్పాలి.

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, మన రాష్ట్రానికి ఇప్పుడు 224.3 మెగావాట్ల అన్ఎలోకేటెడ్ పవర్ వస్తోంది. ఈ అన్ఎలోకేటెడ్ పవర్ కూడా గాడ్గిల్ ఫార్ములా ప్రకారంగా ఏ రాష్ట్రంలో అయితే ఏర్పాటు చేస్తారో అక్కడ 10 శాతం పవరు ఇస్తారు. అన్ఎలోకేటెడ్ పవర్ 15 శాతం వాళ్ల దగ్గరుంచుకుంటారు. ఇదే కాకుండా మిగిలిన 75 శాతం పవర్‌ను కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ అసిస్టెన్సుని గడచిన 5 సంవత్సరాల ప్రాతిపదికన తీసుకుని ఎలోకేట్ చేస్తారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో 4 పవర్ స్టేషన్సు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, గోవా, పాండిచ్చేరి వీటిల్లో 4350 మెగావాట్ల జనరేషను అవుతోంది. అయితే అందులో మన ఆంధ్రప్రదేశ్‌కు 1000 మెగావాట్లు డైరెక్టుగా వస్తోంది. అన్ఎలోకేటెడ్ పవర్ కింద 224.3 మెగావాట్లు మనకు వస్తుంది. ఇప్పుడు తీసుకుంటున్న ప్రస్తుత పరిస్థితులలో దానిని ఆపుచేసే ప్రసక్తి లేదు. మీరన్నట్లు సింహాద్రి పవర్ ప్రాజెక్టు, బిఎస్ఇఎస్ ప్రాజెక్టు వచ్చినప్పటికీ పవర్ బేలన్సు అవుతుంది గాని, సర్‌ప్లస్ అయ్యేపరిస్థితి కాదు. కన్సంప్షన్ పెరిగే కొద్దీ, అనగా రేపు మనకు అదనంగా ఇండస్ట్రీస్ రావచ్చు, అటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఆయా సమయాలను బట్టి, జనరల్‌గా నిర్ణయం తీసుకుంటారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రతి 3 నెలల కొకసారి రెవ్యూ చేస్తున్నారు. ఆ విధంగా సర్‌ప్లస్‌గా వచ్చిన ఈ 224 మెగావాట్లు ఇప్పుడు ఆపే ప్రసక్తి లేదు. మీరు చెప్పినట్లు ప్రస్తుతానికి సర్‌ప్లస్ లేదు. ఆ సమస్య రాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఇంతకు ముందు బ్యాలన్సు చేయడానికి సరిపోతుందన్నారు. సర్‌ప్లస్ కాదన్నారు. బ్యాలన్సుకి, సర్‌ప్లస్‌కి కొంచెం వివరణ ఇస్తే బాగుంటుంది. అదే రకంగా సర్‌ప్లస్ లోకి మన స్టేట్ వస్తుందని చెప్పి, ఇక్కడున్న కొందరు అధికారులు ప్రకటన ఇవ్వడం వల్ల కేంద్రం నుంచి మనకు రావలసిన సర్‌ప్లస్ రాకుండా తగ్గిస్తామని వారు సర్క్యులర్ పంపించారన్నది వాస్తవమా? దానివల్ల మనం నష్టపోయామన్నది వాస్తవమా? ఇప్పుడు ట్రాన్స్‌కో పరిస్థితి 48 సైకిల్ మీద నడుస్తోందన్న విషయం వాస్తవమా? 50 మీద నడవాలన్నది స్టాండర్డు ఉంది. 50 అంటే ఇంకా 1500 మెగావాట్ల కరెంటు అదనంగా కావాలన్న విషయం వాస్తవం అయినపుడు కేవలం 500 మెగావాట్ల సర్‌ప్లస్ వస్తుందని, సర్‌ప్లస్ స్టేట్‌లోకి వస్తామని డిక్లేర్ చేసుకోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు జరిగిన నష్టాన్ని ఎవరు భరిస్తారు? దీనికి బాధ్యులెవరు?

అసలు మిగులు విద్యుత్ ఉందా? కర్ణాటకతో మేము అమ్ముతామని ఎందుకు చెప్పాము? మిగులు విద్యుత్ ఉందని ఆర్టికల్ పేపరులో వస్తోంది. అది వాస్తవమైతే ఏ రకమైన చర్యలు తీసుకున్నారు? పీక్ సీజనులో తక్కువ కొనుక్కుని, ఆఫ్ సీజనులో

ఎక్కువ కొనుకుంటే ఎక్కువ ధర వస్తుంది. దీనిని మీరు ప్రోపర్‌గా ఎందుకు స్టడీ చేయలేదు? ఎలక్ట్రిసిటీ బోర్డు ను బాగు చేయడానికి ముందుకు పోతున్నారా?

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవి చేసేది, సర్‌ప్లస్ అవుతున్న కారణంగా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు పవర్ ఇవ్వడం లేదన్న నోటీసు మనకు అందలేదు. అయినప్పటికీ మనమే ముందు జాగ్రత్త చర్యగా నోటీసు ఇవ్వకుండానే సర్‌ప్లస్ పరిస్థితి వచ్చినప్పటికీ పవర్ కన్‌సంప్షన్ పెరుగుతుందని, కంటిన్యూ చేయాలని లెటర్ రాశాము. మీరన్నట్లుగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి విత్‌డ్రా చేస్తున్నామని ఎటువంటి నోటీసూ రాలేదు. అయితే నోటీసు రాకపోయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా ఎందుకైనా మంచిదని మనం ఒక లెటర్ రాసి పంపించడం జరిగింది. అదే విధంగా వచ్చే సంవత్సరానికి సర్‌ప్లస్ గా వెళ్లడానికి అవకాశం ఉంది. సింహాద్రి పవర్ ప్రాజెక్టు విషయం చెప్పారు. అది పూర్తిగా వచ్చేక సర్‌ప్లస్ అవుతుంది. జనరల్‌గా ఏవరేజ్ 135 మిలియన్ యూనిట్సు డిమాండు ఉంటుంది. సమ్మర్‌లో, సెకండ్ క్రాప్ టైములో 150 మిలియన్ యూనిట్లకు కన్సంప్షన్ పెరుగుతుంది. మన పవర్ మనకు సరిపోతుంది. ఈ 135 మిలియన్ యూనిట్లతో రెండు మూడు నెలల గడిస్తే , తర్వాత వేరే ఇతర చోట్లకు ఉపయోగించుకోవడం గురించి ప్రయత్నాలు చేయవచ్చును.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. కర్ణాటకకు మా వద్ద సర్‌ప్లస్ ఉందని, అమ్మడానికి అని మళ్లీ వెనక్కు వెళ్లారన్నది వాస్తవమా? ఆ విషయం చెప్పండి. లెటర్ రాశామంటున్నారు.

శ్రీ కె. సుబ్బారాయుడు :- సింహాద్రి వెయ్యి మెగావాట్లు వచ్చినపుడు, బిఎస్ఇఎస్ 220 మెగావాట్లు వచ్చినపుడు మనకు సర్‌ప్లస్ పవర్ వచ్చే పరిస్థితి ఉంది. పవర్ ట్రాయల్సు పూరిగా రావడానికింకా టైముంది. కొన్ని ప్రాబ్లెమ్సు అక్కడ వచ్చాయి. అవి 550 మెగావాట్లు వస్తోంది. ఆరు నెలల తర్వాత మిగిలిన 500 మెగావాట్లు వస్తుంది, అప్పుడు సర్‌ప్లస్ వచ్చే పరిస్థితి . అప్పుడు ఇతర రాష్ట్రాలకు అమ్మే ప్రయత్నం చేస్తాము.
ఉ.9.20
.
మే నెల దాటిన తరువాత కం జప్షన్ తగ్గుతుంది . మిగిలినదానిని ఆ విధంగా అమ్మడానికి ప్రయత్నం చేశాము . స్పెసిఫిక్‌గా కర్ణాటక విషయానికి వస్తే, ఎక్సెస్ ఉంటే ఇవ్వాలని మాట్లాడాము . సింహాద్రి 500 ఎంవి ఇనాగ్యురేషన్ అయినా పవర్ జనరేషన్ కంటిన్యుటీ రాకపోవడం వలన ప్రస్తుతం ప్రభుత్వం అలాంటి కార్యక్రమాలు చేయడంలేదని గౌరవసభ్యులకు తమద్వారా తెలియజేస్తున్నాను .

## ఏజెన్సీ ప్రాంతాలలో ఖాళీగా వున్న డాక్టర్ల పదవులు

**ప్రశ్న నెం . 120(4289)**

Notice given by: Sri Seethamsetti Venkateswara Rao Will the Minister for Medical and Health be pleased to state:

a) Whether it is a fact that the posts of Doctors in Girijan areas have been filled up by giving permission to those Medical Officers who had completed 5 years of service to go to other areas in the State;
b) Whether it is a fact that the Doctors who have completed 5 years of service in agency areas by 2002, had gone to other areas through counselling; and
c) If so, the steps taken to fill those posts of Doctors?

**DR. N. JANARDHAN REDDY :**

a) Recruitment of Doctors for Tribal areas are made with a condition that they shall work for 5 years in tribal areas.
b) 61 Doctors who were recruited in Andhra Pradesh Tribal Health Services and have completed 5 years of service by January, 2002 have been transferred to the plain areas through counselling held on 29-01-2002.
c) The consequential vacancies shall be filled up shortly.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావు : మేడమ్ స్పీకర్, ఏజెన్సీ ఏరియాలలో 5 సంవత్సరాల కండిషన్ పెట్టి డాక్టర్స్‌ను భర్తీ చేయడం వలన 5 సంవత్సరాలు పూర్తికాగానే వాళ్లు వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. త్వరలో ఆ పోస్టులు భర్తీ చేస్తామని అన్నారు. ఎప్పటిలోగా భర్తీ చేస్తారు ? చెప్పండి. రెండవది పిహెచ్‌సిలలో, వైద్య విధాన పరిషత్ హాస్పిటల్స్‌లో డాక్టర్లు లేక, పారా మెడికల్ సిబ్బంది లేక పోస్టులు ఖాళీగా వున్న విషయాన్ని గత శాసనసభ సమావేశాలలో తమద్వారా ప్రభుత్వదృష్టికి తేవడం జరిగింది. ఇంతవరకు భర్తీ చేయలేదు. రంపచోడవరం ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టరు పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటిని ఎప్పుడు భర్తీ చేస్తారో స్పష్టంగా తెలియజేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా ఎన్ జనార్థన రెడ్డి : మేడమ్, మొదటిసారిగా రాష్ట్రంలో ట్రైబల్ హెల్త్ సర్వీసును క్రియేట్ చేశాము. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలకు సరిగా వైద్య సదుపాయాలు అందించే ఉద్దేశ్యంతో వీటిని క్రియేట్ చేశాము కాబట్టి డాక్టర్లకు 5 సంవత్సరాల కాలం పూర్తయినా తదుపరి ఏర్పాట్లు జరిగేవరకు వారిని రిలీవ్ చేయవద్దని డిఎం అండ్ హెచ్‌వో వారికి ఆదేశాలు ఇచ్చాము. రిక్రూట్‌మెంట్ అయ్యేవరకు వారు అక్కడనే ఉంటారు. 1, 2 మాసాలలో రిక్రూట్‌మెంట్ పూర్తవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పారా మెడికల్ ఖాళీలను కూ డా త్వరగా భర్తీచేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్): అధ్యక్షా, రాష్ట్రంలోని మారుమూల గిరిజనప్రాంతాలలో ప్రభుత్వం హాస్పిటల్స్‌ను నిర్మిస్తున్నారు. అందుకు ముఖ్యమంత్రిగారికి హర్షం వ్యక్తంచేస్తూ ప్రధానంగా ఖమ్మంజిల్లా బూర్గంపహాడ్ పూర్తిగా గిరిజన ప్రాంతం. బూర్గంపహాడ్ హెడ్‌క్వార్ట ర్స్ లో వున్న పి హెచ్ సి లో గత రెండు సంవత్సరాలుగా డాక్టర్లు లేరు. ఆ ప్రాంతంలోని మిగతా పిహెచ్‌సి లలో కూడా డాక్టర్లు లేరు కాబట్టి డాక్టర్లను ఎప్పటివరకు నియమిస్తారని మంత్రివర్యులను మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎస్ విజయ రామరాజు(నాగూరు) : మేడమ్ స్పీకర్, ఎటువంటి చర్యలు చేపట్టినప్పటికీ అసలు డాక్టర్లు ఏజెన్సీ ఏరియాలలో విధిగా 5 సంవత్సరాలు పనిచేయాలని నొక్కి వక్కాణించినా డాక్టర్లు ఎవరయితే ఎంబిబిఎస్, ఎండి, చేసినవారు అక్కడ పనిచేయడానికి సుముఖంగా లేని విషయం వాస్తవం. అందుకు నేను ఇదివరకు చిన్నప్పుడు ఎల్ఎంపి అని 3 సంవత్సరాల మెడికల్ కోర్సు ఉండేది. దీనిని రద్దు చేశారు. ఇటువంటి ఏజెన్సీ ఏరియాలలో పనిచేయడానికి, జిల్లాను యూనిట్‌గా తీసుకుని ఆ కోర్సును ప్రవేశపెడతారా ? ఏజెన్సీ ఏరియాలలో పనిచేయాలి కాబట్టి తప్పకుండా వస్తారు. నాకున్న 20 పిహెచ్‌సి లలో 2 డాక్టర్లు మాత్రమే ఉన్నారు. మీరు ఎంక్వయిరీ చేయించండి. దయచేసి ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకుంటే ఈ సమస్య ఉత్పన్నం కాదు. వీరు కాంపోండర్స్ కంటే ఎక్కువ, డాక్టర్ల కంటే తక్కువ, సర్జరీ చేయలేరు. కానీ ఇనీషియల్ ఎయిడ్ ఇస్తారు. నకిలీ వైద్యులు ఎక్కువ అవుతున్న ఈ తరుణంలో ఇటువంటి దానిని పరిశీలించుతారా ?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, మీద్వారా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారిని అడుగుతున్నాను . రాష్ట్రంలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాలలో ఉన్న పిహెచ్‌సి లు ఎన్ని ? అందులో ఎంతమంది డాక్టరు పోస్టులు ఖాళీగా వున్నాయంటే 60 మందని అన్నారు . అక్కడి డాక్టర్లు ట్రాన్స్‌ఫర్ అయి వెళ్లిపోయిన తరువాత తిరిగి ఆ పోస్టులు భర్తీచేయడంలో జాప్యం జరుగుతున్నది . ఖమ్మం జిల్లా భద్రాచలం ఏరియా హాస్పిటల్స్‌లో గానీ, వైద్యవిధాన పరిషత్ హాస్పిటల్లో గానీ వేలాదిమంది గిరిజనులు వైద్యం కోసం వస్తున్నారు . అక్కడ ఒక ఎండి పోస్టు, కంటి డాక్టరు పోస్టు ఖాళీగా ఉంది .

శ్రీమతి హైమవతీ దేవి, శోభా: అధ్యక్షా, గిరిజన ఏరియాలలో, మండల ఆసుపత్రుల భవనాలు కట్టించారు . మా పాడేరు ఐటిడిఏ ప్రాంతంలో ఉన్న సుమారు 11 మండలాల్లో చాలా పిహెచ్‌సి లు ఉన్నాయి . అరకువ్యాలీలో మంచి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉంది . డెంటల్‌కు సంబంధించి మంచి ఎక్విప్‌మెంటు కూడా ఉంది . కానీ స్పెషలిస్ట్‌లు లేక చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది . ప్రభుత్వం కంట్రాక్టు బేసిస్ మీద ఇచ్చినా గిరిజన ప్రాంతం కావడం వలన డాక్టర్లు ముందుకు రావరడంలేదు . ఏదయినా యాక్సిడెంట్‌గాని, సీరియస్ కేసుగానీ వస్తే సరైన డాక్టర్లు లేక కిజిహెచ్‌కి రిఫర్ చేయడం జరుగుతోంది . అక్కడనుండి 120 కిలోమీటర్లు తీసుకుని వచ్చేపుటికి పేషెంటు ప్రమాదకర పరిస్థితిలో పడుతున్నాడు . ముఖ్యంగా అరుకు, అనంతగిరి, పాడేరు పిహెచ్‌సిలలో 8 మంది డాక్టర్లకు గాను ప్రస్తుతం ముగ్గురు ఉన్నారు . మిగతా హాస్పిటల్స్‌లో మెడిసిన్స్, సిబ్బంది ఉన్నా డాక్టర్లు లేక ఇబ్బందికరంగా ఉంది . అక్కడ ప్రైవేటు హాస్పిటల్స్ ఉండడానికి కూడా అవకాశం లేదు . కాబట్టి ప్రభుత్వం ఏజెన్సీప్రాంతాల పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించి డాక్టరుపోస్టు లు త్వరగా భర్తీ చెయాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను . ఎస్ కోట నా నియోజకవర్గం అరకువ్యాలీలో డెప్యుటి సివిల్ సర్జన్‌పోస్టు ఖాళీగా ఉంది కాబట్టి వెంటనే ఫిలప్ చెయాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను .

శ్రీ ఎన్ దివాకర్ రావు : అధ్యక్షా, ఏజెన్సీ ప్రభుత్వ హాస్పిటల్స్‌లో డార్టర్లు లేరని గతంలో శాసనసభలో చర్చకు వచ్చింది . ఈ మధ్య ముఖ్యమంత్రిగారు మంచిర్యాలకు వచ్చి హాస్పిటల్ ఓపెన్ చేయడం జరిగింది . మంచిర్యాల నుండి ఎంతో మంది డాక్టర్లను డెప్యూటేషన్‌పై పంపడం వలన చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది . దీనిని దృష్టిలో పెట్టుకుని మంత్రిగారు ఏజెన్సీ ప్రాంతాలలో డాక్టరు పోస్టులు వెంటనే భర్తీచేయాలి . డెప్యూటేషన్ తక్షణమే క్యాన్సిల్ చేయాలని కోరుతున్నాను .

శ్రీ ఆర్ పి భాంజదేవ్ (సాలూరు): అధ్యక్షా, ఎన్నో లక్షలు ఖర్చుచేసి ఏజెన్సీ ప్రాంతాలలో హాస్పిటల్స్ కట్టారు . గత రెండు సంవత్సరాల నుండి కౌన్సిలింగ్ పద్ధతి పెట్టడం వలన బదిలీ అయినవారు జాయిన్ కావడంలేదు . డాక్టర్లు వారి పోస్టింగ్ కు దగ్గరగా ఉన్న పట్టణప్రాంతాలలో ఉండడం వలన సకాలంలో గిరిజనులకు వైద్య సదుపాయం అందడంలేదు . కాబట్టి ఖాళీగావున్న డాక్టరు పోస్టులు వెంటనే భర్తీచేయడమే కాకుండా డాక్టర్లు కూడా హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో ఉండేవిధంగా తగుచర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . గిరిజన ప్రాంతాలలో పిహెచ్‌సిలలో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడం వలన ఇబ్బంది కలుగుతున్నది . ఎమర్జెన్సీ కేసులలో ఇమీడియట్‌గా జిల్లా హాస్పిటల్ విశాఖకు తరలించాలంటే చాలా ఇబ్బంది అవుతోంది కాబట్టి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను .
ఉ.9.30

డా. ఎన్.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, బూర్గుంపహాడ్ పి.హెచ్.సి.లో డాక్టర్లు లేరని చెప్పారు. వెంటనే, అవసరం అనిపిస్తే, కాంట్రాక్ట్ పద్ధతిపై డాక్టర్లను నియమిస్తాము. గిరిజన ప్రాంతాలలోను, మిగిలిన

ప్రాంతాలలోనూ, అన్ని వేకెన్సీలలో రెండు నెలల్లో రిక్రూట్‌మెంట్లు చేపడతాము. అలాగే, విజయరామరాజుగారు మాట్లాడుతూ ఎల్.ఎం.పి. డాక్టర్లను నియమించమని చెప్పారు. పూర్వ కాలంలో మద్రాస్ రాష్ట్రంలో అవి వుండేవి, ఆ తరువాత వాటిని డిస్‌కన్‌టిన్యూ చేసారు. మనకు ఎం.బి.బి.ఎస్. డాక్టర్లు బాగా అవైలబుల్‌గా వున్నారు. ముఖ్యంగా ట్రైబల్ వెల్ఫేర్ సర్వీసెస్‌లో బాగా పనిచేయడం జరిగింది, 253 డాక్టర్ పోస్ట్‌లను క్రియేట్ చేయడం జరిగింది. 61 మంది డాక్టర్లను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము. వేరే డాక్టర్లు వచ్చి రిపోర్ట్ చేసే వరకు వీరిని రిలీవ్ చేయవద్దని డి.ఎం.అండ్ హెచ్.ఒ.లకు ఆర్డర్స్ కూడా ఇచ్చాము. అందుచేత మీరు చెప్పే వేకెన్సీలు ఏమీ లేవు.

విజయ నగరంలో 6 వేకెన్సీలు, శ్రీకాకుళంలో 1 వేకెన్సీ, విశాఖపట్నంలో 12 వేకెన్సీలు – ఈ విధంగా వున్నాయి. అన్ని వేకెన్సీలను ఫిలప్ చేయడం జరుగుతోంది. అలాగే రాజయ్య గారు అడిగారు. వారు చెప్పినట్లుగా 61 మంది డాక్టర్లనే కాదు, 253 మంది డాక్టర్లను ట్రైబల్ ఏరియాలో వేయడం జరిగింది. శోభ హైమావతి గారు స్పెషలిస్ట్ డెంటిస్ట్ డాక్టర్లు లేరని అన్నారు, రిక్రూట్‌మెంట్ ద్వారా కాని, కాంట్రాక్ట్ ద్వారా కాని వారిని రిక్రూట్ చేస్తాము. గిరిజన ప్రాంతాలలో ఇబ్బందులు వున్నాయి, వైజాగ్ పోవలసి వస్తోందని చెప్పారు. అందుకోసం చాలా చక్కటి హాస్పిటల్స్‌ను గిరిజన ప్రాంతాలలో నిర్మించుకోవడం జరిగింది. అక్కడ ఎక్విప్‌మెంట్, మంచి మెడిసిన్స్ కూడా సరఫరా చేయడం జరిగింది. డాక్టర్లను, పారా మెడికల్ సిబ్బందిని, డెప్యూటీ సివిల్ సర్జన్స్‌ను కూడా నియమిస్తాము.

దివాకర రావు గారు అడిగిన దానికి వేకెన్సీలు ఫిలప్ చేయడం జరుగుతోంది. భంజ్‌దేవ్ గారు హెడ్‌క్వార్టర్స్‌లో డాక్టర్లు వుండడం లేదని అన్నారు. హెడ్‌క్వార్టర్స్‌లో కొంతమంది డాక్టర్లు వుండడం లేదు, నిన్ననే నేను డి.ఎం. అండ్ హెచ్.ఒ.లతో రెవ్యూ చేసాను. కంపల్సరీ డాక్టర్లు హెడ్‌క్వార్టర్స్‌లో వుండే విధంగా చూడమని చెప్పాము. డిస్ట్రిక్ట్ లెవెల్‌లో 6 మంది ఆఫీసర్లు వుంటారు. వారు ఖచ్చితంగా జిల్లాలో తిరిగి డాక్టర్లు హెడ్‌క్వార్టర్స్‌లో వుండే విధంగా చూస్తారు, వారికి కూడా ఆ మేరకు ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఇక అంబులెన్స్ గురించి అడిగారు, కొన్ని ప్రాంతాలలో ఇవ్వడం జరిగింది, మిగిలినవి పరిశీలిస్తాము.

## చింతకాని, కొంజెర్ల మండలాలలోగల పి.హెచ్.సి.లలో పడకల ఏర్పాటు

ప్రశ్న నెం . 121(4119)

Sri Younis Sultan: Will the Minister for Health, Medical and Family Welfare be pleased to state:

a) Whether there is any proposal with the Government to provide Beds in Primary Health Centres; and
b) If so, the reasons for not providing beds in Primary Health Centres Chitakani Mandal and Konjerla Mandal in Khammam district?

**Dr. N.JANARDHAN REDDY:**

a) Yes Sir. For all the newly constructed Primary Health Centres, four beds are provided.
b) In the old Primary Health Centres, there was no provision for beds.

SRI YOUNIS SULTAN: Madam Speaker, there are no PHCs in several mandals in the State. This is contrary to the policy of the Government under APERP programme that each mandal should have Primary Health Centre. In my own Constituency, two mandals viz., Rural Mandal and Urban Mandal don't have PHCs. The Hon'ble Minister is saying that four beds were provided. In Chinkani mandal 3240 family planning operations were conducted. However, ladies are on the corridors - literally on the floor. Though the Government is talking about promotion of family planning, this is the pathetic condition. The Government can plan for additional rooms for housing PHCs in Konjerla. The patients are asked to bring their own cots. The Government should plan for a programme of having additional infrastructure.

డా.ఎన్.జనార్ధన రెడ్డి : ఈ రాష్ట్రంలో ప్రైమరీ హెల్త్ కేర్ కోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నాము. మనకు 1386 పి.హెచ్.సి.లు వున్నాయి. అన్ని మండలాలలో పి.హెచ్.సి. లు వుండే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోంది. చినకాని మండలంలో కొత్తగా హాస్పిటల్ కట్టాము. కొంజెర్లలో పాత హాస్పిటల్ వుంది. అందులో టెంపరరీ బెడ్స్ వున్నాయి. ఇది ఖమ్మంకు 12 కి.మీ. దూరంలో వుంది. అవసరమైతే అక్కడ, మీరు చెప్పినట్లుగా ఓన్ కాట్స్ తెచ్చుకునే విధంగా కాకుండా, టెంపరరీ బెడ్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాము.

## గోవిందంపల్లి వద్ద ఎత్తిపోతల పథకం

ప్రశ్న నెం.122(3809-ఎన్)

సర్వశ్రీ పి.బ్రహ్మయ్య(రాజంపేట), ఎస్.ఎ.ఖలీల్ భాషా(కడప) - గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. గోవిందంపల్లి ఒంటిమిట్టల వద్ద గల ఎత్తిపోతల సాగునీటి పథకాలకు సంబంధించిన ప్రతిపాదనలను అవసరమైన చర్యను చేపట్టడం కోసం నాబార్డ్‌కు పంపడం జరిగిందా?

ఆ. అయితే, ప్రస్తుతం అది ఏ దిశలో వుంది?

ఇ. ఈ పథకాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారు?

**చిన్న తరహా సాగునీరు, భూగర్భ జల శాఖ మంత్రి (శ్రీ కె.ఇ.ప్రభాకర్)**

అ. ఆర్.ఐ.డి.ఎఫ్.5 క్రింద గోవిందం పల్లి ఎత్తిపోతల సాగు నీటి పథకాన్ని 'నాబార్డ్' కు పంపడ ం జరిగింది. ఒంటిమిట్ట విషయంలో అట్టి ప్రతిపదనలు ఏవీ నాబార్డ్‌కు పంపలేదు.

ఆ. 'నాబార్డ్' గోవిందంపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకం ప్రాజెక్ట్ వివరాలను అధ్యయనం చేసిన మీదట 'నాబార్డ్' ఆర్థిక సహాయానికి సాంకేతికపరంగా సాధ్యపడదని తెలియజేసింది. 7-9-2000 తేదీన నెం.733-ఎల్ శాసన సభ ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ ప్రతిపాదనలను పునఃపరిశీలించడమవుతుందని హామీ ఇవ్వడమైంది. ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ఇంజనీర్లు ఈ ప్రతిపాదనలను పునఃపరిశీలించి, సాంకేతకపరంగా సాధ్య పడదని తెలియజేసారు.

ఇ. (ఎ) గోవిందంపల్లి ఎత్తిపోతల సాగునీటి పథకం విషయంలో ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(బి) ఒంటిమిట్ట ఎత్తిపోతల సాగునీటి పథకం విషయంలో, ప్రణాళికా నిధుల క్రింద దీనిని త్వరలోనే పూర్తి చేయాలని ప్రతిపాదించడమైంది.

శ్రీ పి.బ్రహ్మయ్య : మేడమ్ స్పీకర్, నాకు రెండు నిమిషాలు అదనంగా టైమ్ ఇవ్వాలి. ఈ సెషన్‌లో నేను ఫస్ట్ టైమ్ మాట్లాడుతున్నాను. ఈ ప్రశ్నలో పొరపాటు వుంది కాబట్టి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కడప జిల్లాలో, గోవిందంపల్లి అతి దుర్భిక్ష మైన డార్క్ ఏరియా. అక్కడ 14 పల్లెల్లో నిత్య వృత్తి నిమ్మ చెట్లు పెంచుకోవడం, హార్టీ కల్చర్‌ను పోషించుకోవడం. 24,000 చెట్లు గత సంవత్సరం జూన్, జూలైలలో నీరు లేక చచ్చిపోయాయి. ప్రభుత్వం నష్టపరిహారం కూడా ఇచ్చింది. ఈ పథకాన్ని నాబార్డ్‌కు పంపించారని గౌరవ మంత్రిగారు చెప్పారు. దీనిని పునఃపరిశీలించి గత అసెంబ్లీలో 7-9-2000 తేదీన మళ్లీ ఎ.పి.ఎస్.ఐ.డి.సి. కు పంపించి ఇన్‌స్పెక్షన్ చేసి, రిపోర్ట్స్ సబ్మిట్ చేయమని గౌరవ మంత్రిగారు చెప్పారు. నేను ఆ రోజు చెప్పాను. ఎ.పి.ఎస్.ఐ.డి.సి. వారు 7-9-2000 నుంచి ఆ ప్రదేశానికి వచ్చి సాంకేతికంగా ఇన్‌స్పెక్షన్ చేసిన ఎటువంటి దాఖలాలూ లేవు.

రెండో విషయం, ఆ కార్పొరేషన్ కొంత అసంతృప్తిగా వుండడం వల్ల నేను పోలేదు, వారు ఇన్‌స్పెక్షన్ చేయలేదు. మైనర్ ఇరిగేషన్ ద్వారా ఇరిగేషన్ చేయడం కోసం మంత్రిగారు ప్రపోజల్స్ పంపించారు. గ్రౌండ్ వాటర్ వారు కూడా ఇన్‌వెస్టిగేషన్‌ను గత నెలలో మొదలు పెట్టారు. నేను మీ ద్వారా అడిగేది, ఇటువంటి దుర్భిక్ష ప్రాంతమైన డార్క్ ఏరియాలో 780 బోర్లు డ్రై అయిపోయాయి, రు.3.00 లక్షలు డ్రింకింగ్ వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్‌కు ఇచ్చిన సందర్భాలు వున్నాయి. ఇది తీవ్రమైన సమస్య. అక్కడ రైతులు ఇరిగేషన్ అధికారులకు సజెస్ట్ చేసారు. చక్రాళ్ల మడుగు అనే ప్రాంతంలో ఇన్‌వెస్టిగేషన్ చేసి, వయబిలిటీస్ చూసి, అక్కడ గవర్నమెంట్ పరిశీలించి, రైతులను ఆదుకోవాలని అడుగుతున్నారు. 9 నుంచి 12వ జన్మభూమి వరకు 14 గ్రామాల వారు ఆర్.డి.ఒ. సమక్షంలో పీపుల్స్ కంట్రిబ్యూషన్ క్రింద, వారి పరిస్థితి బాగోకపోయినా, రు.50.00 లక్షలు డి.డి. ద్వారా ఇస్తామని ముందుకు వస్తున్నారంటే మంత్రిగారు అర్థం చేసుకోవాలి. ఈ రిపోర్ట్‌ను మైనర్ ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ ద్వారా ఖచ్చితమైన రిపోర్ట్‌ను తెప్పించుకుని రైతులకు కావలసిన ఏర్పాటు చేయాలి.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ : అధ్యక్షా, గోవిందంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, ఇంతకు ముందు చెప్పినట్లుగా పునఃపరిశీలించి సాధ్యమవుతుందా అనేది చూడడం జరిగింది. నాబార్డ్ వారు దానిని పునఃపరిశీలించిన తరువాత ఇది సాధ్య పడదని రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. నవంబరు మొదటి వారంలో సామాన్యంగా ఆ నదిలో నీరు వుంటుంది. ఎ.పి.ఎస్.ఐ.డి.సి. వారు, నాబార్డ్ వారు వెళ్లినప్పుడు అక్కడ నీరు లేదు. 16 బావులు త్రవ్వి, ఇన్‌ఫిల్‌ట్రేషన్ బావులు త్రవ్వి, దాదాపు 7 స్క్వేర్ కిలోమీటర్లు త్రవ్వాలని ప్రపోజల్స్ పంపించడం జరిగింది.

ఉ.9.40

ఇది పునఃపరిశీలించిన తరువాత వారి రిపోర్ట్‌లో ఇది సాధ్యపడదని నాబార్డ్ చెప్పడం జరిగింది. కాబట్టి గౌరవసభ్యులకు తెలిపేదేమంటే క్రితంసారి ఇదే అసెంబ్లీలో ప్రశ్న వేసినప్పుడు పునఃపరిశీలిస్తామని హామీ ఇచ్చాము. పునఃపరిశీలన జరిగింది. ఇప్పుడు అది సాధ్యపడదని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్యః అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది మైనర్ ఇరిగేషన్ సోర్స్‌గా మారింది. రివర్‌లో కాదు. 7 స్క్వేర్ కి.మీ. చక్రాల మడుగు ద్వారా ఇన్వెస్టిగేషన్ చేయమనండి, అందులో నీరు ఉంటుంది. మంత్రిగారు చెప్పడం ఏమంటే.....

శ్రీ కె.ఇ. ప్రభాకర్ః నదిలో నుండి కాకుండా వేరే సోర్స్ ఉందంటున్నారు. అధికారులను పంపించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MADAM SPEAKER: Question No.123 (3840) is postponed at the request of the Member.

## 16వ విడత జన్మభూమి కార్యక్రమంలో బి.సి.లకు ప్రాధాన్యం

ప్రశ్న నెంః 124 ( 4496)

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి, శ్రీ బి. గోవర్ధన్(ఆర్మూర్) – గౌరవనీయులైన ఆర్థికశాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. వెనుకబడిన తరగతులవారికి ప్రాధాన్యతనిస్తూ ఇటీవలి 16వ విడత జన్మభూమి కార్యక్రమం పూర్తయిన మాట వాస్తవమేనా?
ఆ. అయితే, జన్మభూమి కార్యక్రమంలో వెనుకబడిన తరగతులవారికి ఇచ్చిన సహాయం మొత్తం ఎంత?

**ఆర్థిక, ప్రణాళిక, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి :(శ్రీ వై. రామకృష్ణుడు)**

అ. అవునండి
ఆ.16వ విడత జన్మభూమి కార్యక్రమంలో జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎస్‌బిసిఎఫ్‌డిసి) నిధుల నుండి రూ.585.30 లక్షల మొత్తంతో 17,807 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందించడమయింది

SRI K.R.SURESH REDDY: Madam Speaker, when it comes to Janma Bhoom, every thing is standstill. జన్మభూమి వస్తే, ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫోకస్ దాని మీద ఇస్తుంది. జన్మభూమి ద్వారా రాష్ట్రంలోని పేదరికాన్ని నిర్మూలించడం ఒక ఆదర్శవంతమయిన కార్యక్రమము. గత రెండు, మూడు సంవత్సరాల నుండి పబ్లిసిటీ చేస్తున్నారు. ఈ మధ్యనే 16వ విడత జన్మభూమి కార్యక్రమంలో ప్రత్యేకంగా వెనకబడిన తరగతుల వారి సంక్షేమం కోసం కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి యెక్క జన్మభూమి కార్యక్రమంలో మొదలు వినిపిస్తూ ఈ సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజల కోసం ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెబుతూ, ఇందులో ఎస్.సిలకు సంబంధించి ముందడుగు, ఎస్.టిలకు సంబంధించి చైతన్యం,

బి.సిలకు సంబంధించి ఆదరణ, మైనారిటీలకు సంబంధించి రోష్నీ పథకం ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి సందేశ పత్రాలు ఈ కార్యక్రమంలో చదువుతూ, అనేకమయిన స్లయిడ్స్ ప్రాజెక్ట్ చేస్తూ పోస్టర్స్ ఏర్పాటు చేస్తూ, టోపీలు తొడిగిస్తూ చివరకు అది జరిగింది. 16వ జన్మభూమిలో మొత్తానికి మండలానికి 16 మంది బి.సిలకు అది కూడా కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న సహాయాన్ని అందించామని ఎంతో గర్వంగా చెబుతున్నారు. ముఖ్యంగా, ఈనాడు ఈ అందించిన కార్యక్రమం కూడా ఎన్‌బిసిఎఫ్‌డిసి క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి నేషనల్ బాక్‌వర్డ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన కార్యక్రమం కూడా ఈ రాష్ట్రంలో అన్ని మండలాలలో కవర్ చేసామనే మాట వాస్తవం కాదు. అన్ని మండలాలు కవర్ కాలేదు. చాలా సెలెక్టివ్‌గా ఏదో కొందరికి ఇచ్చిన మాట వాస్తవమా? రెండవది, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రోజూ జన్మభూమిలో, బయట మేము వెనకబడిన తరగతుల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేస్తామని అంటున్నారు....

(బెల్)

మేడమ్ నన్ను ఎలాబరేట్‌గా చెప్పనివ్వండి. ప్రశ్నకే వస్తున్నాను. ఏ విధంగా పని చేసింది అనేది చెబుతున్నాను 16వ విడత జన్మభూమిలో మండలానికి యావరేజ్‌గా 16 మంది లబ్ధిపొందారు. రాష్ట్రప్రభుత్వం 16 మందికిగాను ఈ జన్మభూమిలోఎంత ఖర్చు పెట్టారుఅనేది చెప్పమనండి. ఈనాడు బి.సి సంక్షేమానికి సంబంధించి అనేక విభాగాలు ఉన్నాయి. ఉదాహరణకు ఇప్పుడు ఈ పోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్స్ అన్నారు. జన్మభూమిలో బాగా చెప్పారు. విద్యార్థులను ముందుకురండి, సహాయం పొందుతారని అన్నారు. ఈ విద్యార్థులకు పోయిన సంవత్సరానికి ఈ స్కాలర్‌షిప్స్......

మేడమ్ స్పీకర్ః చాలా టైమ్ అవుతోంది, మినిస్టర్ ఫర్ ఫైనాన్స్ చెబుతారు....

( అంతరాయం )

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డిః జన్మభూమిలో చెప్పారు. ఈ విధంగా జన్మభూమిలో...

( అంతరాయం )

I am not deviating. What the Government had stated in Janma Bhoomi programme, I am just reiterating here through you to the Government. వారు చెప్పింది చేయలేరు, ఎలా చేయలేరో చెబుతున్నాను. అందుకే ఉదాహరణ చెబుతున్నాను. పోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్స్ బి.సి విద్యార్థులకు ఇస్తామన్నారు పోయిన సంవత్సరం. ఈ సంవత్సరం చూస్తే, బడ్జెట్ అలొకేషన్‌లో షుమారు రు.10 కోట్లు తగ్గించారు. ఇక రెండవది ఆదరణ చూసినట్లయితే...

మేడమ్ స్పీకర్ః మీరు జన్మభూమి గురించి ప్రశ్న వేసి పోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్ గురించి ఫైనాన్స్ మినిస్టర్‌ని చెప్పమంటే వారేమి చెబుతారు? ఇది పాజిబులా? అది బి.సి వెల్ఫేర్ మినిస్టర్ చెబుతారు....

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డిః నేను అడిగిన ప్రశ్న చూడమనండి. మొదటి ప్రశ్నకు వారు అవునని జవాబు చెప్పారు. My question is whether it is a fact that the 16th round of Janmabhoomi has been completed with the emphasis of Backward classes. I have clearly laid emphasis about Backward classes.

మేడమ్ స్పీకర్ః మీరు స్కాలర్‌షిప్స్ గురించి అడుగుతున్నారు. ..

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః వీరుజన్మభూమిలో ఇస్తున్నామని అన్నారు. నేను స్పెసిఫక్‌గా అడుగుతున్నాను. డీవియేట్ కావడం లేదు...

మేడమ్ స్పీకర్ః మీరు ఇంకొక ఫార్మ్‌లోవస్తే దానిని అలా చేస్తాను...

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డిః వారు జన్మభూమిలో చెప్పిందే చెబుతున్నాను... నేను ఇంకా పూర్తి చేయలేదు. అలాగే ఆదరణ పథకం గురించి మొన్న జరిగిన జన్మభూమిలో ముఖ్యమంత్రి సందేశంలో ప్రత్యేకంగా చెప్పారు. ఎన్నికల సంధర్భంలో రు.95 కోట్లు ఆ రోజు ఖర్చు పెట్టిన ఆదరణ కార్యక్రమం ఈనాడు ఏమయింది? క్రితం జరిగిన జన్మభూమిలో పేద, వెనకబడిన తరగతులకు పనిముట్లు ఇచ్చారా? ఆపడానికి కారణం ఏమిటి? ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు....

( అంతరాయం )

SRI Y. RAMAKRISHNUDU: Even according to the Member, Janma Bhoomi is a big issue. It needs elaborate discussion, ie., for discussion on every thing. కాకపోతే మనకిది క్వశ్చన్ అవర్. క్వశ్చన్ అవర్‌లో ఒక సిస్టం అడాప్ట్ చేయకపోతే ప్రతిరోజు క్వశ్చన్ అవర్‌పోతే, మనకు అజెండా మూలపడే పరిస్థితి ఉంది. దానికి కన్‌ఫైన్ అవ్వాలి. వారికి జన్మభూమి మీద ఇష్టం ఉంటే మాట్లాడమనండి. 16వ జన్మభూమి 10 రోజుల కార్యక్రమం. దానికి బి.సి కార్పొరేషన్ నుండి లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందించడమయింది. అంతకన్నా ఎక్కువ జవాబు ఈ ప్రశ్నకు సంబంధించి లేదు. ప్రభుత్వం అన్ని వీకర్ సెక్షన్స్‌కి 16వ జన్మభూమిలో చేయడం జరిగింది. ఎస్.సి, ఎస్.టి, మైనారిటి, వుమెన్ అందరికి అన్ని రకాల బెనిఫిట్స్ అందచేశాము. 10 రోజులలో అన్నీ చేయడం జరిగింది. వారు వేరే విషయాలు అడిగారు. అందుకు సెపరేట్ క్వశ్చన్ వేస్తే మాకు అబ్జక్షన్ లేదు...

( అంతరాయం )

ఉ.9.50

MADAM SPEAKER: You please come in another form.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి:- అధ్యక్షా, మంత్రి గారి స్టేట్‌మెంట్, రిప్లయి కాంట్రాడిక్టరీగా ఉన్నా యి. మేము వేరే ఫామ్‌లో రావాల్సిన అవసరం లేదు. వీరు శాసనసభలో సమాధానం క్లియర్‌గా చెప్పడానికి సాహసించరు. బయట అనేక విధాలుగా మాటలు చెపుతుంటారు. ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారు. మంత్రి గారు సమాధానం చెపుతూ, 16వ విడత జన్మభూమి బలహీన వర్గాలకు సంబంధించిందనే మాట చెప్పారు. దీంట్లో ఎస్.సి.ఎస్.టి. బి.సి. ల వారు ఉన్నారు. వీరందరికీ అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించామని చెప్పారు. వారి జవాబులో కేవలం బి.సి. లకు సంబంధించిందనీ, అది సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ ఇచ్చామని వారు జవాబులో చెప్పారు. సభని ఈ విధంగా తప్పుదోవ పట్టిస్తున్నారు. వీకర్ సెక్షన్స్‌కి సంబంధించిన జన్మభూమి కార్యక్రమాన్ని మునిసిపలు ఏరియాలో జరపలేదు. దానికి కారణాలేమిటి ?

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, వారు రూల్స్‌కి, సాంప్రదాయాలకు కట్టుబడి ఉండరు. రూల్స్‌ని, సాంప్రదాయాలను ప్రక్కన పెడతారు. వారు ఊరికే ప్రొలాంగ్ చేస్తూ ఉంటారు. The Government has no objection to answer in regard to Janmabhoomi. మీరు సింగల్ సప్లమెంటరీని అలా చేశారు. నేను రెండసింగల్ సప్లిమెంటరీలకు సమాధానం చెప్పడం

జరిగింది. 16వ విడత జన్మభూమి వీకర్ సెక్షన్స్‌కి సంబంధించింది. మీరు వేసిన క్వశ్చన్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి సంబంధించింది. బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి రూ.5కోట్ల85 లక్షల రూపాయల వరకు నేను ఆన్సర్ చెప్పాను. అదీ పది రోజులలో మాత్రమే. 17వేల పైచిలుకు బెనిఫిట్ ఇచ్చారని చెప్పాను. ఇంతకంటే వైడ్‌గా ఆన్సర్ రాదు. మీరు పర్మిషన్ ఇస్తే, వేరే ఫామ్‌లో వస్తే I have no objection to answer. But, let us follow the rules.

MADAM SPEAKER: Please come in another form.

( INTERRUPTIONS)

సింగిల్ సప్లిమెంటరీస్‌లో మీ ఇష్టారాజ్యంగా చేస్తే ఎట్లా? Please resume your seats. ఉ.9.30ని.ల తరువాత సింగిల్ సప్లిమెంటరీలే అలా చేస్తానని చేశాను.

SRI Y.RAMAKRISHNUDU: Madam speaker it is not correct. వారు హౌజ్‌ని హైజాక్ చేసి, బిజినెస్ నడుపుకొందామని అనుకొంటే we are not prepared to it. మీరు పోస్ట్‌పోన్ చేయండి. కావాలంటే నేను సమాధానం చెపుతాను. క్వశ్చన్ అవర్‌లోనే మీకు అన్ని వివరాలు కావాలంటే ఎట్లా ? మిగతా క్వశ్చన్స్, బిజినెస అక్కరలేదా ? I am ready to answer anything. But, they are not supposed to hijack the House every day. I request Dr. M.V. Mysoora Reddy to ask his party Members to resume their seats. This House belongs to everybody.

MADAM SPEAKER : I will postpone this question. మీరు డీటెల్డ్‌గా డిస్కషన్ చేయరా ? మీరు దేనికీ ఒప్పుకోకపోతే ఎట్లా? ఈ పద్ధతి మంచిది కాదు. Please go and resume your seats.

(INTERRUPTIONS)

SRI D. SRINIVAS (Nizamabad): Madam Speaker, I am the Deputy Leader of the Congress Legislature Party. In the absence of our Floor Leader, I am asking you to please permit me. Madam Speaker, you are ignoring the leader of weaker sections.

MADAM SPEAKER: Let him ask.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం కూడా వారి కన్వీనియన్స్ ప్రకారంగా మేము వేసిన ప్రశ్నలకు జవాబు ఇప్పిస్తే మాకు అన్యాయం జరుగుతోంది. I am very specific about my questions. 16వ విడత జన్మభూమి కండక్ట్ చేయడానికిఎంత ఖర్చు అయింది ? అంటే దానికి జవాబు చెప్పలేదు. 16వ విడత జన్మభూమి వీకర్ సెక్షన్స్‌కి సంబంధించిందని ప్రచారం చేశారు. వీకర్ సెక్షన్స్‌కి సంబంధించిన కార్యక్రమామని చెప్పారు. కానీ చేయలేదన్న మాట వాస్తవమంటే దానికి సమాధానం రాలేదు. ఈ 16వ విడత జన్మభూమిలో వచ్చిన పిటీషన్స్‌పై ఏమి యాక్షన్ తీసుకొన్నారంటే, దానికి సమాధానం రాలేదు. ఇవన్నీ ప్రశ్నలను స్పెసిఫిక్‌గా అడుగుతుంటే క్వశ్చన్ అవర్‌ని హైజాక్ చేస్తున్నారని మంత్రి గారు చెప్పడం It is very uncharitable.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, క్వశ్చన్ వేశారు. క్వశ్చన్, జవాబు ఆ డీటేల్స్‌లోకి వెళ్లడం లేదు. ఎందుకంటే you have said to come in another form so that you could permit us. Therefore, I don't want to go into the details. But, what I would like to bring to your kind notice is that in the absence of our Leader, as in the capacity of the Deputy Leader, when a question pertains to weaker sections....

మేడమ్ స్పీకర్ :- శ్రీనివాస్ గారు సింగల్ సప్లిమెంటరీస్ అన్న తరువాత, మీ లీడర్ లేడు కాబట్టి డెప్యూటీ లీడర్ గా మీకు అవకాశం ఇవ్వాలంటే ఎట్లాండి.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, మీరు లీడర్‌కి అవకాశం ఇవ్వరా? మీరు లెజిస్లేటీవ్ అఫైర్స్ మంత్రి గార్కి అవకాశం ఇవ్వడర లేదా? అదే విధంగా మా సూచనలను తీసుకోవాలి కదా. Don't I have right? Because, this subject needs indepth study and a detailed discussion. Therefore, atleast next working day కైనా తీసుకోండి.

MADAM SPEAKER: I will call all the Floor Leaders to my chambers on this issue.

SRI D.SRINIVAS: Let the Government be prepared with all the necessary information by that time. 16వ విడత జన్మభూమి వీకర్ సెక్షన్స్‌కి సంబంధించింది. దీంట్లో వచ్చిన పిటీషన్స్‌పై ఎన్ని అటెండైనారో, ఎన్ని పరిష్కరించారో చెప్పాలి. ప్రతిసారి లెజిస్లేటీవ్ అఫైర్స్ మంత్రి గారు చాలా అఫెన్సీవ్‌గా మాట్లాడుతున్నారు. ఇది మంచి ధోరణి కాదు. లెజిస్లేటీవ్ అఫైర్స్ మంత్రి గారు అకమడేటీవ్‌గా ఉండాలి. వీరు టూమచ్‌గా అపోజిషన్ పార్టీలను దబాయిస్తున్నారు. అది మంచిది కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, నేను దబాయించడం లేదు. మనకు బి.ఎ.సి. కమిట ఉంది. రూల్స్ బుక్ ఉంది. గైడ్‌లైన్స్, పార్లమెంటరీ సాంప్రదాయాలు, కౌల్ అండ్ షక్దర్ పుస్తకాలు ఉన్నాయి. మనం నిర్ణయాలు తీసుకొని క్వశ్చన్ అవర్ నిమిత్తం ఒక గంట కేటాయించుకొన్నాము. అపోజిషన్ లీడర్స్ రిక్వెస్ట్‌పైన మరో గంట సమయం మిగిలిన ప్రశ్నలకు సింగిల్ సప్లిమెంటరీతో తీసుకోవాలని నిర్ణయించాము. అవి కూడా పది గంటలకల్లా పూర్తి కావాలి. ఆ తరువాత రూల్ 74, జీరో అవర్, 304 తదితరాలు రావాలి. అవి రాకుండా మనం చేస్తున్నాము. గత నాలుగు రోజుల నుంచి ఏరకమైన పరిస్థితికి వస్తున్నామో మీరే చూస్తున్నారు. మన కున్న సాంప్రదాయాలను, బుక్స్‌ని ప్రక్కన పెట్టుకొందాము. హౌజ్‌ని ఏవిధంగా నడుపుకొంటే బాగుంటుందో వివరిస్తూ కాంగ్రెస్ వారిని ఒక పుస్తకం వ్రాయమనండి ఆ విధంగానే నడుపుకొందాము. ఈ విధంగా చేయడం పద్ధతి కాదు. మీరు సింగిల్ సప్లిమెంటరీ అన్నారు. దీంట్లో ప్రశ్న ఏమి ఉంది?
ఉ. 10.00

మీరు ఎలవ్ చేస్తే నేను ఆన్సర్ చెబుతాను. పోస్ట్‌పోన్ చేసుకునే సంప్రదాయం, వేరే రూపంలో వచ్చే సాంప్రదాయం, లేదా వేరే రూల్ కింద వచ్చే సంప్రదాయం ఇంకా ఇతర సాంప్రదాయాలు చాలా వున్నాయి. ఆ విధంగా వస్తే ఇద్దాము. We have no objection to answer. I also want to make it clear that we are not hiding anything. This Government is open and transparent right from the very beginning. The Government is ready to discuss that subject and we will reply what we have done. But, I request the Opposition Party Members not to stall the proceedings on and off.

(అంతరాయం)

MADAM SPEAKER: I will call all the Floor Leaders to my chambers and I will discuss with them. మీ డెప్యూటీ లీడరు చెప్పింది మీరు వినలేదా? వారు షార్ట్ డిస్కషనుకు సజెస్ట్ చేశారు. అ లా ఎలవ్ చేయమని చెప్పారు.

(అంతరాయం )

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, సభ్యులు సింగిల్ సప్లిమెంటరీ అడిగారు మంత్రి గారు దానికి పూర్తిగా సమాధానం చెప్పలేదని వారు అడుగుతున్నారు. మరి మా డెప్యూటీ లీడరు ½గంట డిస్కషనుకు అడిగారు. మీరు అంగీకరించారు. అంగీకరించిన తరువాత లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టరు గారు మాట్లాడుతున్నారు. అది ఎలా వుందంటే శకునం చెప్పే బల్లి కుడితిలో పడినట్లు . వారు ఆవిధంగా రూల్స్ చెబితే ఎలా? ఒకసారి స్పీకరుగారు షార్ట్ డిస్కషనుకు అంగీకరించారు. అంగీకరించిన తర్వాత రూల్స్ చెప్పడం ఏమిటి? కాంగ్రెసు వాళ్లు సపరేట్‌గా బుక్ రాయాలి అనడం ఏమిటి? మైకు తీసుకుని ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం ఏమిటి? ఆయన రూల్స్ అబ్జర్వ్ చేయాలి. తమరు షార్ట్ డిస్కషనుకు ఎలవ్ చేసిన తర్వాత ఆయన ఎలా మాట్లాడతారు? ఏ రూల్ కింద మాట్లాడారో చెప్పమనండి.?

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, శాసన సభ్యులు గత కొద్ది కాలంగా ఎవరు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో ప్రజలందరూ చూస్తున్నారు. అందుచేత రూల్స్ పాటించడం లేదు. కనుక మీకు మేము రూల్స్ ఇవి, ఇలా చేయండని వాటిని గురించి చెప్పాలి . రూల్స్ పాటించే వారికి రూల్స్ చెప్పాలి. మీరు రూల్స్‌ను , ట్రెడిషనును దేనినీ పాటించరు. గుడ్డిగా మీరు అనుకున్నదే వేదం అన్నట్లుగా హౌస్‌ను అస్తమానం హైజాక్ చేస్తే we are not prepared to sit just like mere spectators as this House belongs to everybody.

(అంతరాయం )

శ్రీ . కె .ఆర్. సురేష్ రెడ్డి :- అధ్యక్షా, I request the Hon'ble Minister for Legislative Affairs to withdraw what he has said. He said that we are taking this august House for ransom and we are hijacking this august House. అనే మాట చెప్పారు. మీరు చెప్పండి Madam Speaker and you kindly verify the records as to whether there are any irrelevant remarks in my speech. At any point of time, we did never put any irrelevant question. .మీరు ఎంత ఖర్చు పెట్టారు ? ఏంచేశారని అడగడం తప్పా? జ స్ట్ వారు ఏమీ చేయలేని పరిస్థితిలో వున్నారు కనుక వారు దానిని ఈ విధంగా మాపైన ఇలా చేస్తున్నారు. ఈ విధంగా అ యితే మేము ప్రొటెస్ట్ చేస్తాము. We register our protest against the unwarranted comment made by the Minister for Legislative Affairs.

మేడమ్ స్పీకర్ :- మీరు ప్రొటెస్ట్ చేస్తామంటున్నారు. అంటే ఈ క్వశ్చన్ క్లోజ్ అ యినట్లా? ఇక షార్ట్ డిస్కషన్ అవసరం లేదా?

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి :- అధ్యక్షా, ఆనరబుల్ మంత్రి గారిని వారి రిమార్క్‌ను గురించి

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, కోసం ప్రొటెస్ట్ చేయడం లేదు ను మీరు మాకు దయతో అంగీకరించారు.

MADAM SPEAKER: I will call all the Floor Leaders to my chambers and I will discuss with them on this issue.

## నల్గొండ నుండి చెంచూరి వరకుగల రోడ్డును వెడల్పు చేయుట

ప్రశ్న నెం.125(3944)

శ్రీ జి.జ యపాల్ యాదవ్ (కల్వకుర్తి) – గౌరవనీయులైన  రోడ్లు , భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ. నల్గొండ నుంచి చెంచూలి వరకు వయా మహబూబ్ నగర్ (రోడ్లు, భవనాలు ) రోడ్డును  వెడల్పు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?
ఆ. అయితే, ఆ పనిని ఎప్పుడు ప్రారంభిస్తారు?

**రోడ్లు ,భవనాలు,  ఓడ రేవుల శాఖా మంత్రి ( శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ):-**

అ. అవునండీ.
ఆ. పనులను ఇప్పటికే మొదలు పెట్టడం జరిగింది .  అవి 31.3.2003 తేదీ నాటికి పూర్తి కాగలవు.

శ్రీ జి.జయపాల్ యాదవ్ :- అధ్యక్షా, నల్గొండ , మహబూబ్ నగర్ రోడ్డు చాలా ప్రాధాన్యతకలది  . ఇది పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్‌లను కలిపే అతి ప్రాచీనమైన రోడ్డు.   దీని పైన అన్ని రాష్ట్రాలకు వాహనాలు వెళ్లడం వల్ల పెద్ద సంఖ్యలో యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి.     అనేక వాహనాలు తిరుగుతూ వుండే ఈ రోడ్డును నేషనల్ హైవేగా మార్చాలని కోరుతున్నాను.    అ లా మారుస్తూ దేవరకొండ నుంచి చించోలి వరకు వయా కల్వకుర్తి, జడ్చర్ల , మహబూబ్‌నగర్ ద్వారా  వెళ్లే రోడ్డును సాధ్యమైనంత  త్వరగా  అంటే రెండి సంవత్సరాలలో పూర్తి చేసినట్లయితే ఇక్కడ జరుగుతున్నటు వంటి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవకాశం  వుంటుంది  దీని వల్ల ఐదు రాష్ట్రాలకు చెందిన ప్రజలకు ఉపయోగపడుతుంది. అందువల్ల ఈ రోడ్డుకు అత్యంత ప్రాధాన్యం యిచ్చారు.  ఎక్కువ బడ్జెటు పెట్టి వెంటనే దీనిని పూర్తి చేయాలని  తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు  చెప్పినట్లుగా  ఇది ప్రధాన రహదారి కాబట్టి ఈ సంవత్సరం దీనికి పధ్నాలుగున్నర కోట్ల రూపాయల కార్య క్రమం తీసుకున్నాము.  సుమారు 56 కి.మీ  వైడన్ చేస్తున్నాము.     మిగతా దానిని రాబోయే కాలంలో చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## పురపాలక సంఘాలకు రెగ్యులేటరీ కమీషను

ప్రశ్న నెం .126(4310 )

సర్వశ్రీ కె.రేవతీపతి(టెక్కలి), జి.బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి), పల్లె రఘునాధరెడ్డి(నల్లమడ) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. మునిసిపాలిటీలు నిర్వహించే సేవలకు యూజర్ చార్జీలను నిర్ధారించడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడిగా ఒక రెగ్యులేటరీ కమీషన్‌ను ఏర్పాటు చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే , ఈ కమీషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ ఎస్.ఎం .డి. ఫరూఖ్)**

అ. అవునండీ.
ఆ. ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

డా. కె. రేవతీపతి ః- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సమాధానం చెబుతూ వారు రెగ్యులేటరీ కమిషనును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మునిసిపాలిటీలలో రెగ్యులేటరీ కమీషనును ఏర్పాటు చేయడం వల్ల, ఆర్థిక స్వావలంబన కలిగించడం, అదే విధంగా అన్నెసరీ వేస్టేజ్ ని తగ్గించడం, అదేవిధంగా సర్వీసెస్‌ని రెగ్యులేట్ చేయడంలో ఈ రెగ్యులేటరీ కమిషన్ అన్నది ఈ అటానమస్ బాడీగా వేస్తున్నారా లేదా? అదేవిధంగా రాష్ట్రంలో వున్నటువంటి మునిసిపాలిటీలలో అత్యధికశాతం కాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ విషయంలో గానీ, మైన్టెనెన్స్ విషయంలో గానీ, రీ పేమెంట్ విషయంలో గానీ సరిపడినంత ఆదాయం లేక ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమా? ఇటువంటి పరిస్థితులలో నో లాస్ నో గెయిన్ బేసిస్ పై యుటిలిటీకి ప్రొపోర్షనేట్‌గా ఆదాయాన్ని పెంచడానికి ఏమైనా యూజర్స్ చార్జీలను ఫిక్స్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? అదే విధంగా ముఖ్య మంత్రి గారు హడ్కో స్కీము కింద రాష్ట్రం మొత్తంలో వున్న మునిసిపాలిటీలలో చాలా చోట్ల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్స్‌ను నిర్మించాలని ఒక ప్రతిపాదన చేశారన్న విషయం పత్రికలలో వచ్చింది. అ యితే రాష్ట్రంలో వున్న ఎన్ని మునిసిపాలిటీలలో వీటిని నిర్మిస్తున్నారు? దీనికి ఎంత ఖర్చు అవుతుందన్న విషయాలను తమ ద్వారా మంత్రి గారిని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ ః- మేడమ్ స్పీకర్ , గౌరవ సభ్యులు రేవతీ పతి మూడు ప్రశ్నలు అడిగారు. ఒకటి రాష్ట్రంలో మంచినీటి వ్యవస్థ మీద రెగ్యులేటరీ కమిషనును ఏర్పాటు చేస్తారా అని అడిగారు. అది పరిశీలనలో వుందని తెలియజేస్తున్నాను. అలాగే రాష్ట్రం లోని మునిసిపాలిటీలలో ఆర్థిక లోపాలున్నాయని , కాబట్టి రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలో ఆర్థిక పరిపుష్టిని పెంచుకోవలసిన అ వసరం వుంది. వారికి ట్రైనింగ్ యాక్షన్ ప్లాన్ చేస్తున్నాము. అన్ని రకాలుగా వారికి శిక్షణ యిస్తున్నాము. హ డ్కో స్కీం ద్వారా సమ్మర్ ట్యాంక్స్ ఏర్పాటు చేస్తారా అని అడిగారు. రాష్ట్రంలో దాదాపు 78 మునిసిపాలిటీలలో ఈ రోజు హడ్కో ద్వారా మంచి నీటి వ్యవస్థను ఏర్పాటు చేయడం, మంచి నీటి ఇబ్బంది వున్న చోట్ల ఎస్.ఎస్. ట్యాంక్స్ ద్వారా వారికి నీటిని అందజేయాలన్న ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్య మంత్రి గారు ఫస్ట్, సెకండ్, థర్డ్ ఫేజ్‌లుగా ఏర్పాటు చేసి, ఫస్ట్ ఫేజ్‌లో 9 మునిసిపాలిటీలకు, సెకండ్ ఫేజ్‌లో 26 మునిసిపాలిటీలకు, థర్డ్ ఫేజ్‌లో 36 మునిసిపాలిటీలను గుర్తించడం జరిగింది. వాటికి వన్ థర్డ్ కాంట్రిబ్యూషన్ రాష్ట్ర ప్రభుత్వం కట్టడం జరుగుతున్నది ఆర్థిక పరిపుష్టికల్పించాలన్న ఉద్దేశ్యంతో మునిసిపాలిటీలకు గౌరవ ముఖ్య మంత్రి గారు వన్ థర్డ్ కాంట్రిబ్యూషన్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున యిస్తున్నారు. టూ థర్డ్ కాంట్రిబ్యూషన్ హడ్కో లోను నిమిత్తం ప్రభుత్వ గ్యారంటీగా యివ్వడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.
ఉ.10.10

## హైదరాబాద్, సంగారెడ్డిల మధ్య మల్టీపర్పస్ సబర్బన్ రైల్వే లైను వేయుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .126-ఎ (4549 హెచ్)

సర్వశ్రీ కె.సత్యనారాయణ(సంగారెడ్డి), డా.కె. హరిబాబు(విశాఖపట్నం-2) - గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలనా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. హైద్రాబాదు, సంగారెడ్డిల మధ్య మల్టీపర్పస్ సబర్బన్ రైల్వే లైనును వేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఆ పనులను ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎప్పటిలోగా అది పూర్తి కాగలదు?

**శ్రీ యస్. ఎం .డి.ఫరూఖ్:**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.సత్యనారాయణ: అధ్యక్షా, కేంద్ర రైల్వే శాఖా మంత్రి మమతాబెనర్జీ వచ్చినప్పుడు హైద్రాబాదులో ప్రారంభించడం జరిగింది. దీనికి కేంద్ర ప్రభుత్వం డబ్బులు కేటాయించిందని తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను ఎప్పుడు విడుదల చేస్తుంది, ఎప్పుడు ప్రారంబిస్తారని నేను అడుగుతున్నాను. ఈ ప్రశ్న మున్సిపల్ శాఖ మంత్రిగారికి వస్తుందా? ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారికి వస్తుందా వాళ్లు పరిశీలించి చెప్పాలి. సంగారెడ్డి నియోజకవర్గంలో పటానుచెరువు వరకు రైల్వే లైను వేసివుంది, రైల్వే స్టేషన్ కూడా ఉన్నది. కొన్ని రోజులు మహబూబ్‌నగర్‌కు సంబంధించిన లోకల్ ట్రైన్ అక్కడ వరకు నడపడం జరిగింది. ఈ రోజు బంద్‌కావడం ద్వారా రైల్వే స్టేషన్‌లో ఉన్న సామానులు అన్నీ కూడా ఎవరికి వారు పట్టుకుపోవడమో, ఖరాబు కావడమో అనేక రకాలుగా పరిస్థితి దారుణంగా వున్నది. లింగంపల్లి వరకు అంటే బిహెచ్‌ఇఎల్ బార్డరు వరకు వస్తుంది. దాని నుంచి హార్డ్‌లీ 5,6 కిలో మీటర్లు పారిశ్రామికవాడ అయినటువంటి పటాన్‌చెరువును లింక్ చేసినట్లయితే హైద్రాబాదు నుంచి అనేక మంది కార్మికులు ఇండస్ట్రియల్ ఏరియా వెళ్లడానికి చాలా అనుకూలంగా వుంటుంది. కాబట్టి మల్టీపర్పస్ సబర్బన్ రైల్వే లైనును పటాన్‌చెరువు వరకు పొడిగించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఎండి. ఫరూఖ్:అధ్యక్షా, ప్రశ్నలో హైద్రాబాదు, సంగారెడ్డిల మధ్య మల్టీపర్పస్ సబర్బన్ రైల్వే లైనును వేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా? అని అడిగారు, లేదండీ అని చెప్పాను. లింగపల్లి నుంచి నాంపల్లి వరకు 22.3 కిలో మీటర్లు , లింగంపల్లి నుంచి ఫలక్‌నుమా వయా సికింద్రాబాదు వరకు 33.24 కిలోమీటరు, ఈ కార్యక్రమం జరుగుతావున్నది. ఇది కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 50 : 50 శాతం నిధులతో చేయడం జరుగుతావున్నది. ఇప్పటికే నిధులు విడుదల చేయడం జరిగింది. ఆధునాతనమైన రైల్వే స్టేషన్లు, కొత్త రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేయాలని చెప్పి కూడా కార్యక్రమం తీసుకోవడం జరిగింది. మూడవ ఫేజ్‌లో ఈ కార్యక్రమం తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ: అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు కొత్త రైల్వే స్టేషన్ , కొత్త రైల్వే లైన్ అక్కరలేదు. ఆసియాలోనే పెద్ద ఇండస్ట్రీయల్ ఏరియా, రైల్వే లైన్, రైల్వే స్టేషన్ ఉన్నాయి, పబ్లిక్ కూడా ఉన్నారు. కాబట్టి లింగంపల్లి వరకు కంటే దానిని పటాన్‌చెరువు వరకు తీసుకొని వచ్చినట్లయితే ప్రభుత్వం యొక్క లక్ష్యం కూడా నెరవేరుతుంది. కాబట్టి పటాన్‌చెరువు వరకు పొడింగించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఎండి. ఫరూఖ్: అధ్యక్షా, మూడవ ఫేజ్‌లో తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## కర్నూలు జిల్లాలోని లద్దగిరి ప్రభుత్వ ఆసువపత్రిలో కనీస సదుపాయాలను కల్పించుట

ప్రశ్న నెం .126-B (4545-M)

Sri M.Sikhamani(Kodumuru) , Sri D.Gopal(Suryapet), Sri M.Thippeswamy (Palamuru) and Sri M.Mareppa (Alluru) Will the Minister for Health, Medical and Family Welfare be pleased to state

a) whether it is a fact that 30 bedded hospital was constructed at Laddagiri in Kurnool District in the year 1990;
b) is it also a fact that minimum amenities have not been provided to this 30 bedded hospital;
c) whether there are any proposals with the Government to convert 10 bedded hospital into 30 bedded hospital at any one of the Mandal Head Quarters of Kodumuru Assembly Constituency; and
d) If so, when it will be taken and completed?

**DR.N.JANARDHAN REDDY:**

a) A 30 bedded hospital is constructed in Laddagiri in Kurnool District in 1994.
b) Minimum amenities are provided and three doctors and other staff are working at present.
c) The 10 bedded hospital Laddagiri is already upgraded and there is no other 10 bedded PHC in the Constituency.
d) Does not arise.

శ్రీ ఎం .శిఖామణి: అధ్యక్షా, లడ్డగిరి గ్రామంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మి ంచినా దానికి కావలసిన సదుపాయలు ఏమి లేవు. నా నియోజకవర్గంలో లడ్డగిరి మారుమూల గ్రామం, అక్కడ బిల్డింగ్ బ్రహ్మాండంగా కట్టారు. ఇంతవరకు మంచాలు లేవు, సరైన డాక్టర్సు లేరు, మందులు లేవు. ముఖ్యంగా మండల హెడ్ క్వార్టరు కోడుమూరు,గూడూరులలో 30 పడకల ఆసుపత్రి కట్టారు. డాక్టర్సు ఎవరు హెడ్ క్వార్టర్సులో ఉండడం లేదు . మేము అడిగినప్పుడు కావలసిన మందులు లేవని డాక్టర్సు చెబుతున్నారు. దయచేసి మంత్రిగారు 30పడకల ఆసుపత్రిలో ఎంత లోపల అన్నీ సదుపాయల కల్పిస్తారని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.గోపాల్: అధ్యక్షా, సూర్యాపేట నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి వుంది. అక్కడ సివిల్ సర్జన్సు లేరు. అది నేషనల్ హైవే నెం .9, యాక్సిడెంట్సు బాగా అవుతున్నాయి, అక్కడ అంబులెన్సు కూడా లేదు. దయచేసి మంత్రిగారు వెంటనే చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

డా. ఎన్.జనార్ధనరెడ్డి: అద్యక్షా, శిఖామణిగారు మంచాలు లేవు, డాక్టర్సు లేరు, మందులు లేవని చెప్పారు. మంచాలు కొన్ని ఉన్నాయి, మిగిలిన అన్నీ సదుపాయాలు కలుగచేస్తామని చెప్పి నేను తెలియచేస్తున్నాను. ముగ్గురు డాక్టర్సు

పనిచేస్తున్నారు. మందులకు ఎలాంటి కొదవలేదు. మందుల విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెవ్యూ చేస్తున్నాము. కోడుమూరు, గూడురు విషయంలో పిహెచ్‌సిలు పనిచేస్తున్నాయి చెప్పి మనవిచేస్తున్నాను. గోపాల్‌గారు చెప్పింది నోట్ చేసుకున్నాను.

## జీరో అవర్

శ్రీ ఎం .శివున్నాయుడు(పార్వతీపురం) : అధ్యక్షా, మా విజయనగరం జిల్లాలో గత సంవత్సరం 1350 పంపు సెట్లకు విద్యుత్ కనక్షన్సు ఇస్తామని ఎలాట్‌మెంటు ఇవ్వడం జరిగింది. నేటివరకు 450 కనక్షన్సు ఇవ్వడం జరిగింది. వేలాది మంది రైతులు డబ్బు చెల్లించి విద్యుచ్చక్తి ఆఫీసు చుట్టూ తిరుగుతున్నటువంటి పరిస్థితి. మా విజయనగరం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించారు. మంత్రిగారు రాష్ట్రంలో మిగులు కరెంటు వుంది అని హౌస్‌లో చెప్పారు. దయచేసి పెడింగ్‌లో ఉన్న 900 కనక్షన్సు రైతులకు ఇప్పించాలని నేను కోరుతున్నాను. జిరో అవర్లో అడిగితే పరిశీలిస్తాము, సమస్య పరిష్కారం చేస్తామనే చెప్పే పరిస్థితి ఉన్నది. దానికి అతీతంగా రైతుల బాధలను దృష్టిలో ఉంచుకొని 900 కనక్షన్సు వెంటనే మంజూరుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.అశోకగజపతిరాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము.

శ్రీ కె.సత్యనారాయణ: అధ్యక్షా, పటానుచెరువు ప్రాంతంలో పరిశ్రమలతోబాటు కాలుష్యం కూడా వచ్చింది. రెండు మండలాలకు సంబందించి ఆసుపత్రులు లేవు , ట్రైనింగ్ సెంటర్ వున్నది మంత్రిగారు వచ్చి విజిట్ చేశారు. దానిని వెంటనే అప్‌గ్రేడ్‌చేసి అక్కడ ఉన్న ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, వైద్య సేవలు అందించాలని కార్మికులు ప్రభుత్వ దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. దాని మీద తగిన చర్యలు తీసుకొని ఫాస్టుగా చేయాలి, ఎందుకంటే కాలుష్యం వలన ఆ ప్రాంత ప్రజలందరూ అనారోగ్యం పాలుఅవుతూ ప్రయివేటు ఆసుపత్రులలో డబ్బులు కట్టలేక వాళ్లు బాధపడుతున్నారు. దాదాపు 3 లక్షల పాపులేషన్ అక్కడ ఉంటుంది. ప్రభుత్వంయొక్క లక్ష్యం 30,40 వేలు ప్రజలు ఉన్న చోట వైద్య సేవలు అందించాలని, అక్కడ పాపులేషన్ 3 లక్షల మంది ఉన్నారు, వైద్యానికి సంబంధించిన చర్యలు సత్వరం తీసుకొని ఆ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేసినట్లయితే ఆ ప్రాంత ప్రజలందరికి న్యాయం జరుగుతుంది. తప్పకుండా దీని మీద సత్వర చర్యలు తీసుకొని అక్కడ ప్రజలను ఆదుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.10.20 & 10.30

جناب ممتاز احمد خان ۔ محترمہ اسپیکر صاحبہ پرسوں یعنی 7 مارچ کی شام میں ضلع محبوب نگر میں جڑچرلہ کے مقام پر جامعہ نظامیہ کے ایک طالب علم جناب طاہر صاحب کو لاری سے اتار کر ڈیوئی پلی کے مقام پر قتل کردیا گیا جو حیدرآباد سے جڑچرلہ جانے والا تھا ۔ یہ بہت غریب لڑکا تھا' جو جڑچرلہ کی ایک مسجد میں امامت کرتا تھا۔ تین مہینوں کے اندر یہ تیسرا واقعہ ہے کہ تین مسلمانوں کو قتل کیا گیا ۔ پولیس اِس کو غلط رنگ دے رہی ہیکہ ڈاکو پیسے لینے کی خاطر قتل کئے' یہ بات بالکل غلط ہے۔ میں ہوم منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ اس کی تحقیقات کی جائے اور قاتلوں کو گرفتار کیاجائے ۔ ضلع محبوب نگر میں بہت تناؤ ہے' اسکو کم کرنے کیلئے حکومت ان قاتلوں کو گرفتار کرنا چاہیئے ۔ یہ لڑکا بہت ہی غریب تھا اور یہ طالب علم تھا جو مسجد میں امامت کرلیتا تھا۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس کے والدین کو ایکس گریشاء دیا جائے ۔

جناب ٹی دیویندر گوڑ۔ ممتاز صاحب نے جو کچھ بتایا ہے میں اسکو نوٹ کرلیا ہوں اور میں اس پر ضروری کاروائی کروں گا ۔

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇది డి.ఎస్.సి. ఫలితాలకు సంబంధించినది, విద్యాశాఖామంత్రిగారికి సంబంధించినది. నవంబర్‌లో డి.ఎస్.సి. ఎగ్జామ్స్ అయ్యాయి, వీటి ఫలితాలు వచ్చాయి. కొంతమంది తెలుగుపండిట్స్‌ను ఇప్పటిదాకా రిక్రూట్‌చేసుకునే ప్రయత్నం చేయలేదు. వారంతా తెలంగాణా మరియు ఇతర వెనుకబడ్డ ప్రాంతాలకు చెందినవారు. 13వ తేదీన తీర్పువచ్చింది. ఆ తీర్పు ఆధారంగా చేయవలసిన రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ ఇంకా స్టార్ట్ కాలేదు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉన్నదో తెలుగుదేశంపార్టీకి తెలుగు భాషపై అంత అభిమానం ఉన్నది. 10 కూడా వెనుకబడిన జిల్లాలే. ఇక్కడ తెలుగు టీచర్స్‌ను అపాయింట్ చేయమంటే ఎందుకు చేయరు? టీచర్స్ లేకుండా తెలుగు ఎలా వస్తుంది? ఈ విషయంలో నేను ఇంతకుముందే రిప్రజెంటేషన్ పంపాను. కోర్టు ఆర్డర్ ఇచ్చింది. జడ్జిమెంట్ ఇచ్చిన తరువాత కూడా డిలే చేస్తున్నారు. నిరుద్యోగులను ఆదుకోవాలని, తెలుగు భాషాభివృద్ధి కోసం దోహదపడాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. ప్రభాకర్: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. విద్యాశాఖామంత్రిగారికి అన్ని విషయాలు చెప్పి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

శ్రీ ఇ. దయాకరరావు: 6-3-2002 నాడు శ్రీమతి తొల్లి వీరలక్ష్మి గర్భసంచి ప్రేగుకు ఆపరేషన్ చేయటంలో పొరపాటువల్ల చనిపోయింది. 22-2-2002 నాడు వీరలక్ష్మి హాస్పటల్‌లో జాయిన్ అయినది. డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ వెంకటేశ్వరరావుగార్లు పరీక్ష చేయటం జరిగింది. మొదట నాలుగవ తేదీనాడు ఆపరేషన్ చేస్తామన్నారు. అయితే దానిని పోస్ట్‌పోన్ చేశారు. తరువాత 8వ తేదీనాడు ఆపరేషన్ చేస్తామన్నారు. అయితే అడ్వాన్స్‌గా 6వ తేదీ నాడే ఆపరేషన్ చేయటం జరిగింది. ఆపరేషన్ చేసిన రోజు రక్తం ఎక్కువ కారిపోయింది. కుట్లు కూడా సరిగా వేయలేదనే మాట చెబుతున్నారు. రాత్రి 9.30 గంటలకు ఇద్దరు డాక్టర్లు త్రాగివచ్చి ఆపరేషన్ చేయటంవల్ల ఆపరేషన్ థియేటర్‌లోనే ఆమె చనిపోయింది. వారు చాలా పేదవారు, ఆమెకు ఒక కొడుకు, బిడ్డ ఉన్నారు. భర్త చెట్టు మీదనుండి పడిపోయి మొన్నీ మధ్యనే చనిపోయాడు. ఇప్పుడు పిల్లలు అనాథలు అవుతారు. డాక్టర్స్ మీద యాక్షన్ తీసుకోవాలని, న్యాయవిచారణ జరిపించాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ఆ పిల్లలకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించే ఏర్పాట్లు కూడా చేయాలి. డాక్టర్స్ అంతా కలసి పోస్ట్‌మార్టం తారుమారు చేయాలని ప్రయత్నిస్తున్నారనే అనుమానం ఉన్నది. పోస్ట్‌మార్టం సరిగా చేయించి న్యాయవిచారణ జరిపించాలని మనవిచేస్తున్నాను. జీరో అవర్‌లో చెప్పాను కాబట్టి దీనిని తేలికగా తీసుకోకుండా ఒక స్పెషల్ కేసు క్రింద దీనిని తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకున్నాను, ఖచ్చితంగా నేను ఎంక్వయిరీ చేయించి చర్య తీసుకుంటాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ: మేడమ్ స్పీకర్ ఇది మైనర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించినది. విశాఖ జిల్లా మాడుగుల మండలంలో వరిగడ్డ రిజర్వాయర్ ఉంది. అది సుమారు రూ.2 కోట్లతో పూర్తిచేశారు. కాని ఇంతవరకు కాలువలు పూర్తిచేయకపోవటంవల్ల రిజర్వాయర్ పూర్తిగా ఉపయోగపడటంలేదు. అదేవిధంగా నాబార్డ్ క్రింద ఎన్.టి.ఆర్. ప్రాజెక్ట్ మొదలుపెట్టారు. అక్కడ పని చాలా స్లోగా అవుతోంది. ఇసుకగడ్డను ప్రారంభిస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు నా నియోజకవర్గం వచ్చినప్పుడు చెప్పారు. ఆ పని ప్రారంభం కాలేదు. పాలగడ్డ రిజర్వాయర్‌కు రెండు, మూడు సంవత్సరాల క్రితం శంఖుస్థాపన చేసి మొదలుపెట్టారు. మాకు రిజర్వాయర్లు ఎక్కువగా మంజూరైనప్పటికీ వాటి పనులు చాలా స్లోగా జరుగుతున్నాయి. ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. పనులు స్లోగా జరుగుతున్నాయని చెప్పారు, శీఘ్రంగా జరిగేట్లు చర్యలు తీసుకుంటాము.

MADAM SPAKER: Now Petitions.

శ్రీ ఎమ్. ధర్మారావు: అధ్యక్షా, స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇవ్వండి. కరెంట్ ఉండటంలేదు, ఎగ్జామ్స్ జరుగుతున్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇవ్వండి మేడమ్. ఆల్‌రెడీ ఎగ్జామ్స్‌కు సంబంధించిన ఇష్యూ రెయిజ్ చేశారు. మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినా ఫాలో అవ్వటంలేదు.

మేడమ్ స్పీకర్: ముందు మీరు పర్మిషన్ తీసుకోవాలి కదా? ఏమీ చెప్పకుండా స్పెషల్ మెన్షన్ అంటే ఎట్లా? మినిస్టర్ ఫర్ ఎనర్జీ చెప్పండి.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకున్నాను. ఎగ్జామ్స్ విషయంలో ముఖ్యంగా వారు అడిగారు. ఈ విషయంలో మేము రిటన్‌గా ఆర్డర్ పంపించాము. ఎక్కడైనా ఇంప్లిమెంట్ చేయకపోతే మేము సీరియస్ యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ ఎమ్. ధర్మారావు: ఎగ్జామ్స్ టైమ్ కాబట్టి 6 p.m. to 6 a.m. కరెంట్ తీయము అని చెప్పారు. కాని నిజానికి ఆవిధంగా జరగటంలేదు.

శ్రీ కె. సుబ్బారాయుడు: స్పెసిఫిక్‌గా ఏరియా మెన్షన్ చేయమనండి. మేము చెప్పినట్లుగా జరగకపోతే మా దృష్టికి స్పెసిఫిక్‌గా తెచ్చినట్లయితే చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎమ్. ధర్మారావు: నల్గొండ జిల్లాలో ఆవిధంగా జరగటం లేదు.

## అర్జీల సమర్పణ

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి): అధ్యక్షా, నిరుద్యోగ యువకులకు సంబంధించిన విషయం ఇది. గ్రూప్-4 అభ్యర్థులకు ఇప్పటివరకు అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇవ్వలేదు. ఆ విషయమ్మై పిటిషన్ సమర్పిస్తున్నాను.

(గౌ.స్పీకరుకు అర్జీని సమర్పించారు)

శ్రీ జె. రత్నాకరరావు(బుగ్గారం): అధ్యక్షా, 60 సంవత్సరాలు పైబడిన జీవిత ఖైదీకి క్షమాభిక్ష ప్రసాదించాలని కోరుతూ ఈ పిటిషన్ సమర్పిస్తున్నాను.

(గౌ.స్పీకరుకు అర్జీని సమర్పించారు)

శ్రీ టి. వెంకటేశ్వర్లు: నా నియోజకవర్గమైన బూర్గంపహాడ్ గిరిజన ప్రాంతం. నా నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం లేదు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుచేయాలని కోరుతూ ఈ పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(గౌ.స్పీకరుకు అర్జీని సమర్పించారు)

## సంతాప ప్రతిపాదన

### ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు ముసినేపల్లి కృష్ణయ్యగారి మృతిపట్ల

మేడమ్ స్పీకర్:

''ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ ముసినేపల్లి కృష్ణయ్యగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది''

శ్రీ కృష్ణయ్యగారు 1962-67 సంవత్సరాలలో వరంగల్ జిల్లా ములుగు నియోజకవర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు భూదానోద్యమమునకు విరాళమిచ్చారు. వీరు సాధారణ జీవి మరియు అసమానతలను వ్యతిరేకించేవారు. వీరు గ్రామ సర్పంచ్‌గా, పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌గా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. వీరు ఉత్తమ పంచాయితీ సమితి అధ్యక్షుడిగా అవార్డు అందుకున్నారు.

వీరు 2001, డిసెంబర్ 23వ తేదీన మరణించారు. వీరి వయస్సు 79 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషములపాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషములపాటు మౌనం పాటించింది)

Tea-break for 10 minutes.

(Then the House adjourned at 10.31 a.m. for tea)

(తేనీటి విరామానంతరం సభ ఉదయం గం .10. 47 ని.లకు తిరిగి సమావేశమయింది)
( శ్రీ ఎమ్.వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా సమక్షంలో ఉంచిన పత్రము గురించి

CHAIRMAN: The paper is laid on the Table of the House.

Annual Reports of Hyderabad Urban Development Authority for 1998-99 and 1999-2000.

"A copy in each of the Annual Reports of Hyderabad Urban Development Authority for the years 1998-99 and 1999-2000, as requsired under section 25 of the A.P. Urban Areas (Development) Act, 1975."

## ప్రభుత్వ తీర్మానము

## వరి పండించే రైతులకు కనీస మద్దతుధర లభించేందుకు కొన్ని చర్యలు తీసుకోవలసిందిగా కేంద్రానికి విజ్ఞప్తిచేస్తూ

డా కోడెల శివప్రసాద రావు ః  అధ్యక్షా, నేను ఈ క్రింది తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

'' రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాల దృష్ట్యా వరి పండించే రైతులకు కనీస మద్దతుధర లభించేవిధంగా చూడడానికి గాను ప్రస్తుతం ఉన్న ధాన్యం సేరకణ విధానాన్ని కొనసాగించాలనీ, ధాన్యం సేకరణను వికేంద్రీకరించే ప్రతిపాదనను విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తుంది ''.

ఛైర్మన్ ః– తీర్మానము ప్రతిపాదించబడినది.

డా. కోడెల శివప్రసాద రావు ః– అధ్యక్షా, గత కొద్ది కాలంగా పేపర్లలో వస్తున్న వార్తలు చూసినట్లయితే భారత ఆహార సంస్థ ధాన్య సేకరణకు సంబంధించిన తన కార్యకలాపాలను క్రమంగా తగ్గించుకుని ఆ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాల మీద పెట్టే ఆలోచనతో ఉన్నట్లు సంబంధిత కేంద్ర మంత్రివర్యుల, ఆర్థిక శాఖామాత్యుల స్టేట్మెంట్ల వల్ల వెల్లడవుతున్నది. దానిని మన రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి గారు వ్యతిరేకిస్తూ ప్రస్తుతమున్న విధానాన్నే కొనసాగించాలని దానివల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం కలుగకుండా చెయ్యాలని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి మన ప్రభుత్వం ఆ విషయాన్ని సభలోఒక తీర్మానాన్ని ఆమోదించడం ద్వారా కేంద్ర

ప్రభుత్వానికి తెలియజేసినట్లయితే ఇంకా బాగుంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖర రెడ్డి గారు కూడా అదే ఉద్దేశాన్ని వెల్లడించారు కాబట్టి, దానిని అందరి ఆమోదంతో తీర్మానం చేయాలన్న ఉద్దేశంతో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతున్నది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, వారు మాట్లాడుతూ ఈ తీర్మానాన్ని అందరూ ప్రతిపాదించారన్న పదం వాడారు.......

డా.కె.శివప్రసాద రావుః అధ్యక్షా, ఆ ఉద్దేశం అందరికీ ఉంది..... తీర్మానం ప్రవేశపెట్టిన తరువాత గౌరవ సభ్యులు తమ తమ అభిప్రాయాలు చెప్పవచ్చు....తీర్మానం ప్రవేశపెట్టిన తరువాత దానిపై చర్చ చేయండి.... అధ్యక్షా, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. ముఖ్యంగా వరి పండించే రైతులకు అసలు గిట్టుబాటు ధరలు లేక తీవ్రగా నష్టపోతున్నారు.....ఇటువంటి పరిస్థితుల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులకు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి కేంద్రప్రభుత్వం భారత ఆహార సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది.
ఉ.10.50

అధ్యక్షా, ఒకసారి గతంలోకి వెళితే, భారత ఆహార సంస్థ పార్లమెంటులో ఒక చట్టం ద్వారా 10.12.1964 లో ఏర్పాటు చేయడం జరిగింది. దీని కార్యక్రమాలు ఏమంటే, రైతులు పండించిన ఆహార ధాన్యాలు గాని, కొన్ని ఆహార పదార్థాలు గాని వాటిని కొనుగోలు చేయడం , నిల్వ చేయడం , రవాణా, పంపిణీ చేయడం, అవసరమైన చోట అమ్మకాలు చేయడం ఈ సంస్థ ఉద్దేశ్యం . అదేవిధంగా ఆహార ధాన్యాలు ఎక్కువ మోతాదులో పండించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం కూడా ఈ సంస్థ యొక్క ఉద్దేశ్యం . అదే విధంగా ఈ ఆహార ధాన్యాలకు సంబంధించి రైస్మిల్స్గాని, పిండి మిల్లులు గాని ఏర్పాటు చేయడం, రైతులకు అవగాహన కల్పించడం, ప్రాసెసింగ్ యూనిట్లను ప్రమోట్ చేయడం కూడా దీని ఉద్దేశ్యంగా వుంది. అంతే గాకుండా ఈ రైతులు పండించిన ధాన్యానికి, ఆహార పదార్థాలకు కనీస మద్దతు ధర, భారత ప్రభుత్వం ఫిక్స్ చేసిన మినిమమ్ సపోర్టు ప్రైస్ను అమలు చేసి రైతులకు ఆ లాభాలు అందించడం కూడా ఈ భారత ఆహార సంస్థ యొక్క ఉద్దేశ్యం . అంతేగాకుండా వ్యవసాయానికి సంబంధించి రైతులకు అవసరమైన రుణాలు ఇవ్వడం, ఏదైనా వాణిజ్య సంస్థ నుంచి రైతులు రుణాలు

పొందేటపుడు, ఆ రుణాలకు హామీగా వుండడం దీని ఉద్దేశ్యంగా వుంది. అదే విధంగా రైతుల ప్రయోజనాల కోసం ఏఏ కార్యక్రమాలు, నిర్ణయాలు అవసరం అవుతాయో వాటన్నింటినీ కూడా ఈ సంస్థ తీసుకుంటుంది.

దీని మెయిన్ ఆబ్జెక్టివ్ ఒక్కటే. రైతులు పండించిన ఆహార ధాన్యాల విషయంలో మిడిల్‌మెన్ ఎక్స్‌ప్లాయిట్ చేయకుండా కనీస మద్దతు ధర ఇచ్చి ధాన్యాన్ని ప్రొక్యూర్‌మెంట్ చేయడం, బఫర్‌స్టాక్‌లాగా మెయిన్‌టెయిన్ చేసి బ్లాక్‌మార్కెటింగ్ గాని, మిడిల్‌మెన్ గాని ఎక్స్‌ప్లాయిట్ చేయకుండా చూడడం, నేచురల్ కలామిటీస్ అంటే ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన చోటికి ఆ ధాన్యాన్ని తరలించి ఆపదలో వున్న వారిని ఆదుకోవాలనే ప్రధాన ఆలోచనతో కూడా ఈ సంస్థ పని చేస్తోంది. ఈ సంస్థ ఏర్పాటు చేయబడినప్పటి నుంచీ అనేక రకాలుగా రాష్ట్రంలో ధాన్యాన్ని సేకరిస్తోంది. దానికి అనుగుణంగా మన రాష్ట్రంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ రెండూ కలసి అనేక రకాలుగా, దశలు దశలుగా పాలసీలను ఎడాప్ట్ చేసుకుని తాము సేకరించడమే గాకుండా మార్క్‌ఫెడ్ కొన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడం, అదే విధంగా ఈ సంస్థ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ విడివిడిగా కూడా కొనుగోలు చేస్తూ దశలవారీగా చేపట్టిన కార్యక్రమాలున్నాయి. ఈరోజు మిల్లర్స్ గాని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లేదా మార్క్‌ఫెడ్ గాని ఎవరైతే ధాన్యాన్ని కొని మిల్ ఆడించిన తర్వాత ఆ బియ్యాన్ని సేకరించడం టోటల్‌గా ఈ భారత ఆహార సంస్థ ద్వారానే జరుగుతోంది. ఒకవైపు ధాన్యాన్ని కొనుగోలు చేయడం , మరొక వైపు బియ్యాన్ని సేకరించడం ఈవిధంగా రెండు రకాలుగా పని చేస్తున్నటువంటి భారత ఆహార సంస్థ 1975-76లో 10,81,173 క్వింటాళ్ల బియ్యం సేకరిస్తే, 2000-2001 సంవత్సరంలో రికార్డు స్థాయిలో మాగ్జిమమ్ క్వాంటిటీ 71,22,588 క్వింటాళ్ల బియ్యం సేకరించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్రంతో, ఎఫ్‌సిఐ తో నిత్యమూ సంప్రదించడం వల్ల, రైతులకు ఏమాత్రం నష్టం లేకుండా కనీస మద్దతు , ధరను ఇవ్వడంలో ఎఫ్‌సిఐ ప్రధాన పాత్ర పోషించాలి, అది కేవలం బియ్యాన్ని సేకరించడం వల్ల సాధ్యం కాదని చెప్పడం వల్ల గత సంవత్సరంలో కనీస మద్దతు ధరతోబాటు రికార్డు స్థాయిలో బియ్యాన్ని సేకరించడం జరిగింది. ఈ మొత్తాన్ని ఇంకా పెంచి ఈ సంవత్సరం 80లక్షల క్వింటాళ్ల బియ్యాన్ని ఎఫ్‌సిఐ సేకరించాలి, దాని వల్ల రైతులు పండించిన ధాన్యానికి మంచి ధర వస్తుందని నిర్ణయం తీసుకున్నాం . భారత ఆహార సంస్థ కూడా ఖరీఫ్‌లో 40లక్షలు, రబీలో 70లక్షల క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించడానికి ఒప్పుకోవడం జరిగింది. అంటే రైతులు పండించే ధాన్యం ద్వారా వచ్చే బియ్యాన్ని ఇంటర్నల్ కన్‌జమ్షన్‌కు పోను మిగతా మొత్తాన్ని కొనుగోలు చేయడానికి అవకాశం ఏర్పడింది. ఈ సంస్థ 75-76 నుంచి 3,72,000 టన్నుల ధాన్యాన్ని సేకరిస్తే, 1999-2000, 2000-2001లలో 3,61,341 టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగింది. ఈవిధంగా ఎఫ్‌సిఐ ఈనాడు రైతుల సమస్యల పట్ల, రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు , ధర ఇవ్వడంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది.

6.7.2001 నాడు జరిగిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల సమావేశంలో కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు ఒక ప్రకటన చేశారు. అదేమంటే, ఈనాడు జరుగుతున్న ఆహారధాన్యాల సేకరణను డీసెంట్రలైజ్ చేస్తే బాగుంటుంది, ఈ బాధ్యతను రాష్ట్రాలకు అప్పజెప్పితే బాగుంటుందని అన్నపుడు, ఎందుకు ఈ విధంగా చేస్తారని అడిగితే వారు కొన్ని కారణాలు చెప్పారు. ఈ ఆహార ధాన్యాల సేకరణలో కేవలం భారత ఆహార సంస్థే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పాలుపంచుకుంటే, రాష్ట్రాల సామర్థ్యం పెరుగుతుంది, అదే విధంగా అక్కడ కొనుగోలు చేయడానికి వుండే యంత్రాంగం పటిష్టంగా వుంటుంది, దాని వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాభనష్టాలను పంచుకోవచ్చు, దీని వల్ల రాష్ట్రాలకు నష్టం జరగదని, రాష్ట్రాలకు వ్యతిరేకంగా చేయం, ఏవైనా రాష్ట్రాలు వ్యతిరేకిస్తే తప్పకుండా దాన్ని పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. ఇదెలా వుందంటే, తాటి చెట్టు ఎందుకు ఎక్కుతున్నావంటే, దూడ మేత కోసం అన్నట్లుగా వుంది. ఈ ప్రొక్యూర్‌మెంటులో సబ్సిడీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి రూ. 20వేల కోట్ల భారం పడుతోందని, దాన్ని తగ్గించుకోవడానికే ఈవిధంగా కారణాలు చెబుతున్నారే తప్ప డీసెంట్రలైజేషన్ వల్ల రాష్ట్రాలకు ఏవిధంగా ఉపయోగకరంగా వుండదని, రాష్ట్రాలు భారం మోయలేవని, వున్న పాత పద్ధతినే కొనసాగించండని ఆ సమావేశంలో మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క అభిప్రాయాలను ముఖ్యమంత్రిగారు తెలియజేయడం జరిగింది. అదే విధంగా మన ముఖ్యమంత్రిగారు మన అభిప్రాయాలను తెలియజేస్తూ, పాత పద్ధతినే కొనసాగించమని కోరుతూ 16.8.2001 నాడు కేంద్రానికి

ఒక ఉత్తరం కూడా వ్రాయడం జరిగింది. ఇటీవల 29.1.2002 నాడు అండమాన్ -నికోబార్(పోర్ట్‌బ్లెయిర్)లో జరిగిన సమావేశంలో కేంద్ర సివిల్ సప్లైస్ మినిష్టర్‌గారు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ దీన్ని డీసెంట్రలైజ్ చేస్తే ఎలా వుంటుందని అన్నారు. ప్రొక్యూర్‌మెంటులో రాష్ట్రాలకు నష్టం వాటిల్లితే, కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రాష్ట్రాలను ఆదుకుంటుందన్నారు. ఆ సమావేశంలో నేను, ఉన్నతాధికారులు కూడా వున్నారు, మేము మంత్రిగారితో స్పష్టంగా చెప్పడం జరిగింది. దీన్ని మేము వ్యతిరేకిస్తున్నాం, పాత విధానాలనే కొనసాగించండని చెప్పడం జరిగింది. దీని తర్వాత ఇటీవల 20.2.2002 నాడు ముఖ్యమంత్రిగారు మళ్లీ ఒక ఉత్తరం కేంద్రానికి వ్రాయడం జరిగింది. అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, డీసెంట్రలైజ్ చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర రైతుల ప్రయోజనాలు నష్టపోవడం జరుగుతుంది, పాత పద్ధతులనే కొనసాగించాలని చెప్పడం జరిగింది.
ఉ. 11.00

దానికి కారణాలు చెప్పారు. ఏమంటే, ఒకవేళ మీరు డీసెంట్రలైజేషన్ ప్రొక్యూర్‌మెంట్‌తో రాష్ట్రప్రభుత్వం మీద భారం మోపితే, రాష్ట్రాలలో ధాన్యాన్ని కానీ బియ్యాన్ని కానీ సేకరించడానికి తగిన యంత్రాంగం లేదు. దానికి తగిన సాంకేతిక పరిజ్ఞానం లేదు. కొనుగోలు చెయ్యాలంటే ఉన్న యంత్రాంగం లేదు. ఆ ధాన్యాన్ని ఒక చోట నుంచి మరొక చోటకు తరలించడానికి ఎక్కడ అవసరం ఎక్కువ ఉందో, ఎక్కడ తక్కువ ఉందో అని తెలుసుకోడానికి మా కంటే కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువగా తెలుస్తుంది, సమర్ధవంతంగా నిర్వహించుకోగలదు అని చెప్పాము. ప్యాడీ, రైస్ ట్రాన్స్‌పోర్ట్ చెయ్యాలంటే రైల్వేస్‌ను, పోర్ట్స్‌ను కోఆర్డినేట్ చెయ్యాలి. కేంద్ర ప్రభుత్వ శాఖలను కోఆర్డినేట్ చెయ్యాలి. కనుక రాష్ట్రప్రభుత్వం వల్ల సాధ్యం కాదు, కేంద్రం వలనే సాధ్యమవుతుంది అని మీరే చేసుకోవాలని అని చెప్పాము. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటే బాగుంటుంది అని స్పష్టంగా చెప్పాము. ఈ నాడు వారు కూడా చెప్పారు. మీ ఇష్టానికి వ్యతిరేకంగా చెయ్యము కానీ ఆర్థికంగా భారం తగ్గించడానికి సాంకేతికంగా ఆలోచించాలని చెప్పారు. దానినే మనవి చేస్తున్నాను. రైతులు అనేక సమస్యలతో బాధపడుతున్నారు. పంట పండించడం ఒక ఎత్తు, పండించిన దానికి సకాలంలో గిట్టుబాటు ధర రావడం మరొక ఎత్తుగా ఉంటోంది. ఈ సందర్భంలో ఇది కష్టమైన విషయం. మద్దతు ధర తేవడానికే కష్టాలు, నష్టాలు పడుతున్నాము. దాని మీద " మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు" అవుతుంది. డీసెంట్రలైజేషన్ వల్ల ప్రొక్యూర్‌మెంట్ నష్టాలు ఇంకా పెరుగుతాయని, కేంద్ర ప్రభుత్వం ఆ ఆలోచన మానుకుని, పాత విధానాన్నే కొనసాగించాలని మనవి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని అందరూ చర్చించి, బలపరచాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి(తాడిపత్రి)ః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ వారు మొన్నటి రోజున ప్రతిపాదించిన తీర్మానాన్ని ప్రభుత్వమే ముందుకు వచ్చి ప్రవేశపెట్టినందుకు వారిని అభినందిస్తూ, దానిని మా పార్టీ తరఫున సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. ఇప్పటికే ఒక వైపున ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఉన్నా కూడా రైతులకు తగిన న్యాయం చెయ్యలేకపోతున్నాము. చాలా మంది ఇదే శాసన సభలో చాలా సార్లు ప్రస్తావించారు. ఫుడ్ కార్పొరేషన్ వారు ధాన్యం రంగు, తేమ ఉందని కొనడం లేదనే మాట వస్తోంది. సివిల్ సప్లయిస్ వారు తగిన న్యాయం చెయ్యడం లేదు. రైతుల నుండి ధాన్యాన్ని తగిన విధంగా కొనడం లేదు. రైతుల వద్ద స్టాక్ ఉంది. బయటకు పోయే వీలు లేని పరిస్థితులలో, రైతులు ఆకలి చావులకు పాల్పడే సంఘటనల మీద సభలోచర్చించాము. మరొక సారి ఫుడ్ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వం మీద భారం వేయడం సరైనది కాదు. వాస్తవానికి మనకు టెక్నికల్ నాలెడ్జి లేదు యంత్రాంగంలో అనే మాట కరెక్ట్ కాదు. యంత్రాంగము, టెక్నికల్ నాలెడ్జి రెండూ ఉన్నాయి కానీ ఫైనాన్స్‌కు సంబంధించిన చాలా వీక్‌గా ఉన్నాము. దీనిని కూడా మెయ్యాలంటే చాలా కష్టం. 20 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలని పెట్టుకున్నా, అంత సేకరించే పరిస్థితిలో ఇప్పుడు లేము. ఏ విధంగా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ భారం భరించలేదు. ఖచ్చితంగా కేంద్రమే ముందుకు వచ్చి, పాత విధానాన్ని కొనసాగించాలి. లేకపోతే మనకు గల ఆర్థిక పరిస్థితులలో ఈ భారం మొయ్యలేము. రైతాంగానికి నష్టం వస్తుంది. తన కోసమే పండించుకున్నట్లు అవుతుంది. పాత విధానమే కొనసాగించాలని మా పార్టీ తరఫున చెబుతూ, తీర్మానాన్ని బలపరుస్తున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం అనేక సందర్భాలలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతూనే ఉంటుంది. కావలసిన పనులు చేసుకు వస్తూనే ఉంది. ప్రతి దానికీ రెజల్యూషన్ రాసి పంపాలి అనడం సరైనది కాదు. కొన్ని సందర్భాలలోసీజన్స్ ఉంటాయేమో నాకు అర్థం కావడం లేదు. గత శాసన సభ సమావేశాలలో ఆల్ పార్టీ మీటింగ్స్, ఆల్ పార్టీ కమిటీస్ అనే వారు. ఇప్పుడు ప్రతి దానికీ రెజల్యూషన్స్ అనే పద్ధతి తెస్తున్నారు. రెజల్యూషన్ పంపితే సరిపోతుందా? మంచి చెడు ఆలోచించి పర్స్యూ చేసి తెచ్చుకోవాలి. మంత్రిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మీద వత్తిడి చెయ్యడం లేదు, రాష్ట్ర ప్రభుత్వానికి ఇష్టం ఉంటే ఈ విధానం అంగీకరించవచ్చు, ఇష్టం లేకపోతే బలవంతం చెయ్యము అని వారే చెప్పారని అన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అప్పుడు ఎందుకు పెట్టారు? దాని అవసరం ఏమిటి? ఇప్పుడు దీని అవసరం ఎంతవరకూ అనేది ఆలోచించాలి. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మన వద్ద ధాన్యం షార్టేజ్ ఉంటే వారు ప్రొక్యూర్ చేసి, నిలువ చేసే పద్ధతిలో, చెడి పోకుండా చూసి, ఎక్కడెక్కడ షార్టేజ్ ఉందో, అక్కడకు పంపి, ప్రజా పంపిణీ విధానం ద్వారా అందరికీ వచ్చేట్లు, పేద ప్రజలకు ఆహార ధాన్యాలు అందేట్లు చేశారు. అదే సమయంలో రైతులు ఎక్కడ పంట పండిస్తున్నారో, వారికి మిగతా ప్రాంతాలలో ధాన్యం ఏ ధర ఉందనేది తెలియకుండా ఉంటుంది. ప్రాపర్ రేటు ఇచ్చి, మినిమం సపోర్ట్ ప్రైస్ ఇచ్చి, వారిని ఆదుకోవాలి. నీడీ పర్సన్స్‌కు తీసుకుపోవాలి అనేది ఇంతకు ముందు ఉంది. ఫుడ్ ప్రొడక్షన్ చాలా ఉంది. అన్ని ప్రాంతాలలో సెల్ఫ్ సఫిషియెంట్‌గా ఉన్నారు. ఇంతకు ముందు రవాణా ఆంక్షలు ఉండేవి. ఎక్కడ పండుతుందో అక్కడే ఉండాలి, ఆ ప్రాంత ప్రజలకు అమ్మిన తరువాతే, మిగతా స్థలాలకు పంపాలనే ఆంక్షలు ఉండేవి. ఇప్పుడు అది లేదు. ఇంతకు ముందే అన్నారు. ఫుడ్ కార్పొరేషన్ వారు మాకు ముక్క బియ్యం ఇస్తున్నారన్న మాట ఉండేది. సరైన బియ్యం సప్లయ్ చెయ్యడం లేదు, మినిమం సపోర్ట్ ప్రైస్ సరిగ్గా ఇవ్వడం లేదు, క్వాలిటీ టెస్ట్ చెయ్యడం లేదు అంటున్నారు. ఇవన్నీ కూడా ఇప్పుడు మీరు చెయ్యవచ్చు. ఇంతకు ముందు ఎఫ్.సి.ఐ ఇచ్చే దానికి, అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు మారాయి. సెల్ఫ్ సఫిషియెంట్‌గా అయ్యారు. అదే విధంగా ఇంతకు ముందున్న ఆంక్షలు తీసేశారు. ఇంతకు ముందు బయట అమ్ముకోడానికి లేదు. అది ఇప్పుడు ఉంది. దీనిని కూడా
దృష్టిలో పెట్టుకోవాలి. మన ముఖ్యమంత్రిగారు కూడా అంటూ ఉంటారు. డీసెంట్రలైజ్ చెయ్యాలంటారు. క్రొత్త సిస్టమ్‌కు పోవాలి, పాత విధానం పనికి రాదు అంటే, కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది అదే కదా? ఇంతకు ముందు గోడౌన్స్ సరిపడా లేవు.గత సంవత్సరం కూడా " మా గోడౌన్స్ నుంచి వెంటనే ఖాళీ చెయ్యండి, రైతులు పంటలు నిలువ చేసుకునే అవకాశం లేదు" అన్నారు. గత సంవత్సరం 20 లక్షల టన్నులకు సరిపోయే గోడౌన్స్ వసతి కల్పించారు. దాని కన్‌స్ట్రక్షన్ కోసం సబ్సిడీలు ఇచ్చారు. సెంట్రల్ గవర్నమెంట్ సబ్సిడీ ఇచ్చింది కనుక వారే కంట్రోల్ పెట్టుకుంటామని అన లేదు. స్టేట్ గవర్నమెంట్ ని కంట్రోల్ మీరే పెట్టుకోండి, దాని ఖర్చులో ఒక రూపాయి కలెక్ట్ చేసుకుని పెట్టుకోండి, మాకు వద్దు అన్నారు. ఇవన్నీ చేస్తున్నప్పుడు ఆలోచన లేకుండా, కొత్త సిస్టమ్ రాగానే , డెప్యూట్ చేసుకునే పద్ధతి ఒకసారి, ఉన్న సిస్టమ్‌ను చెడగొట్టే పద్ధతి కొన్ని సార్లు అవుతోంది.ఏది మంచి, ఏది చెడు అనేది ఆలోచించి తీసుకోవాలని ఇంతకు ముందు కూడా చెప్పాము. గత సంవత్సరం పంజాబ్ తరహా కావాలన్నారు. మేము తొందర పడవద్దని అన్నాము. బాగుంటుందని తీసుకువస్తున్నారు. ఈ విషయంలో మిగతా రాష్ట్రాలు బాగుందని తీసుకుంటున్నాయి. మనకెందుకు కష్టమవుతుంది. ఈ రోజున ఈ సిస్టం మీరు తీసుకుంటే, మంచి క్వాలిటీ ఏది కావాలో అది ఇవ్వండి అంటున్నారు. హ్యాండ్లింగ్ ఖర్చు ఇస్తామంటున్నారు. డబ్బు కావాలంటే అడ్వాన్స్ ఇస్తామంటున్నారు. ముక్కిపోయాయి అనే బాధ లేకుండా డైరెక్ట్‌గా ఇక్కడి నుంచి ఇక్కడికే ట్రాన్స్‌ఫర్ చెయ్యచ్చు కదా?

ఉ 11.10

ఎందుకంటే ఇంతకు ముందు మంత్రి గారు మాట్లాడుతూ మాకు ఆ రకంగా టెక్నికల్‌గా మా దగ్గర లేదు అంటున్నారు. ఇది హైటెక్ ప్రభుత్వం. ఏది కావాలంటే అది వారి దగ్గరుంది. అవసరమైన టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌ను they can engage. తరువాత అధ్యక్షా, ఎఫ్‌సిఐ వారు ఎక్కడ కొంటున్నారు? అల్టిమేట్‌గా వారి దగ్గర మెషినరీ లేదు. వారు స్టేట్‌గవర్నమెంట్ పైన, సివిల్ సప్లయ్స్ పైన ఆధారపడుతున్నారు. గత సంవత్సరం సివిల్ సప్లయ్స్, మార్క్‌ఫెడ్ ఇవన్నీ పెట్టి వారు కొన్నారు కాని డైరెక్టుగా ఎఫ్‌సిఐ ఎక్కడా కొనలేదు. ఇంతకు ముందు మన దగ్గర డిపార్టుమెంట్ వారు కొనే వారు. బియ్యం వద్దు ధాన్యం కొనాలి అని ప్లాన్

చేయడంతో రివర్స్ కొట్టి మనం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు వెళ్లి అడుక్కుని మళ్లీ బియ్యం కొనే పరిస్థితి వచ్చింది. అదే రకంగా మన రైతులకు ఏది కావాలో అని నిర్ణయం చేసే అధికారం మనకు వారు ఇస్తున్నారు. దానిని మనం సద్వినియోగం చేసుకుందాము. అందుకని రిజల్యూషన్ పాస్ చేసి మాకు అక్కరలేదు అనకుండా మీరు కొనకుండా ఊరుకోండి. ఇంతకు ముందు ఉన్న పద్ధతి వారు చేస్తాము అంటున్నారు. ఇంక రిజల్యూషన్ అవసరం ఏముంది? బలవంతంగా తీసుకోమని చెప్పడం లేదు కదా?

రవాణా కో ఆర్డినేట్ చేయడం కష్టం అంటున్నారు. కో ఆర్డినేషన్‌కు కష్టం ఏముంది? ఈ నాడు ఇంటర్నల్‌గా ఎక్కడ అవసరం ఉందో, ఏమి అవసరం ఉందో కేవలం మన దేశంలోనే కాకుండా మొత్తం ప్రపంచంలో ఎక్కడ అవసరం ఉందో ఆ డీటెయిల్స్ మీ దగ్గర లిస్టు వస్తుంది. కంప్యూటర్‌లో మనకు కనిపిస్తుంది. కాబట్టి ప్రాబ్లమ్ లేదు. డైరెక్టుగా అమ్ముకోవడాని మనకు అవకాశం ఉంది. ఇంతకు ముందు పర్మిషన్ ఇవ్వండి మేము అమ్ముకోవడానికి అంటే పర్మిషన్ ఇస్తున్నారు. రాక్స్‌కు పర్మిషన్ ఇవ్వమంటే సగం రాక్స్‌కే పర్మిషన్ ఇవ్వమని చెప్పారు. ఆ అవసరం ఏముందని మంత్రి గారిని అడుగుతున్నాను. కనీస మద్దతు ధర ఇప్పటికైనా ఇంప్లిమెంట్ చేస్తారా? ఈ రోజు రైతులకు ఏ రకంగా నష్టం జరుగుతోంది? ప్రభుత్వం మీ బాధ్యతల నుంచి తప్పించుకోవడం తప్ప రైతుకు ఏ విధంగా నష్టం జరుగుతోంది? మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఏదైతే ఉన్నదో దానిని ఇవ్వాలని మేము స్పెసిఫిక్‌గా ఉన్నాము. మీరు కొనుగోలు చేయండి. మీకు ఏదైనా వ్యత్యాసం ఉన్నట్లయితే సబ్సిడీ ఏదైతే ఉన్నదో రు.20 వేల కోట్లు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. వారు రు. 20 కోట్లు సబ్సిడీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పుడు దానిని మీరు మాక్జిమమ్ అడ్వాంటేజ్ తీసుకుని మీ దగ్గర ఎక్కువ ప్రొక్యూర్‌మెంట్ చేయండి. 4 లక్షలు ఉన్నది 70 లక్షలకు చేశారు అంటున్నారు. ఈ సంవత్సరం రు.80 లక్షలు టార్గెట్ అంటున్నారు. రు.80 లక్షలు కాదు, కోటి లక్షలకు ప్రొక్యూర్ చేయండి. వారేమీ వద్దు అని చెప్పడం లేదు. దానికి కావలసిన అడ్వాన్స్ ఇస్తాము అంటున్నారు. దానికి కావలసిన సబ్సిడీ ఇస్తాము అంటున్నారు. మీకు ఇంకా ఇబ్బంది ఏమిటి? డీ సెంట్రలైజ్ చేస్తే సామర్థ్యం పెరుగుతుందని సెంట్రల్ గవర్నమెంట్ చెప్పిందని చెప్పివారు చెప్పారు. వాస్తవం కాదా? మిగతా అన్ని విషయాలలో డీ సెంట్రలైజ్ కావాలి. రాష్ట్రాల మీద కేంద్ర ప్రభుత్వం పెత్తనం మాకు వద్దు అంటున్నారు. ఈ రోజు తీసుకోండి అంటే మాకు వద్దు, మాకు వద్దు అని చెప్పి దూరం పోవడానికి ఎందుకు ప్రయత్నం చేస్తున్నారు?

అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రం తన యొక్క బాధ్యతల నుంచి పక్కకు పోవడం సరైనది కాదు. ఆర్థిక పరంగా అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తున్నపుడు ఇవన్నీ మీరు దానికి ఆ రకంగా అక్కర్లేదు పాత సిస్టం కొనసాగిస్తామని చెబితే సరిపోతుంది. అంతేకాని దేశంలో ఉన్న సిస్టం మొత్తం మార్చండి, మాకు అనుకూలంగా మార్చమని చెప్పడం, మేము చెప్పినట్లే వారు చేయాలనుకోవడం కరక్టు కాదు. అంతే కాకుండా గత సంవత్సరం మీరు పంచలేదు. ఈ రోజు అందరూ ఒకవైపు వెళుతుంటే మీరు ఇంకో వైపు వెళుతున్నారు. గత సంవత్సరం కూడా చెప్పాను. మినిమమ్ సపోర్టు ప్రైస్ కావాలన్నప్పుడు మార్కెట్స్ డెవలప్ చేయాలి. రైతులకు రావలసిన సబ్సిడీలు ఇవ్వాలి. వారికి, వ్యాపారస్తులకు మధ్యన ఉండే పర్సెంటేజ్ అక్కడ ప్రభుత్వం భరిస్తుందని చెప్పాము. అప్పుడు దానిని క్లీనింగ్ చేయడానికి మెకానిజమ్ డెవలప్ చేశారని చెప్పాము. ఈ రోజు మన దగ్గర ఆంధ్ర ప్రాంతంలో ఆ రకమైన మార్కెటింగ్ సిస్టం లేదు. ట్రాన్స్‌పోర్ట్ సిస్టం లేదు. కాబట్టి దానిని డెవలప్ చేయండి. రైతుకు కావలసిన సదుపాయాలు కలుగచేయవలసిన చర్యల గురించి అడగండి. ఈ రోజు ఉన్నటువంటి దానిని బట్టి రిజల్యూషన్ చేసి పంపించడం మంచిది కాదని, మనం మన బాధ్యతల నుంచి తప్పించుకోవడం బాధ్యతా రహితమని రిజల్యూషన్ అక్కర్లేదని చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు డైరెక్టుగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ సిస్టం అక్కర్లేదు ఓల్డ్ సిస్టం కంటిన్యూ చేయమని చెప్పండి. వారు బలవంతం చేయరని చెప్పి మనవి చేస్తూ ఈ రిజల్యూషన్ అవసరం లేదని, ప్రతి దానికి రిజల్యూషన్ అవసరం అని చెప్పడం సరయింది కాదని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశ పెట్టిన ఎఫ్‌సిఐ కొనుగోలుకు సంబంధించిన తీర్మానాన్ని సిపిఎమ్ పార్టీ తరఫున ప్రధానంగా బలపరుస్తున్నాను. వివిధ రకాల పక్షాల నుంచి మాట్లాడిన పెద్దలు అనేక విషయాలు మాట్లాడారు. నేను ఈ సందర్భంగా ఒక వివరం చెప్పదలచుకున్నాను. ఒక మహానుభావుడు కవిత చెప్పాడు . మనం ఆ పదాల వెనుక ఏ రకమైన భావనా జాలం ఏ రకమైన స్వార్థ బుద్ధి దాగి ఉందో ఏ ప్రయోజనాలు ఆశిస్తున్నాయో ఆ పదాలు కాని నేను అటువైపు పోను. కాని తమరికి ఒక్కవిషయం చెప్పదలచుకున్నాను. పోయిన వేసవి సీజన్ చూశాము. ముఖ్యమంత్రిగారు, మంత్రి గారు, ప్రతిపక్షాల వారం అందరమూ మార్కెట్లు తిరిగాము. మార్కెటింగ్ వచ్చిన తరువాత మార్చి నెలాఖరు నుంచి ఏప్రిల్ చివరి వరకు ఎఫ్‌సిఐ రంగంలోకి రాలేదు. ఒక్క సివిల్ సప్లయ్స్ మాత్రం ముందుకు వస్తే ధాన్యానికి గిట్టుబాటు ధర రాలేదు. అడ్డిగకు పావుశేరు తీసుకున్నారు. అంత క్లిష్ట పరిస్థితులలో ఎఫ్‌సిఐని కలక్టర్ గారు ప్రభుత్వం ద్వారా వత్తిడి తెచ్చి ఎఫ్‌సిఐని రంగంలోకి దింపితే ఎఫ్‌సిఐతో బాటు సివిల్ సప్లయ్స్ ఖరీదు చేసింది. కొద్దిగా రైతుకు దక్కింది. రెండు విధాలుగా పదును ఉన్న కత్తి ఎఫ్‌సిఐ. కత్తితో మెడ కోసుకోవచ్చు. కూర తరిగి వండుకోవచ్చు. ఎఫ్‌సిఐ మార్కెట్లో ఉండడం వల్ల ప్రైవేటు ఏజన్సీల గుత్తాధిపత్యం దోపిడీని అరికట్టడానికి ఉపయోగపడుతుంది. ఇప్పుడు మంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానం సరైనది. సివిల్ సప్లయ్స్ ఒక్కటే కొనండి అంటే ఎఫ్‌సి ఐ ఎక్కడకు పోవాలి? ఎప్పటినుంచో ఎస్టాబ్లిష్ అయి ఉన్న ఎఫ్‌సిఐ ఏజెన్సీ మొత్తం వింగ్ ఏమి చేస్తుంది? నేను అడుగుతున్నాను. ఇది ఇట్లా ఉంటే దానిలో ధాన్యం పెట్టడానికి ఇబ్బందులు వస్తే ముక్కిన ధాన్యం అని కొందరు తీసుకోరు. కొంతమంది ధాన్యం బాగోలేదని చెబుతున్నారు. ఇన్ని ఇబ్బందుల మధ్య మన పరిపాలనాపరమైన చర్యలలో ఉన్న ఇబ్బంది. దానిని సరిచేసుకోలేకపోతున్నాము. ఎలుకలు ఉన్నాయని ఇల్లు కూలగొట్టుకోలేము కదా. తేమ విషయం కాని, ఇతర విషయాలలో కాని ఎఫ్‌సిఐ రంగంలోనుంచి తప్పుకుంటే కేంద్ర ప్రభుత్వానికి జోక్యం ఉంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- నాదొక చిన్న ఇన్‌ఫర్మేషన్.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఐ యామ్ నాట్ ఈల్డింగ్. మీరు మాట్లాడుతున్నప్పుడు నేను మాట్లాడలేదు. ఇన్‌ఫర్మేషన్ ఉంటే తరువాత ఇవ్వండి.

అధ్యక్షా, నేను అనేది రాష్ట్రాలకు సంబంధించిన పరిస్థితి నిన్ననే ఆర్థిక మంత్రి గారు మూడున్నర గంటలసేపు చెప్పారు. మేమంతా వాకౌట్ చేశాము. పరిస్థితి మీకు అర్థం అయింది. ఆర్థిక పరిస్థితి ఈ రకంగా ఉంటే ఆర్థికంగా ఇచ్చే డబ్బు కేంద్రప్రభుత్వం దగ్గర ఉంటే రాష్ట్రాలు నామ మాత్రంగా ఉన్నాయి. ఓ డి తీసుకువచ్చి వెళ్లతీసుకుంటున్నాము. మేమే ఇస్తామని చెప్పి పోయిన సారి సుమారు ఒక లక్ష క్వింటాల్స్ ఖరీదు చేద్దామంటే 70 వేల క్వింటాల్స్ అయిపోలేదు. సివిల్ సప్లయ్స్, ఎఫ్‌సిఐ ఇద్దరూ కలసినా. రాష్ట్ర ప్రభుత్వానికి తగిన ఏజెన్సీ లేకపోతే, ఉన్న ఏజెన్సీ తీసి వేస్తే ఎలా? కేంద్రాన్నో, ఇంకొకరినో పాలకులనో తప్పు పట్టేది కాదు. ఉన్న సిస్టమ్‌ను కొన్ని రాష్ట్రాలు ఒప్పుకున్నాయని ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పారు. ఆ విషయం నాకు పూర్తిగా తెలియకుండా ఏదో చెప్పాలనుకున్నా అది బాధ్యతల నుంచి తప్పుకోవడం అవుతుంది. ఎఫ్‌సిఐ కొనకుండా ఉండడం అంటే అదీ దక్కదు. ఈ రోజు రాష్ట్రానికి సంబంధించిన విషయాలలో కూడా మద్దతు ధర, గిట్టుబాటు ధర రాకపోతే కాటన్ మొత్తం మహారాష్ట్రలో ప్రభుత్వమే పర్చేజ్ చేసింది.
ఉ.11.20

బెంగాల్‌కు హౌస్ కమిటీ తరఫున వెళ్లాము. అక్కడ రైతుకు గిట్టుబాటు ధర రాకపోతే క్వింటాల్‌కు వచ్చే వేరియేషన్ ధరను ప్రభుత్వమే యిస్తుంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరొక వైపు కేంద్రప్రభుత్వం యఫ్‌సిఐ ద్వారా ఖరీదు చేయడం వల్ల , రైతుకు లాభం కలుగుతుంది. ధాన్యం రవాణాలో లిబరలైజేషన్ రావడం వల్ల ధాన్యాన్ని ఎక్కడికైనా తీసుకుపోవచ్చునని అన్నారు. అంటే ధాన్యాన్ని రైతు తీసుకుపోడు. ఏజెంట్ లేదా వ్యాపారి తీసుకుపోతాడు. వ్యాపారి రైతును నిలువునా దోచుకుంటాడు కదా.

యఫ్‌సిఐ వుండడం వల్ల మేలు జరుగుతోంది. యఫ్‌సిఐ లేకపోతే రైతుకు దిక్కు ఎవరు? రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మనకు తెలుసు. అధ్యక్షా, డిసెంట్రలైజేషన్ అనేమాట అంటున్నారు. డిసెంట్రలైజేషన్ అనేది ఉపయోగకరమైన మాట, అందరం హర్షిస్తున్నాము. కేంద్రప్రభుత్వ నియంతృత్వం వుండకూడదని, డిసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ వుండాలని అనేకమంది రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఆర్థికపరమైన వనరుల విషయంలో డిసెంట్రలైజేషన్ చేయడంవల్ల ఆర్థికపరిపుష్టి పెరగడానికి అవకాశం వుంటుంది. ఈనాడు రు. 65 వేల కోట్లతో మన దేశ రక్షణ విభాగం నడుస్తూ వుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రాష్ట్ర ఆర్థిక విధానం ఎలా వుందో మనందరికి తెలుసు. కేంద్రం యఫ్‌సిఐ ద్వారా ఖరీదు చేసి తప్పకుండా ఆదుకోవాలి. అది భావ్యం కూడా. లాభాలు వచ్చిన చోట డబ్బు రాబడతామని, నష్టాలు వచ్చినచోట ఏజెన్సీని తీసివేస్తామని అంటే, వున్న ఏజెన్సీలు ఎక్కడికి పోతాయి? ఈ వ్యవస్థ ఎక్కడికి పోతుంది? వీటికి ప్రత్యామ్నాయం లేకుండా వుంది. యఫ్‌సిఐని మూసివేయడం అంటే, రైతును నట్టేట ముంచడమే. ప్రపంచ బ్యాంక్ విధానాలను అమలు చేస్తామని ప్రభుత్వం ఒప్పుకుని వుండడం వల్ల , దానిలో భాగంగానే యివన్నీ చేస్తున్నారు. కావాలంటే ఆ వెబ్‌సైట్‌ను తెరవండి. ఇది రైతు వ్యతిరేక చర్య, రైతులను యింకా ఆత్మహత్యలకు గురి చేసే చర్య. అందువల్ల ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాము. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిన అవసరం వుంది. రాజశేఖరరెడ్డిగారు ఈ తీర్మానానికి సంబంధించి ప్రతిపాదన పెట్టిన తరువాత మంత్రిగారు రియాక్ట్ అయి ఈమేరకు వచ్చినందుకు ధన్యవాదాలు. ఈ తీర్మానాన్ని మా సిపిఐ(యం) తరపున ఏకగ్రీవంగా బలపరుస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, యాక్సెప్ట్ చేసిన స్టేట్స్‌లో బెంగాల్, అస్సాం వున్నాయి. వారి పార్టీ అక్కడ అధికారంలో వుంది. నర్సింహయ్య గారిని అక్కడి విషయాలు తెలుసుకోమనండి. వారు ఏ రకంగా రియాక్ట్ అయ్యారో తెలుసుకుంటే బాగుంటుంది.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఇల్లెందు): అధ్యక్షా, సివిల్ సప్లయ్స్ మినిస్టర్ గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ తరపున నేను బలపరుస్తున్నాను. ఇప్పటికే ఉన్న అవకాశాలను సక్రమంగా వినియోగించుకోక, సరియగు అజమాయిషీ లేక రైతులకు చాలా యిబ్బందులు కలుగుతూ, అన్యాయం జరుగుతోంది. అటువంటి సమయంలో కేంద్రప్రభుత్వం యఫ్‌సిఐని కొనుగోలు చేయవద్దని ఆంక్షలు విధించడంవల్ల రైతులకు భారం మరింత ఎక్కువ అవుతుందనే విషయం మనం గుర్తించాలి. ఆ సందర్భంగా ప్రభుత్వం ఈ తీర్మానంతో ముందుకు వచ్చిందని నేను భావిస్తున్నాను. ఈ తీర్మానాన్ని నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి(నందికొట్కూరు): అధ్యక్షా, రైతు పరిస్థితి అధ్వాన్నంగా తయారైన ఈ క్లిష్ట పరిస్థితుల్లో యఫ్‌సిఐ కొనుగోలు విధానాన్ని, ప్రొక్యూర్‌మెంట్ పాలసీని మార్చాలని, ధాన్య సేకరణకు స్వస్తి చెప్పాలనే విధానం చాలా తీవ్ర సమస్య అధ్యక్షా. పత్తి రైతులు ఈరోజున నష్టాలకు గురై, పత్తి వేసుకోవాలా, వద్దా అనే కన్‌ఫ్యూజన్‌లో వున్నారు. అదే రకంగా ఈనాడు నూనెగింజల దిగుమతులు ఎక్కువై , నూనెగింజలు పండించే రైతులు అయోమయ పరిస్థితుల్లో, గిట్టుబాటు ధర లేక వున్నారు. అంతే కాకుండా ఈనాడు మిర్చి వేస్తున్న రైతులు కూడా గిట్టుబాటు ధరలు లేక, యిన్‌పుట్ కాస్ట్ బాగా పెరిగి దిగజారిన పరిస్థితిలో వుండగా , ఆంధ్ర రాష్ట్రం మొత్తం దేశానికే బియ్యాన్ని సప్లయ్ చేసే పరిస్థితిలో వుంది. మనకు మొత్తం యిరిగేషన్ క్రింద వున్న ల్యాండ్‌లో దాదాపు 70 శాతం ల్యాండ్‌లో ప్యాడీ సాగుచేస్తున్నాము. ఈనాడు ఉత్తరప్రదేశ్‌లో గాని, బీహార్, పంజాబులలో గాని ప్యాడీ వేయాలా , వద్దా అని ఆలోచించే పరిస్థితుల్లో ఈయొక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బియ్యం సేకరణ విధానాల వల్ల వారు కూడా గోధుమపంటతోబాటు బియ్యం పండించే స్థాయికి వచ్చారు. యుపి, పంజాబ్, హర్యానా ప్యాడీ ఎక్కువగా వేసే అలవాటు వున్న

రాష్ట్రాలు కాదు. అయినా మిగతా రాష్ట్రాలకు ఎక్స్‌పోర్ట్ చేసే సౌలభ్యం, ధాన్య సేకరణ విధానాల వల్ల వారు కూడా బియ్యం పండించే స్థాయికి వచ్చారు. ఈనాడు రైతు పొగాకును పండించుదామంటే పొగాకుకు భవిష్యత్తు లేదు. పత్తిని పండిద్దామంటే, పురుగుల మందు ఒక చేత్తో పట్టుకొని మరొక చేత్తో పత్తి పండించవలసి వస్తోంది. పంట పండకపోతే అదే చేత్తో పురుగుల మందు త్రాగి చనిపోతున్నారు పత్తి రైతులు. మిర్చి రైతులు కూడా అయోమయ పరిస్థితిలో వున్నారు. తాము పెట్టిన పెట్టుబడి, లేదా తాము అప్పుచేసి ఫెర్టిలైజర్స్, సీడ్స్ కొనడం, అందుకోసం అధిక వడ్డీలకు ప్రైవేట్ మనీ లెండర్స్ దగ్గర అప్పు తెచ్చి వ్యవసాయం చేయడం, ఏ రకమైన పంట వేస్తే గిట్టుబాటు ధర వచ్చి చేసిన అప్పులన్నీ తీరతాయి అని ఆలోచిస్తే, అది కూడా ఒక పెద్ద సమస్యగా వుంది. ఈనాడు మనం చూసినట్లయితే, దేశంలోని డిమాండ్ అండ్ సప్లయ్ మీద ఆధారపడకుండా, ప్రపంచ వాణిజ్య సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాల వల్ల అంతర్జాతీయ స్థాయిలో వున్న డిమాండ్ అండ్ సప్లయ్ మీద ధరలు ఆధారపడే పరిస్థితిలో , కేంద్రప్రభుత్వం ఈ రకమైన నిర్ణయానికి రావడం దారుణమైన విషయం . ఇదే రకంగా గనుక జరుగుతే వరికి కూడా క్రాప్ హాలిడే ప్రకటించవలసిన అవసరం ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నాను. బిజెపి గౌరవసభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ ' ఇది తప్పు కాదు. రాష్ట్రాలే భరిస్తాయి ' అని చెప్పడం కంటే దారుణం మరొకటి లేదు. మార్కెట్ గురించి, సప్లయ్ డిమాండ్ గురించి, ఫుడ్ హ్యాబిట్స్ గురించి, ఈదేశంలో వున్న వ్యవసాయ పద్ధతులను గురించి , గిట్టుబాటు ధరలను గురించి, యిన్‌పుట్స్ గురించి, ఉత్పత్తి ఖర్చులను గురించి చూసినట్లయితే రైతు ఏవిధంగా రూరల్ యిన్‌డెటెడ్‌నెస్, అంటే అప్పుల ఋణ భారంతో మగ్గుతున్నాడనేది బోధపడుతుంది. ఇవన్నీ అర్థం చేసుకోకుండా మాట్లాడడం తప్పు అని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది చాలా దారుణమైన పరిస్థితి. ఈనాడు ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఉత్తర భారతం అంతా గోధుమ సేకరణ మీదనే తమ బ్రతుకుతెరువు సాగిస్తున్నారు. అదే రకంగా దక్షిణాదిలో ఆంధ్రరాష్ట్రంతోబాటు ఒరిస్సాలోని కొన్ని భాగాలు, తమిళనాడు, కర్నాటక, కేరళ, ఇటువంటి రాష్ట్రాలు అదేబాటకు వస్తాయి. ధాన్య సేకరణ రిస్క్ ఫ్రీ. మిగతా పంటలు పండించే రైతులను కూడా మనం గోధుమ, బియ్యం పంటలపైపు మరలించడం జరిగింది. ఆంధ్రరాష్ట్రంలో సుమారు 57 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం వుంటే, అందులో సుమారు 39 లక్షల ఎకరాల భూమిలో వరి పంట వేసుకొని రైతులు బ్రతుకుతెరువు సాగిస్తున్నారు. బిజెపి సభ్యులు రైతు నష్టపోడు అని ఏరకంగా చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు.

ఉ.11.30

మనం ఈ రాష్ట్రాన్ని బ్రతికించుకోవాలన్నా, ఈ రాష్ట్రంయొక్క గ్రోత్ రేట్ జియస్‌డిపి, నేషనల్ గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్షన్‌తో పోల్చుకుంటే , అభివృద్ధిని సాధించాలంటే రైతు బాగుపడితేనే ఈయొక్క అభివృద్ధి సాధ్యపడుతుంది. యఫ్‌సిఐ ప్రొక్యూర్ చేయకపోతే ఏరకంగా ఈయొక్క పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఎక్కడికి తీసుకువెళ్లి అమ్మాలి? అమెరికాలో అమ్ముకోవాలా లేక యూరోప్‌లో అమ్ముకోవాలా, ఏ రకంగా అమ్ముకోవాలో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా యఫ్‌సిఐ దగ్గర యిప్పటికే ఎన్నో లక్షల టన్నుల ధాన్యం ప్రొక్యూర్ చేయబడి రిలీజ్ చేయబడకుండా మూలుగుతున్నాయి. ఒరిస్సాలో స్టార్వేషన్ డెత్స్ జరుగుతే సుప్రీంకోర్టు, కేంద్రప్రభుత్వాన్ని '' మీరు ఫుడ్ సెక్యూరిటీ లేకుండా చేశారు. మీరు పేద వర్గాలకు , అర్థాకలితో వున్న వారికి అన్నం పెట్టే పరిస్థితి లేకుండా చేయడం అన్యాయం '' అని ఫైండింగ్ యిచ్చి ఆరు నెలలు కూడా కాలేదు. ఈనాడు తిరిగి యఫ్‌సిఐ ద్వారా తాము ప్రొక్యూర్ చేయము అని '' మీ ఖర్మకు మీరు ఏమి చేస్తారో చేయండి'' అని రాష్ట్రాల మీద వొదిలిపెట్టడం అంటే ఇంతకంటే దారుణం మరొకటి వుండదు. దీనిపైన మనందరం ఖచ్చితంగా, కలిసికట్టుగా , రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి. పత్తి రైతులు మునిగిపోయారు. పొగాకు రైతులు సర్వనాశనం అయినారు. మిగతా పంటలు పండించే రైతులు కూడా సర్వనాశనం అయిపోయిన పరిస్థితుల్లో ఇంతకంటే గత్యంతరం లేదు, వేరే మార్గం లేదు. యఫ్‌సిఐ ప్రొక్యూర్ చేస్తే రైతుకు కొంతయినా ఆత్మస్థయిర్యం వుంటుంది. ఇంత పెద్ద ఎత్తున వరి పైన ఆధారపిన మన రాష్ట్రానికి ఇది గొడ్డలిపెట్టుగా నేను భావిస్తున్నాను. ఈ తీర్మానానికి పూర్తి స్థాయిలో నామద్దతును తెలియజేస్తున్నాను. ఈనాడు ఈ రాష్ట్రంలోని రైతు దిక్కుతోచని పరిస్థితుల్లో వున్నాడు. అగమ్యగోచరమైన పరిస్థితుల్లో ఎక్కడికి పోవాలో, ఏ పంట వేయాలో తెలియని అయోమయ పరిస్థితిలో వున్నాడు. Indian agriculture is on cross roads now.

ఈ పరిస్థితుల్లో ఈ రిజొల్యూషన్‌ను తీసుకురావడాన్ని నేను అభినందిస్తున్నాను. ఈ రిజొల్యూషన్‌కు లెజిస్లేటర్స్ నుండే గాక రాష్ట్ర వ్యాప్తంగా కూడా నూటికి నూరు శాతం మద్దతు వుంటుందని తెలియజేస్తున్నాను. కేంద్రప్రభుత్వం ఇటువంటి అన్యాయమైన నిర్ణయాన్ని మార్చుకోకపోతే , రైతులందరూ ఐకమత్యంతో ఫైట్ అవుట్ చేయవలసి వుంటుందని తెలియజేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ కె. రామచంద్రరాజు(ఉండి): అధ్యక్షా, ఈనాడు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. రైతులయొక్క పరిస్థితిని అర్థం చేసుకొని, మన రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే వుద్దేశంతోనే రాష్ట్రంలో యఫ్‌సిఐ ధాన్యాన్ని ప్రొక్యూర్ చేయాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకొని రావడం కోసం ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. గత సంవత్సరం రైతుల పరిస్థితిని చూస్తే చాలా అధ్వాన్నంగా వుంది. మన ముఖ్యమంత్రిగారు పదేపదే యఫ్‌సిఐ ధాన్యాన్ని ప్రొక్యూర్ చేసి రైతులను ఆదుకోవాలని ఒత్తిడి తెచ్చినప్పుడు, యఫ్‌సిఐ వివిధ కోణాలనుండి జవాబు యివ్వడం జరిగింది. " గోడౌన్స్ ఖాళీ లేవు. చాలా యిబ్బందులు వున్నాయి" అని చెప్పడం జరిగింది. రైతుల పరిస్థితి అధ్వాన్నంగా వున్న దృష్ట్యా కేంద్రం నిర్ణయించిన మద్దతు ధర రు. 400 నుండి రు. 410 దాకా వుండగా, రు. 300 కే అమ్ముకునే పరిస్థితి వచ్చింది. చిన్న రైతులు ఎంతో నష్టపోయారు. యఫ్‌సిఐని 1965లో పెట్టినప్పుడు , తమకు కావలిసిన ఆహారధాన్యాలను సేకరించాలనే వుద్దేశంతో, రైతులకు ఎకరానికి 5 బస్తాలు లెవీ వేసి ఆనాడు రైతులను నష్టపెట్టి ప్రొక్యూర్ చేశారు. ఈనాడు రైతాంగానికి అవసరం వచ్చింది. మన దేశంలో నూటికి డెబ్బయ్ మంది వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు. ఇండస్ట్రీస్ కంటే వ్యవసాయం మీదనే ఎక్కువ మంది ఆధారపడి వున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయం మీదనే ఎక్కువ ఆదాయం వస్తుందని మనవి చేస్తున్నాను. ప్రొక్యూర్ మెంట్‌కు సంబంధించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీరు చేయండంటే, మీరు చేయండని వాదించుకుంటే, రైతులు నష్టపోయే పరిస్థితి వస్తుంది. ఇటువంటి భిన్నాభిప్రాయాలు రావడానికి వీలులేదు. రైతు పండించే రెండవ పంట చేతికి వస్తూ వుంది. యఫ్‌సిఐ తీసుకుంటుందో లేదో అని రైతు మధ్యదళారీలకు అమ్మే పరిస్థితి వుంది. ముఖ్యమంత్రిగారు పదేపదే రిక్వెస్ట్ చేస్తే తాము తీసుకుంటామని చెప్పారు. అయిన కాడికి ధాన్యం తీసుకొని, తరువాత మిల్లర్లకు యిచ్చింది. గతసంవత్సరం వేల, కోట్ల రూపాయలు రైతులు నష్టపోయారు. మనం తీసుకొని చేయడంలో తప్పులేదు. ప్రజల అవసరాలను, రైతుల నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి, పేదప్రజల నష్టాన్ని గుర్తించి తీర్మానం చేయడంలో నష్టం లేదు. మనమందరం రైతు కుటుంబాల నుండి వచ్చాము. రైతుల మీద ఆధారపడ్డాము. తీర్మానం చేయడంలో ఏవిధమైన తప్పు లేదు. దీన్ని అన్యధా భావించకూడదు. యఫ్‌సిఐ నిర్లక్ష్యం వల్లనే గత మూడు సంవత్సరాలుగా ఆహారధాన్యాల నిల్వలు పెరిగాయి. గత మూడు సంవత్సరాలుగా ఆహారధాన్యాలను ఎక్స్‌పోర్ట్ చేయడంలేదు. 7 కోట్ల టన్నులు నిల్వ వున్నా ఎక్స్‌పోర్ట్ చేయలేదు. కానీ ఎప్పటికప్పుడు ఎక్స్‌పోర్ట్ చేయాలి. నష్టం రావచ్చు. కొన్ని కోట్ల రూపాయల నష్టం వచ్చినా రైతుల సంక్షేమం కొరకు ఎక్స్‌పోర్ట్ చేయాలి. ఎక్స్‌పోర్ట్ చేయడం గత మూడు సంవత్సరాలుగా మానివేయడం వల్ల నిల్వలు పెరిగిపోయాయి. తప్పకుండా రైతులను ఆదుకోవాలి. పంట చేతికి రాబోతోంది కనుక ముందుగానే నిర్ణయం తీసుకొని రైతులనుండి యఫ్‌సిఐ కొనాలి. యఫ్‌సిఐ కొనితీరుతుంది అని పాలసీ నిర్ణయం తీసుకుంటే రైతులు నష్టపోకుండా కనీస మద్దతు ధర అయినా పొందగలుగుతారు. ఈ తీర్మానాన్ని దృష్టిలో వుంచుకొని కేంద్రప్రభుత్వం వ్యవహరించాలని కోరుతున్నాను. నేను మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

ఉ 11.40

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, గత సంవత్సరం రబీ చాలా బఫర్ స్టాక్స్ రావడం వల్ల పంటలు పండడం వల్ల మార్కెట్ యార్డులలో రైతులు పడ్డ ఇబ్బందులు చూసి అపోజిషన్ పార్టీ విజిట్ చేయడమే కాకుండా ముఖ్యమంత్రి గారు, సంబంధిత మంత్రులు కూడా విజిట్ చేయడం రైతులకు గిట్టుబాటు ధరలు రావడంలో ఎఫ్‌సిఐ ఏ రకంగా ఎనౌన్సు చేస్తున్నదో ఆ విధంగా ఇంప్లిమెంట్ చేయడంలో కొన్ని చోట్ల రైతులను ఇబ్బందులు పెడుతున్నది. మాయిశ్చరైజర్ పర్సెంటేజ్ ఎక్కువ ఉందని, దానిని అంతా బయటకు తీయాలని తీసి వేసిన తరువాత రిజెక్టు చేస్తే రైతులు నానా అవస్థలు పడ్డారు. ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్

చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన కరక్టుగా లేకపోవడం కూడా ఈ రోజు మనం గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. ఎమ్.పి లు డెలిగేషన్ కూడా గవర్నమెంటాఫ్ ఇండియా ప్రైమ్ మినిస్టర్ గారి వద్దకు, సివిల్ సప్లయ్స్ మినిస్టర్ గారి దగ్గరకు పంపించింది. ఈ రోజు ఎన్.డి.ఏ లో భాగస్వామ్యం అయ్యి పెద్ద సంఖ్యలో ఉన్న తెలుగు దేశం పార్టీకే ఇబ్బందికరమైన పరిస్థితి కేంద్రప్రభుత్వం తెచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకుని ఈ సారి మా పార్టీ బాగా ఆలోచన చేసి మా పార్టీ నాయకులు ఈ ప్రతిపాదన తేవడం జరిగింది. దానికి ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందించి ప్రభుత్వ పక్షాన ఈ రిజల్యూషన్ పెట్టడం అన్నది మేము అభినందిస్తున్నాము.

ఎందుకంటే ఇంద్రసేనారెడ్డి గారు ఆందోళన పడిపోతున్నారు. ఏదో జరిగిపోతుంది ఏదో అయిపోతుందని అనుకుంటున్నారు. ఇటీజ్ ఎ కంటిన్యుయస్ ప్రాసెస్. బఫర్ స్టాక్స్ ఎక్కువ పంటలు వస్తున్నాయి కనుక మర్చిపోతున్నారు కాని దేర్ వర్ డేస్ రాష్ట్ర ప్రభుత్వాల తలపైన కూర్చుని కేంద్ర ప్రభుత్వం కోటా ఇవ్వాలని చెప్పి ప్రాణాలు తీశారు. రైతులక ఎక్కువ ధర ఇచ్చి స్టేట్ గవర్నమెంట్ కొని కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వవలసిన పరిస్థితి కూడా ఉంది. ఈరోజు పంటలు ఎక్కువ వస్తున్నాయి. రైతులు అమ్ముకునే పరిస్థితి లేకుండా ఉంది. ఫ్రీ జోన్ చేసి ఎక్కడికైనా వెళ్లి అమ్ముకున్నా దాని వల్ల థర్డ్ పర్సన్‌కు దళారీలకు అవకాశం కల్పించినవారం అవుతున్నాము. ఈ రిజల్యూషన్ ద్వారా కోరేది మీరు బేసిక్‌గా మినిమమ్ సపోర్టు ప్రైస్ ప్రొటెక్ట్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తన వంతు బాధ్యత తాను నిర్వహించాలి. ఆ పాలసీలో మార్పు తేకూడదు అని మా కోరిక. అంతే కాకుండా దయచేసి ఒక్కసారి జ్ఞాపకం చేసుకోండి. చాలా కాంట్రవర్షియల్ స్టేట్‌మెంట్స్ వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ఒకటి చెబుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఒకటి చెబుతున్నది. మా వంతు డబ్బు మేము స్టేట్‌గవర్నమెంట్‌కు పంపించాము, కాని స్టేట్‌గవర్నమెంట్ షేర్ వారు ఇవ్వలేదు కాబట్టి చక్కగా జరగడం లేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పొరపాటైనా, రాష్ట్ర ప్రభుత్వం పొరపాటైనా ఒక్కటి మాత్రం నిజం. ఎఫ్‌సిఐ కొనుగోలు సెంటర్స్ చాలా జాప్యంతో, ఎంతో ప్రెజర్ తరువాత కానీ ఈ రాష్ట్రంలో రాలేదు. వీటిని అన్నిటిని గమనించిన తరువాత రాజకీయాలకు అతీతంగా రైతులకు ప్రాధాన్యతనిస్తూ, వారి వెన్ను విరవకుండా కాపాడడానికి కనీస మద్దతు ధర లభించేలా దానిని ఈ హౌస్‌లో వచ్చినప్పుడు దానికి సెకండ్ ఒపీనియన్ ఉండకూడదు. I really complement the Government. అపోజిషన్ పార్టీ వారు ప్రపోజ్ చేసిన దానిని అడాప్ట్ చేసుకుని వారు ముందుకు వెళుతూ ఈ రిజల్యూషన్ తీసుకువస్తున్నందుకు సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నాను. దీనిని ఏ రకంగానైనా కేంద్ర ప్రభుత్వం తో ఇంప్లిమెంట్ చేయించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా మీ వంతు కృషి ఈ ప్రొక్యూర్‌మెంట్‌లో గవర్నమెంట్ కమిట్‌మెంట్ ఉండాలన్నది కూడా మీతో మనవి చేస్తున్నాను. కనుక దీనిలో ఇంకో రకమైన ఆలోచన లేకుండా ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. అది ఇంపార్టెంట్ కాదు. ఈ రోజు రైతులు ఈ పరిస్థితులలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. బైరెడ్డి రాజశేఖర రెడ్డి గారు చెప్పారు. మా భాష మాట్లాడారు. చాలా సంతోషం. ఈ రోజు రైతుల పరిస్థితి దయనీయంగా ఉన్న సమయంలో ఏకాభిప్రాయం మినహా దాని పైన రెండవ అభిప్రాయం ఉండకూడదు అని మనవి చేస్తున్నాను. దీనిని యునానిమస్‌గా పాస్ చేయడానికి ప్రతి పార్టీ, ప్రతి సభ్యుడు దీనికి తోడ్పడాలని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. అప్పలసూర్యనారాయణ:- అధ్యక్షా, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా, వరి పండించిన రైతులకు కనీస మద్దతు ధర లభించేట్లు ఈ నాడు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఒక మంచి ఉద్దేశంతో ఒక రిజల్యూషన్ ప్రవేశ పెట్టింది. దానిని పూర్తి స్థాయిలో మనం అందరమూ బలపరుస్తున్నాము. ముఖ్యంగా శాసన సభలో ప్రజల తాలూకా ఆలోచనను రిఫ్లెక్ట్ చేసి విధానంలో మనం ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. ఈనాడు రాష్ట్రంలో బల్క్ పర్చేజర్‌గా, మన స్టేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అదే విధానంలో పూర్తి స్థాయిలో ఆనాడు ఉన్నటువంటి ఎఫ్‌సిఐ తన తాలూకా కంటిన్యుయిటీని ఉంచాలి అన్నది మన ప్రజల ఆలోచన. ముఖ్యంగా రైతుల ప్రయోజనాలు చూసిన తరువాత కన్స్యూమర్ తాలూకా ప్రయోజనం చూసిన తరువాత ఈ విధానం చాలా ముఖ్యమైనది. సరయిన విధానం కూడా. ఎందుకంటే కన్స్యూమర్‌కు కూడా కాన్ఫిడెన్స్ వస్తుంది. రైతులకు కూడ కాన్ఫిడెన్స్ వస్తుంది.

అయితే ముఖ్యంగా డీసెంట్రలైజ్, సెంట్రలైజ్ అన్న విషయాలలో కొంతమంది తమ అభిప్రాయాలు చెప్పారు. డీసెంట్రలైజ్ అన్నది కొన్ని విషయాలలో అవసరం ఉంటుంది. సెంట్రలైజ్ అన్నది కొన్ని విషయాలలో అవసరం ఉంటుంది. ఈనాడు సెంటర్‌కి చూసుకునేటప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చూసుకున్నా మార్కెట్లో ఇంటర్నేషనల్ లెవల్లో పర్చేజింగ్ చేయాలన్నా ఒక పాలసీ ద్వారా ఫుడ్ సెక్యూరిటీ ప్రొవైడ్ చేయాలన్నా మనం డెఫినిట్‌గా ఈ సెంట్రలైజ్ పాలసీ బల్క్ పర్చేజర్‌గా ఉండవలసిన అవసరం ఉంది. ఈ సందర్భంగా ఒక విషయం తెలియజేస్తున్నాను. రష్యా సూపర్ పవర్ అయింది. అయినప్పటికీ కూడా రష్యా దెబ్బ తింది. మరొకసారి చరిత్ర చూస్తే సూపర్ పవర్ అయిన రైతుల ప్రయోజనాలను, అదే విధంగా కష్టమ్స్, ఆ ఫుడ్ కూడా ప్రొవైడ్ చేయలేనప్పుడు గవర్నమెంట్స్ కొలాప్స్ అవుతాయి. ఇటువంటి పరిస్థితులలో ఈనాడు ప్రజలకు ఫుడ్ అన్ని విధాలుగా ఉండాలి. నేను ఒక్కటే చెబుతున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ ఖచ్చితంగా ఆ యొక్క డి స్ట్రిబ్యూషన్ సిస్టం క్రమబద్ధం చేసుకోకుండా ఏ రాష్ట్రంలో కూడా ఫుడ్‌కి షార్టేజ్ రాకుండా క్రమబద్ధమైన విధానాన్ని సమకూర్చగలుగుతాము అనుకున్నప్పుడు ఈ ఫుడ్ విధానంలో సెంట్రలైజ్డ్ పాలసీ చాలా అవసరం అన్నది నా అభిప్రాయం అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అటువంటి పరిస్థితులలో సెంట్రలైజ్డ్‌గా ఈ విధానాన్ని మనం ముందుకు తీసుకు పోవలసిన అవసరం ఉంది. అదే సందర్భంలో మనం సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ పెట్టుకున్నాము. మన బడ్జెటు గురించి ముందుగా ఇంటరాక్ట్ అయ్యి ప్రజల ముందుకు వెళ్లాము. ప్రజలు వారి అభిప్రాయాలు చెబుతూ వ్యవసాయానికి, ఇరిగేషన్‌కు, అదే విధంగా రైతుల ప్రయోజనాల కోసం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కావాలని తెలియచెప్పిన తరువాత ఆ మార్కెట్ ఇంటర్‌వెన్షన్ అన్నదాని మీద ముందుగా రు. 10 కోట్లు బడ్జెటులో ఇస్తాము అవసరం అయితే రు.100 కోట్లు ఇస్తాము అన్నారు. ఎందుకంటే పర్చేజింగ్ దెబ్బ తినకుండా మోనాపలైజ్ కాకుండా ఉండాలంటే ఫుడ్ కార్పొరేషన్ ఉండాలి. సివిల్ సప్లయ్స్ ఉండాలి. ఎక్కడ అవసరం అయితే మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ద్వారా చర్యలు తీసుకుంటే తప్ప రైతల ప్రయోజనాలు, కష్టమ్స్, ప్రయోజనాలు మనం కాపాడలేము కాబట్టి మన రిజల్యూషన్ ఖచ్చితంగా యునానిమస్‌గా తీసుకోవాలి. ఇటీజ్ ది రిఫ్లెక్షన్ ఆఫ్ ది పీపుల్. మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రతి రైతు అడుగుతున్నారు. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ వచ్చినప్పుడు, మన అవసరాలు ఏమిటి అని ఆలోచన చేస్తున్న సందర్భంలో ఈ రోజు చూస్తే ఇంపోర్ట్ డ్యూటీ ఇవన్నీ చేయాలంటే సెంటర్ చేస్తుంది. కాబట్టి అటువంటి పరిస్థితులలో ఎక్స్‌పోర్ట్ చేసినప్పుడు కూడా కొన్ని చక్కని నిర్ణయాలు తీసుకునేప్పుడు సెంటర్ తీసుకోవలసిన అవసరం ఉంటుంది. ఈ విధానంలో సెంట్రలైజ్డ్ పాలసీ అవసరం అని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. డీసెంట్రలైజేను, సెంట్రలైజేను మనం ఎప్పుడూ కూడా కన్‌ఫ్యూజ్ చేయకూడదు. డీసెంట్రలైజ్ అన్నది కొన్నిటి దగ్గర ఇనెవిటబుల్. మైక్రో ప్లానింగ్ అన్నది కొన్నిటి దగ్గర ఇనెవిటబుల్. అందుకోసం మనం కొన్ని దగ్గర ఈ యొక్క మైక్రో లెవల్ ప్లాన్‌లో డీసెంట్రలైజ్ చేస్తున్నాము. అదే సందర్భంలో కొన్ని దగ్గర సెంట్రలైజ్ అవసరం ఉంటుంది. అందుకే నేను అనుకుంటున్నాను రాజ్యాంగంలో కూడా స్టేట్‌కు కొన్ని లిస్ట్ ఇచ్చారు. సెంట్రల్‌కి కొన్ని లిస్ట్ ఇచ్చారు. అదే సందర్భంగా రెండిటికీ కలిపి పంచుతూ సమతుల్యం గా కూడా ఇచ్చారు. అందుకోసం మన డెమాక్రసీని కాపాడుకోవాలనుకున్నప్పుడు సెంట్రల్ బాధ్యతలు తాను నిర్వహించాలి. రాష్ట్రం తాలూకూ రెస్పాన్సిబిలిటీ రాష్ట్రం చూడాలి. అదే సందర్భంలో సెంట్రలైజ్, డీ సెంట్రలైజ్ కి కన్‌ఫ్యూజన్ ఉంటే ఈ విధానంలోనే కాకుండా అనేక ఫీల్డ్స్‌లో దెబ్బ తింటుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మొదటి నుంచీ కూడా అంటూ ఉంటారు. ఇండస్ట్రీస్‌లో కూడా అన్నిటిలో సెంట్రలైజ్ పాలసీ తీసుకోకపోతే మన రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీస్తాయి. అందుకే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీయకుండా ఉండాలన్నప్పుడు సెంట్రలైజ్ పాలసీ ఉన్నప్పుడే డెఫినిట్‌గా ఆల్ స్టేట్స్ లో అన్‌హెల్తీ కాంపిటీషన్ లేకుండా, అన్ హెల్తీ థింగ్స్ లేకుండా ఒకచక్కని విధానం అవుతుంది కాబట్టి – సెంట్రలైజ్, డీసెంట్రలైజ్ ఎక్కడ ఏది తీసుకోవాలి అన్న విధానంలో చంద్రబాబు నాయుడు గారిది అందె వేసిన చెయ్యి కాబట్టి వెంటనే స్పందించి ఈ రిజల్యూషన్ ఖచ్చితంగా యునానిమస్‌గా పాస్ చేయడానికి ఒకే డెసిషన్ ఉండాలని తెలియజేసుకుంటూ, మేము దానిని సపోర్టు చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.50

డా. ఎం.ఎస్. పార్థసారథి :- అధ్యక్షా, ఈ యొక్క తీర్మానానికి సంబంధించి చర్చ జరిగేటప్పుడు ఇదేదో కేంద్ర ప్రభుత్వం రైతులను మోసం చేయడానికి, ఇబ్బంది కలిగించడానికి చేస్తున్న ప్రయత్నంగా కొందరు అభివర్ణించడం చాలా బాధాకరం. మొదటిసారిగా గ్రామీణ వ్యవసాయ రంగానికి కేంద్ర బడ్జెటులో 61 శాతం నిధులు కేటాయించిన ఘనత ఈ ఎన్‌డిఎ ప్రభుత్వానికే దక్కుతుంది తప్ప వేరే దేనికీ లేదు. అయితే అందరూ మాట్లాడుతూ, ఈ ఎఫ్‌సిఐ ముందుకు రాలేదని, రైతుల నుంచి, వ్యాపారస్థుల నుంచి లేటుగా కొనుగోలు చేయడానికి ఎఫ్‌సిఐ కారణమని విమర్శిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనికి కొన్ని సూచనలు ఇచ్చింది. ఇంతకు ముందు అనుకున్నట్లు, ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క పాలసీ ఉంటుంది. బోర్డరులో ఒక పరిస్థితి. ఏ రాష్ట్రమైనా తీసుకుంటే తీసుకోవచ్చునని, వద్దనుకుంటే బలవంతం ఏదీ లేదని చెప్పాక, ఈ తీర్మానం యాడ్వెర్స్ సెన్స్ కాకూడదని మా పార్టీ అభిప్రాయం. ఖచ్చితంగా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం వచ్చినపుడు మనం యునానిమస్‌గా ఒక తీర్మానం చేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం పంజాబు, వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రాల అవసరాల దృష్ట్యా కావాలంటే తీసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది. మన రాష్ట్రం అవసరం లేదనుకుంటే ముఖ్యమంత్రి గారు వారి గుడ్ ఆఫీసెస్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి చెప్పి, తీసుకోకపోయే పరిస్థితి ఉంది. దీనికి ప్రత్యేకమైన తీర్మానం అవసరం లేదని ఇంద్రసేనారెడ్డి గారంటే కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకమని కొందరు సభ్యులు మాట్లాడటం దురదృష్టకరం. కిసాన్ క్రెడిట్ కార్డులు, నీరు-మీరు, వాటర్‌షెడ్ ప్రోగ్రాం వంటి వాటి విషయాలలో గత 50 సంవత్సరాలలో ఎవరూ చేయని విధంగా ఈ ఎన్‌డిఎ ప్రభుత్వం రైతుల పథకాలకు సహకరిస్తోంది. ఇంత దిగ్విజయంగా చేస్తోంది. ఇది రెండు మూడు సంవత్సరాలు వచ్చే పరిస్థితి ఉంది. ఇది రైతులకు ఏమాత్రం వ్యతిరేకం కాదు. కాకపోతే ఇంకా ఏవైనా పాజిటివ్ సజెషన్సు ఇవ్వవచ్చు. బలవంతం చేయలేదని అన్నపుడు అవసరం లేనివాళ్లు తెలియజేయాలి. తీర్మానం ద్వారా ఆడ్వర్సు సెన్సు ఇక్కడ నుంచి పంపించకూడదని చెబుతున్నాను.

డా.కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు 9 మంది - దివాకరరెడ్డి గారు, ఇంద్రసేనా రెడ్డి గారు, నరసింహయ్య గారు, గుమ్మడి నరసయ్య గారు, బైరెడ్డి రాజశేఖరరెడ్డి గారు, రామచంద్రరాజు గారు, శ్రీనివాస్ గారు, పార్థసారథి గారు, అప్పల సూర్యనారాయణ గారు మాట్లాడిన వారికి ధన్యవాదాలు.

అందరూ తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడేరు. నేను మనవి చేసేది, తీర్మానంలో బహుశా అర్థాన్ని, తీవ్రతను గుర్తించిన వారు అందరూ బలపరిచారు. ఇంద్రసేనారెడ్డి గారు, పార్థసారథి గారు మాట్లాడినదానిలో అనుమానాలకు సమాధానం చెబితే బహుశా వారి సంశయాలు తొలగి పోతాయని ఆశిస్తున్నాను.

శ్రీనివాస్ గారు చెబుతూ మేమే ఈ తీర్మానాన్ని ప్రపోజ్ చేశామన్నారు. గత కొద్ది మాసాలుగా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రపోజల్సు వచ్చినపుడల్లా ఎఫ్‌సిఐ ప్రోగ్రాము డీసెంట్రలైజ్ చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవాలని చెప్పినపుడు ఎక్కడ ఈ చర్చ వచ్చినా, ఏ స్థాయిలో వచ్చినా అప్పుడు మన ప్రభుత్వ విధానాన్ని స్పష్టంగా తెలియజేశాము. ముఖ్య మంత్రి గారు ఉత్తరాలు రాశారు. సమావేశాలలో చెప్పారు ఇది మాకు సమ్మతం కాదని. దక్షిణాది సివిల్ సప్లయిస్ మంత్రుల సమావేశంలో నేనూ మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశాన్ని చెప్పాను. అయితే మన ఉద్దేశాలకు తగ్గట్లు గౌరవ సభ్యులు ఈ తీర్మానానికి రావడం అభినందిస్తున్నాను. దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చాలా తీవ్రంగా తీసుకున్నారు. అదే విధంగా ఇంద్రసేనారెడ్డి గారు చెప్పారు, అసలీ రిజల్యూషను తీసుకోవాల్సిన అవసరం లేదని.

ఈనాడు 75 శాతం మంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. వ్యవసాయదారునికి, వ్యవసాయానికి ముప్పు వచ్చే సందర్భంలో తప్పనిసరిగా రాష్ట్ర ప్రజల మనో భావాలకు అద్దం పట్టే విధంగా, ప్రజాప్రతినిధులున్న ఈ సభలో ఈ తీర్మానం చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం చెప్పిందా అంటున్నారు. వారి సూచనలలో

సంభాషణలలో చెప్పడం, దీనిని ఒప్పుకుంటారో ఒప్పుకోరో అని, మా ఇష్టం రాష్ట్రాల మీద రుద్దం అన్నారు. అయినప్పటికీ సబ్సిడీ రూపంలో రూ.20 వేల కోట్ల భారం మొయ్యలేమని, తగ్గించుకోవాలని, కాబట్టి దీనిని ప్రవేశపెడుతున్నానుని అన్నారు. మీ ఇష్టమని ఒక పక్క చెబుతూనే డీసెంట్రలైజేషను రాష్ట్రాల మీద పెట్టాలనే ఉద్దేశం వారి సంభాషణలో కనిపిస్తోంది. అందుకే ఈ తీర్మానాన్ని తీసుకురావడం జరిగింది.

ఎఫ్‌సిఐ ప్రొక్యూర్‌మెంట్ విధానం గతంలో చూస్తే రాష్ట్రాలకు టార్గెటు, రాష్ట్రం జిల్లాలకు టార్గెటు, జిల్లాలు మిల్లర్లకు టార్గెటుగా బలవంతంగా తీసుకునే సందర్భాలు చాలా ఉన్నాయి. మిల్లర్లు గాని, ట్రేడర్సు గాని ఒక క్వింటాలు బయటకు పంపిస్తే, ప్రొక్యూరుమెంటుకు ఇచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయి. సెంట్రల్ పూల్‌కి గాని, పబ్లిక్ డిస్ట్రిబ్యూషను సిస్టంకు గాని అవసరం వచ్చిన విధానం అమలు చేయాల్సిన సందర్భం. అయితే ఈనాడు అనేక సమస్యలు వచ్చాయి. మన రాష్ట్రంలో దిగుబడి పెరిగింది. మన రాష్ట్రం నుంచి ఎగుమతి చేసుకునే రాష్ట్రాలు సెల్ఫ్ సఫిషియెంట్ అయ్యాయి. కాబట్టి ఆ అవకాశాలు తక్కువైనప్పటికీ, ఈనాడు ఎఫ్‌సిఐ ప్రొక్యూర్‌మెంటు చేస్తేనే రైతుకు మినిమం సపోర్టు ప్రైస్ వస్తుంది. అందుకనే ముఖ్యమంత్రి గారి కృషితో 80 లక్షలు టన్నుల బియ్యం కొనుగోలు చేయించడం అంటే రికార్డు స్థాయిలో రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగ ప్రయోజనాలు కాపాడటం కోసమే. అయితే ఎఫ్‌సిఐ కాదు, సివిల్ సప్లయిస్ కార్పొరేషను కూడా చేయవచ్చునన్నారు. ఇప్పుడూ చెబుతున్నాను. సాంకేతికమైన సిబ్బంది తక్కువగా ఉన్నారు. ఎఫ్‌సిఐ అయితే అనేక సంవత్సరాలుగా, అనేక దశాబ్దాలుగా ప్రొక్యూర్‌మెంటు, కొనుగోలు చేస్తోంది. వారికి అనుభవం ఎక్కువ. సిబ్బంది ఎక్కువ. రైల్వే, పోర్ట్సు, సెంట్రల్ వేర్ హౌసింగ్, గోడౌన్సు వంటి అనేక వ్యవస్థలను ఉపయోగించుకుంటారు. ఆ విధంగా సమర్థవంతంగా చేయడానికి వారికి వీలుంటుంది. మన ప్రయోజనాల దృష్ట్యా ఎఫ్‌సిఐ మాత్రమే కొనుగోలు చేయాలని మనం కోరుతున్నాం .

పంజాబు గురించి చెప్పారు. ఇంద్రసేనా రెడ్డి గారిని కోరుతున్నాను. పంజాబు ఎఫ్‌సిఐ ద్వారా లబ్ధి పొందిన విధానాన్ని మనకు కూడా వర్తింపజేయమని మీరు సిఫారసు చేయాలని కోరుతున్నాను. ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఉప్పుడు బియ్యం పారా బాయిల్డ్ రైస్ ఒకప్పుడు కర్ణాటకకు, తమిళనాడుకు, కేరళకు, వెస్ట్ బెంగాల్‌కు మనం ఎగుమతి చేశాం. డిమాండు ఉండేది. అప్పుడు ఆ మిల్లులు కట్టడానికి మనం సబ్సిడీ ఇచ్చాము. ప్రోత్సహించాము. ఈనాడు పారా బాయిల్డు రైస్ ఎక్స్‌పోర్టు చాలా పెద్ద సమస్య అయిపోయింది. ఎందుకంటే మన వద్ద నుంచి తీసుకునే రాష్ట్రాలు సెల్ఫ్ సఫిషియెంట్ అయిపోయాయి. ఈనాడు ఎఫ్‌సిఐ పారా బాయిల్డ్ రైస్ ప్రొక్యూర్ చేయకపోతే మన నిల్వలు మనకుండిపోయి, పారా బాయిల్డు రైస్ మిల్లర్సు గాని, అది ఉత్పత్తి చేసే వరి పండించేవాళ్ళు గాని, రైతులు గాని చాలా నష్టపోయే పరిస్థితి. పారా బాయిల్డు రైస్ ప్రొక్యూర్ చేయాలంటే ఎఫ్‌సిఐ ద్వారానే సాధ్యమవుతుంది. ఇతర రాష్ట్రాలకు ఈ రైసును తరలించాలంటే ఎఫ్‌సిఐ ప్రొక్యూర్‌మెంటు మనకు అవసరం. దాని వల్ల మన రాష్ట్ర ప్రయోజనాలు కాపాడబడతాయి.

అదే విధంగా కొన్ని రాష్ట్రాల గురించి చెప్పారు. కొన్ని రాష్ట్రాలు ఒప్పుకున్నాయి కదా అన్నారు. నేను మనవి చేసేది, కొన్ని డెఫిసిట్ స్టేట్స్ ఉన్నాయి. మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రాలలో తక్కువ దిగుబడి ఉంది. వారికి సెంట్రల్ అయినా కాకపోయినా ఒకటే. అందుకనే మొన్న పోర్టు బ్లెయిర్‌లో జరిగిన సమావేశంలో కూడా తమిళనాడు తప్ప మిగతా రాష్ట్రాలన్నీ కూడా ఈ పద్ధతికి వద్దని, గతంలో పద్ధతే కావాలని అన్నారు.

ఈనాడు మన రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగ ప్రయోజనాలు కాపాడబడాలి. రైతుకు గిట్టుబాటు ధర మనం నిర్ణయించడం లేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర ఇవ్వాలంటే ఎఫ్‌సిఐ ప్రొక్యూర్‌మెంటు అయితేనే సాధ్యం అవుతుంది. అప్పుడే మన రాష్ట్ర ప్రయోజనాలు కాపాడబడతాయని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.
మ . 12 .00

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, సభ్యులు మాట్లాడుతూ, బిజెపి గానీ, కేంద్రంలో వున్న వాజ్‌పాయి గారి ప్రభుత్వం గానీ ముఖ్యమంత్రిగారు గాని రైతుల క్షేమం కొరకేగానీ రైతులకు వ్యతిరేకంకాదనే విషయం గుర్తుంచుకోవాలి . మాట్లాడుతున్నప్పుడు దారుణం, క్రాప్ హాలిడే డిక్లేర్ చేయాలని అంటూ అర్థం చేసుకోకుండా మాట్లాడుతూ కొన్ని పదాలు వాడారు . వాస్తవంగా మేము ఇప్పుడు ఉన్న సిస్టం ఇదే కొనసాగించాలనే విషయంలో, ఇది ఇలాగే కొనసాగించాలి, మీరు చెప్పిన సిస్టం మాకు అవసరం లేదని గవర్నమెంట్ అంటే కాదని వాళ్లు అనలేదు . అది మనం గుర్తుంచుకోవాలి . ఇంతకుముందు శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ, మాయిశ్చర్ కంటెంట్ మిగతా సమస్యలు వచ్చాయని అన్నారు . ఆ సమస్యలు లేకుండా మనం డిసైడ్ చేసుకోవచ్చు . ఒకప్పుడు లెవీ కి ఎవరనా వస్తున్నారు అంటే రైతులు పారిపోయేవారు . ఇప్పుడు మాదగ్గర ఉంది కొనండి అని ముందుకు వస్తున్న పరిస్థితి . కాబట్టి అప్పటికి ఇప్పటికీ వచ్చిన మార్పులను మనం అర్థం చేసుకోవాలి . ఇకపోతే ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించాలి . ఎక్కడికక్కడ గోడౌన్లను నిర్మాణం చేయాలి . అవసరం అయితే సబ్సిడీ ఇస్తామని కేంద్రప్రభుత్వం ప్రకటించిన విషయం ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . మంత్రిగారు మాట్లాడుతూ బలవంతంగా అందరిమీద పెడతారేమో అనే విషయం సంభాషణలో కనిపించింది అని అన్నారు గానీ కంపల్సరీ అనలేదనే విషయం వారే చెబుతున్నారు . సాంకేతిక సిబ్బంది లేరనే విషయం చెబుతున్నారు . గత 20, 25 సంవత్సరాలలో ఎఫ్‌సి ఐ కొనుగోలు చేసిందంతా స్థానికంగా మనకు సంబంధించిన సివిల్ సప్లయిస్, మార్క్‌ఫెడ్, జిల్లా కలక్టర్ల సహకారంతో కొనుగోలు చేశారు తప్ప వారికై వారు వారి సిబ్బందితో మాత్రం కాదని మనం గుర్తుంచుకోవాలి . ఒక విషయం నేను అడగదలచుకున్నాను . రాష్ట్రప్రభుత్వం ఈ విధానం తమకు అవసరమా, లేదా అనే విషయం లో కేంద్రంతో డైరెక్ట్‌గా కరస్పాండెన్స్ చేసి మాకు అక్కరలేదు అంటే సరిపోతుంది కదా . తీర్మానం ఎందుకు ? డీసెంట్రలైజేషన్ వలన నష్టం కలుగుతోంది ప్రభుత్వానికి అంటున్నారు . ఇంతకుముందు కొన్నిస్టేట్స్‌లో డీసెంట్రలైజేషన్ ఉండాలి, కొన్నిచోట్ల వద్దు అన్నారు . ఇవన్నీ వారు ఆలోచన చేశారు . ఒకవేళ ఈ పద్ధతి మనకు వద్దు అనుకుంటే, మొత్తం దేశమంతా ఈ రకంగానే ఉండాలి అనే దానికంటే, ఈ పద్ధతి మా రాష్ట్రానికి అవసరం లేదని అన్నప్పుడు, మా రాష్ట్రం వరకు ఇంతకుముందు ఉన్న పద్ధతే ఉండాలనే పద్ధతి పెట్టండి . కేంద్రం ఏది చెబుతుందో దానిని మనం ఫాలో చేద్దాము . కొన్ని రాష్ట్రాలు ఇప్పటికి అంగీకరించాయి . వారిని బలవంతం చేయవద్దు . మన రాష్ట్రానికి పాతపద్ధతే కొనసాగించాలని చెబితే మాకు అభ్యంతరం లేదు .

